RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 05.01.2024 | సంపుటి : 10 సంచిక : 176 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

తెలంగాణకు ఐపీఎస్ అధికారులను పెంచండి

అమిత్‌షాతో సహా పలువురు కేంద్రమంత్రులను కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి

కేంద్రమంత్రి హోంమంత్రి అమిత్‌షాను కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న సీఎం రేవంత్

రాష్ట్ర సమస్యలపై ప్రస్తావన.. వెంటవెళ్లిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,సీఎస్, డీజీపీ

కాంగ్రెస్ అగ్రనేతలనూ కలవనున్న ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. తెలంగాణకు ఐపీఎస్ అధికారుల సంఖ్య పెంచాలని కోరారు.అంతకుముందు కేంద్ర పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు.. విభజన అంశాలు, నిధుల రాకపై చర్చించారు. అ తర్వాత కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావాత్ తోనూ రేవంత్ భేటీ అయ్యారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వాలని వినతిపత్రం అందించారు.సీఎం రేవంత్ తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జాయింట్ డైరెక్టర్ ఆమ్రపాలి ఉన్నారు. అలాగే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి గురువారం ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఉదయం 11 గంటలకు ఏఐసీసీ కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో ఈ భేటీ జరిగింది. రాహుల్ గాంధీ చేపట నున్న భారత్ న్యాయ యాత్ర పై లోక్ సభ ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలన్నదాని

మిగతా 2లో..

పాలమూరు-రంగారెడ్డికి జాతీయహోదా ఇవ్వండి

కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భేటి.. ● 60శాతం ఫండింగ్ ఇవ్వాలని వినతి

2లో

రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక

షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలోని ఖాళీ అయిన రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలు కానున్నది. 18వ తేదీతో నామినేషన్ల గడువు

మిగతా 2లో..

భారత్ జోడో న్యాయ యాత్ర

రాహుల్ పాదయాత్ర పేరులో స్వల్ప మార్పు

10లో

కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఎట్టకేలకు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి లైన్ క్లియర్ అయింది. రాష్ట్రంలో 15,640 కానిస్టేబుల్ పోస్టులకు భర్తీ చేసేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటిదాకా కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఉన్న అడ్డంకి తొలగిపోయింది. ఈమేరకు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. దీంతో నియామక పక్రియ ముందుకు సాగనుంది. రాష్ట్రంలో సివిల్ కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహించిన పరీక్షలో నాలుగు ప్రశ్నలకు సంబంధించిన మార్కులను కలపాలని సింగిల్ బెంచ్ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఆ ఉత్తర్వులను కొట్టేస్తూ హైకోర్టు ధర్మాసనం తాజాగా తీర్పు వెల్లడించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం సాయంతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని పోలీసు నియామక మండలిని హైకోర్టు ఆదేశించింది. అభ్యంతరాలు ఉన్న నాలుగు ప్రశ్నలపై నిపుణుల

మిగతా 2లో..

నగరంలో నుమాయిష్‌లో సందడి

ఆకట్టుకుంటున్న స్టాళ్లు

హైదరాబాద్(జనంసాక్షి): నాంపల్లి నుమాయిష్‌లో సందడి నెలకొంది. ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించేందుకు నగరవాసులు పెద్ద ఎత్తున నాంపల్లికి చేరుకుంటున్నారు.వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు..

మిగతా 2లో..

ఏకతాటిపైకి రండి

గెలుపేలక్ష్యంగా పనిచెయ్యండి ● ఎంపీ ఎన్నికలపై కాంగ్రెస్ దిశానిర్దేశం

దిల్లీ(జనంసాక్షి): విభేదాలు వీడి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలోని భాజపా ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు కలిసిపనిచేయాలని, అందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖర్జున ఖర్గే పిలుపునిచ్చారు. గురువారం ఆయన ఇండియా కూటమి నేతలకు పలు విషయాలను సూచించారు. నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం దేశంలో అవినీతిని పెంచి పోషిస్తోందని దుయ్యబట్టారు. కాగా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇప్పట్లో తగ్గించేది లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ దోపిడీపై మాత్రం నియంత్రణ లేదని దుయ్యబట్టారు. కొంతకాలంగా ముడిచమురు ధరలు తగ్గినట్లు వచ్చిన వార్తా కథనాన్ని ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.'క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నాయి. కానీ, కేంద్ర ప్రభుత్వ దోపిడీ మాత్రం ఆగడం లేదు. ధరలు తగ్గించే విషయంపై ఆయిల్ కంపెనీలతో చర్చలు జరపలేదని కేంద్ర మంత్రులే చెబుతున్నారు. ఆయిల్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.8 నుంచి రూ.10, డీజిల్‌పై రూ.3 నుంచి రూ.4 లాభం పొందుతున్నాయి' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. 19 నెలల్లో క్రూడ్ ఆయిల్ ధర 39శాతం తగ్గిందని వచ్చిన వార్తా కథనాన్ని పోస్టు చేశారు.ఇదిలాఉంటే, అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తీవ్ర హెచ్చు

మిగతా 2లో..

హామీలు అమలు చెయ్యండి

బీఆర్ఎస్,బీజేపీ

హైదరాబాద్(జనంసాక్షి): అప్లికేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం టైమ్ పాస్ చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి విమర్శించారు. అభయహస్తం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న దరఖాస్తులో ఏదో మతలబు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దరఖాస్తులతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదనే విషయం తెలుసు.. అయినా రేషన్ కార్డు అడుతున్నారని మండిపడ్డారు. తలెంగాణ ఉద్యమకారులు ఎఫ్ఐఆర్ కాపీలు పెట్టాలా?.. ఉద్యమకారులు అరెస్టై జైలుకు వెళ్లిన వివరాలన్నీ ప్రభుత్వం దగ్గరనే ఉన్నాయి.. మళ్లీ ఎఫ్ఐఆర్ కాపీలు అడగడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఎలాంటి దరఖాస్తులు లేకుండా అర్హులైన లబ్దిదారులందరికీ పథకాలు అమలు చేయాలని కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఏ విధంగా ఆదాయం సంపాదించారో ప్రతీ తెలంగాణ బిడ్డకు తెలుసన్నారు. ముఖ్యమంత్రి ప్రస్థానం ఎలా మెదలైందో.. తన ప్రస్థానం ఎలా మెదలైందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. సీఎం ఆదాయం ఎంతో.. తన ఆదాయం ఎంతో విచారణకు సిద్ధమని సవాల్ విసిరారు. కాళేశ్వరంపై పూర్తి వివరాలు ఎంపీ హోదాలో సీబీఐకు ఇస్తానన్న రేవంత్..సీఎంగా ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. తెలంగాణకు సీబీఐ రాకుండా కేసీఆర్ చట్టం చేశారని...

మిగతా 2లో..

అంతతొందరెందుకు శ్రీధర్‌బాబు ఎదురుదాడి

ఓటమితోనూ ఇంకా బుద్ధిరాలేదా?

● తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిందలు ● పదేళ్లపాటు తెలంగాణను అప్పలకుప్ప చేశారు

● అధికారంలోకి రాగానే రెండు హామీల అమలు ● ఫ్రీ బస్సుతో మహిళల్లో ఆనందం

● మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క

హైదరాబాద్,జనవరి4(జనంసాక్షి): అధికారం కోల్పోవడంతో జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేసే పనిలో పడ్డారని మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్కలు మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవించలేని సంస్కారం వారిదని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ 420 అంటూ విడుదల చేసిన బుక్‌లెట్‌పై శ్రీధర్ బాబు మండిపడ్డారు. గతంలో ఇచ్చిన అనేక హామీలను అమలు చేయలేని బిఆర్ఎస్ నేతలే డబుల్ 420ల ని

మిగతా 2లో..

కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

● రాహుల్ సమక్షంలో కండువా కప్పిన ఖర్గే

● కాంగ్రెస్ అతిపెద్ద సెక్యులర్ పార్టీ అన్న షర్మిల

● రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కోరిక

● తండ్రి వైఎస్ అడుగుజాడల్లో నడుస్తానని ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఎట్టకేలకు వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం ఉదయం ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీల సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. షర్మిల చేరికతో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్టీపీ విలీనం అయ్యింది. ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్యం

మిగతా 2లో..

ఆర్టీసీలో సమ్మె ఉండదు

అద్దెబస్సుల యాజమానులతో చర్చలు సఫలం ● నేటినుంచి యధావిధిగా బస్సులు

సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తాం ● ఆర్టీసీ ఎండి సజ్జనార్ వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): అద్దె బస్సు ఓనర్లతో చర్చలు సఫలం అయ్యాయని టీఎస్ ఆర్టీసీ ఎండీ సజ్జ నార్ తెలిపారు. గురువారం బస్ భవన్‌లో అద్దె బస్సు ఓనర్లతో ముగిసిన సమావేశం అనంతరం ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్టీసీ అద్దె బస్సు ఓనర్లతో సమావేశంలో పలు అంశాలు చర్చించామని పేర్కొన్నారు. వారు కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చారు. వారంరోజుల్లో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకు గాను సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తామని తెలిపారు. రేపటి నుంచి ఎలాంటి సమ్మె ఉండదని, యధావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని స్పష్టం చేశారు. సంక్రాంతికి కూడా ఫ్రీబస్ సర్వీస్ ఉంటుందని అలాగే సంక్రాంతికి స్పెషల్ బస్సులను కూడా నడుపుతామని సజ్జనార్ పేర్కొన్నారు. కాగా, అంతకుముందు అద్దె బస్సు ఓనర్ల సంఘం నేతలు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రేపటి నుంచి బస్సులు నడుపమని స్పష్టం చేశారు. నేటి నుంచి

మిగతా 2లో..

కేసీఆర్‌కు జగన్ పరామర్శ

ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చిన ఏపీ సీఎం

హైదాబాద్,జనవరి4(జనంసాక్షి): బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను ఏపీ సీఎం వైఎస్ జగన్ గురువారం పరామర్శించారు. ప్రత్యేక విమానంలో తాడేపల్లి నుంచి బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం బంజారాహిల్స్ లోని నందినగర్ లో కేసీఆర్ నివాసానికి జగన్ చేరుకున్నారు. అక్కడ జగన్ కు

మిగతా 10లో..

లక్షద్వీప్ అందాలు అద్భుతం

అక్కడి దీవుల్లో స్నార్కెలింగ్ చేసిన ప్రధాని మోదీ

దిల్లీ(జనంసాక్షి): లక్షద్వీప్‌లో ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రకృతి అందాలను ఆయన ఆస్వాదించారు. సముద్రం ఒడ్డున కూర్చుని కొంతసేపు సేద తీరారు.అంతేకాదు.. సముద్రంలో స్నార్కెలింగ్ (సాహసంతో కూడిన స్విమ్మింగ్) కూడా చేశారు. సముద్ర గర్భంలోని పగడపు దిబ్బలు, జీవరాశులను ప్రత్యక్షంగా వీక్షించారు.ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. "లక్షద్వీపుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంతమైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. 140కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం

మిగతా 10లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05.01.2024

రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నిక

ముగియనున్నది. 19న నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంటుంది. 29న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఫిబ్రవరి 1న ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు యూపీలోని ఒక ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

ఏకతాటిపైకి రండి

తగ్గులకు లోనవుతున్నాయని, చమురు ధరల్లో స్థిరత్వం వచ్చే వరకూ ధరల తగ్గింపు అవకాశం లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తేల్చి చెప్పిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై దేశీయ ఆయిల్ మార్కెటింగ్ సంస్థల (ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కంపెనీలు)తో ఎటువంటి చర్చలు జరగలేదని చెప్పిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ విధంగా స్పందించారు.

ఎన్నికల ముందు నా అరెస్టుకు భాజపా కుట్ర

- కేజ్రీవాల్ ధ్వజం

దిల్లీ(జనంసాక్షి): మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఈడీ విచారణకు గైర్హాజరైన విషయం తెలిసిందే.దీనిపై తాజాగా ఆయన స్పందించారు. ఈ కేసులో రెండేళ్లుగా దర్యాప్తు జరుగుతున్నా.. ఎన్నికలకు ముందే తనకు సమన్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని, కేవలం తనను అరెస్టు చేసేందుకు భాజపా చేస్తున్న కుట్ర ఇది అని దుయ్యబట్టారు."గత రెండేళ్లుగా ఈ 'మద్యం కుంభకోణం' వార్త అనేక సార్లు వింటున్నాం. ఈ సమయంలో భాజపా తమ ఏజెన్సీ (దర్యాప్తు సంస్థ)లను ఉపయోగించి అనేక ప్రాంతాల్లో సోదాలు జరిపించింది. పలువుర్ని అరెస్టు చేయించింది. కానీ, ఈ తనిఖీల్లో అవినీతి సొమ్ము అంటూ ఒక్క పైసా కూడా బయటపడలేదు. ఒకవేళ నిజంగానే అవినీతి జరిగితే ఆ రూ.కోట్లన్నీ ఎక్కడికి వెళ్లాయి?" అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.వాస్తవానికి మద్యం విధానంలో ఎలాంటి అవినీతి జరగలేదని.. ఈ కేసులో తనను విచారించడం భాజపా ప్రధాన లక్ష్యం కాదని దిల్లీ సీఎం అన్నారు. "ఈడీ సమన్లు చట్ట వ్యతిరేకంగా ఉన్నాయని మా లాయర్లు చెప్పారు. అదే విషయాన్ని నేను ఈడీ దృష్టికి తీసుకెళ్లా. కానీ, వారి నుంచి ఎలాంటి వివరణా రాలేదు. నన్ను అరెస్టు చేయడానికే ఈ విచారణకు పిలుస్తున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా నన్ను అడ్డుకోవడమే భాజపా లక్ష్యం" అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయతీ తన అతి పెద్ద ఆస్తి అని.. ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తన పేరును చెడగొట్టడానికి భాజపా చూస్తోందని మండిపడ్డారు.ఈ కేసులో ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఈడీ మూడు సార్లు సమన్లు జారీ చేయగా ఆయన విచారణకు హాజరుకాలేదు. ఈ క్రమంలోనే గురువారం దర్యాప్తు అధికారులు ఆయనను అరెస్టు చేసే అవకాశముందని ఆప్ నేతలు ఆరోపించారు. ఆయన ఇంట్లో సోదాలు జరిపే అవకాశముందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలను పోలీసు వర్గాలు తోసిపుచ్చాయి. మరోవైపు సమన్లపై కేజ్రీవాల్ సమాధానాన్ని ఈడీ వర్గాలు పరిశీలిస్తున్నాయి. ఆయనకు మరోసారి సమన్లు జారీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ కేజ్రీవాల్ గుజరాత్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

తెలంగాణకు ఐపీఎస్ అధికారులను పెంచండి

పై చర్చించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలు, హాజరయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో పొత్తులు, పై ఎత్తుల విషయం, తెలంగాణలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల విషయంపై చర్చించినట్లు తెలుస్తోంది.

నామినేటెడ్ పదవులపై స్పష్టత వచ్చేనా?

ఇవాళ దిల్లీలో నిర్వహించే ఏఐసీసీ సమావేశంలోనూ రేవంత్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కార్పొరేషన్ పదవుల భర్తీ, ఇతర అంశాలపై పార్టీ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ఈ నెల 14న సీఎం దావోస్ పర్యటనకు వెళుతున్నందున ఈలోగా కొన్ని పదవులను భర్తీ చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసినవారిలో ఎవరెవరికి ఏయే పదవులు ఇవ్వాలనే జాబితాలను ఏఐసీసీ కార్యదర్శులు తయారు చేస్తున్నారు. ఈ జాబితాలపై అధిష్ఠానంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని.. వీటిపై గురువారం దిల్లీలో చర్చిస్తారని సమాచారం.

ఓటమితోనూ ఇంకా బుద్ధిరాలేదా?

ఎదురుదాడి చేశారు. దళితముఖ్యమంత్రి, దళితులకు 3 ఎకరాల భూమి, డబ్లు ఇళ్లు వంటివన్నీ వారి వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు. తాము అధికారంలోకి రాగానే మహిళలరు ఉచితబస్సు సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పథకంలో పదిలక్షలకు పెంచామని అన్నారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి శ్రీదర్ బాబు అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు వాగ్దానాలు అమలు చేశామని చెప్పారు. ప్రజా రవాణా మెరుగుపరిచామని తెలిపారు ఇప్పటి వరకు 6.5 కోట్ల జీరో టికెట్స్ ఇచ్చామని చెప్పారు. రాజీవ్ ఆరోగ్య శ్రీని రూ. 10 లక్షలకు పెంచామని తెలిపారు. కాంగ్రెస్ పై బీఆర్ఎస్ నేతల ఆరోపణలు సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 30 రోజులు కాలేదని అప్పుడే తమపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు. తమ మ్యానిఫెస్టో పై విషపూరితమైన ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూరించే పనిలో ఉన్నామని తెలిపారు. నియంతృత్వ ధోరణిలో బీఆర్ఎస్ నేతలుఉన్నారని అన్నారు. ఓటమి తర్వాత కూడా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రాలేదని అన్నారు. ప్రజలపై ప్రేమ ఉంటే విలువైన సలహాలు ఇవ్వండని సూచించారు. బీఆర్ఎస్ రిలీజ్ చేసిన బుక్ ను ఖండిస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని 3 వేల 500 రోజులు బీఆర్ఎస్ పార్టీ పాలించిందని, ఆరున్నర లక్షలకోట్ల అప్పులు పెట్టిందన్నారు. కాళేశ్వరంపై విచారణకు ఆదేశించామని అన్నారు.దళిత ముఖ్యమంత్రి, ఉచిత నిర్భంద విద్య, డబుల్ బెడ్ రూం, కేజీ టూ పీజీ, విభజన చట్టం హామీలు ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో అవన్ని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. తెలంగాణను రూ. 6 నుంచి 7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని శ్రీధర్ బాబు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని ఆ విషయం వారికి కూడా తెలుసని అన్నారు. బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో పోటి చేసేందుకు అభ్యర్థులు లేరని ఎద్దేవా చేశారు. ఇది గమనించి భయం పట్టుకుందని, గందరగోళంలో పడి ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ను ప్రజలు చత్తబుట్టలో వేశారని శ్రీధర్ బాబు అన్నారు. బీఆర్ఎస్ తన పరువు తానే తీసుకుందని ప్రజలిచ్చిన ప్రతిపక్ష పాత్రకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేకూర్చడం లేదని వెంటనే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కొంత మంది ఆటో సోదరులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. అన్ని ఆలోచనలు చేసే తమ మ్యానిఫెస్టోను రూపొందించామని శ్రీధర్ బాబు అన్నారు. మహిళలకు ఉచితబస్సును జీర్ణించుకోవడం లేదని..వారు దీనిని వద్దంటున్నారా చెప్పాలన్నారు. 'మాది గడిల పాలన కాదు.. గల్లీ బిడ్డల పాలన. మా ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి బీఆర్ఎస్ నేతలు భయపడి మాపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ ఫ్యూడల్ పార్టీ అని.. అధికారం లేకుండా బీఆర్ఎస్ నాయకులు బతకలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏకకాలంలో రుణమాఫీ అన్నారని ఏమైందని ప్రశ్నించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోపిడీ దొంగలు దోచుకున్నారని, బీఆర్ఎస్ పార్టీ 420 అనే ప్రజలు ఓడగొట్టారన్నారు. ప్రజాస్వామికంగా తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కూల్చేస్తాం, పేలుస్తాం అంటున్నారని మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో వాళ్లని బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టి వాళ్లతో నిరసనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉచిత బస్సు ఆలోచన రాగానే ఆటో డ్రైవర్లతో మొదటగా మాట్లాడిన తర్వాతనే మేనిఫెస్టోలో పెట్టినట్లు చెప్పారు. బీఆర్ఎస్‌నే 420 పార్టీ అని.. ఆ పార్టీ దొచుకున్న దంతా బయటకి వస్తోందన్నారు.

హామీలు అమలు చెయ్యండి

లేకుంటే కేంద్రమే సీబీఐ విచారణ జరిపేదని చెప్పుకొచ్చారు. 15 రోజుల్లోనే ఫార్మా సిటీపై యూ టర్న్ ఎందుకు తీసుకున్నారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీల లాబీయింగ్‌కు ముఖ్యమంత్రి లొంగిపో యారన్నారు. రాహుల్ గాంధీ ఉన్నంత వరకు ప్రధానమంత్రిగా మోదీనే ఉంటారన్నారు. రాహుల్ ప్రధాని కావాలని ఎవరూ కోరుకోవడం లేదని, అలాంటి అవకాశం కూడా లేదన్నారు. ప్రపంచంలో మోడీకి ఉన్న ఆదరణెళి ఇందుకు నిదర్శనమన్నారు. అభయ హస్తం పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని విమర్శలు గుప్పించారు. దరఖాస్తు అవసరం లేకుండా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ÷ార్లమెంట్ ఎన్నికల వరకు కాలయాపన కోసమే ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తులు అని అన్నారు. .

భారాస ఎమ్మెల్యేలు ఎవరూ కాంగ్రెస్‌లో చేరరు: గంగుల

భారాస ఎమ్మెల్యేలు అందరూ కేసీఆర్‌తోనే ఉన్నారని.. ఎవరూ కాంగ్రెస్‌లో చేరరని ఆ పార్టీ సీనియర్ నేత, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.తెలంగాణ భవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు."కేసీఆర్‌ను వదిలి ఎవరూ వెళ్లిపోరు. కాంగ్రెస్ వాళ్లు ఒక్కరిని తీసుకెళ్తే... భారాసలోకి పది మంది వస్తారు. మేం గేట్లు తెరిస్తే కాంగ్రెస్ ఎమ్మెల్యేలే భారాసలోకి వచ్చే పరిస్థితి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్నాం.. మాకు అధికారం ముఖ్యం కాదు. రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి కోసం అలా మాట్లాడి ఉండొచ్చు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాం. డిసెంబరు 9వ తేదీనే రైతు బంధు వేస్తామని చెప్పారు. ఇంకా ఎందుకు పడలేదు? రైతుబంధు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజుల్లోనే ఇంత వ్యతిరేకత ఎప్పుడూ చూడలేదు. కాంగ్రెస్ అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచింది. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. భారాసను సంస్థాగతంగా బలోపేతం చేయడంపై చర్చిస్తున్నాం" అని గంగుల కమలాకర్ వివరించారు.

నగరంలో నుమాయిష్‌లో సందడి..

పలు ఆకర్షణీయమైన దుస్తులు, గాజులు, వివిధ రకాల ఆభరణాలను స్టాళ్లలో అందుబాటులో ఉంచారు. ఉత్తరాదికి చెందిన దుస్తులు ఎక్కువగా విక్రయిస్తున్నారు. చిన్నారులు ఆడుకునే వస్తువులు సైతం అందుబాటులో ఉన్నాయి.భోజన ప్రియులకు నచ్చేలా పలు అల్పాహార స్టాళ్లు సైతం నోరూరిస్తున్నాయి. వందల సంఖ్యలో ఉన్న స్టాళ్లు నగరవాసులను ఆకట్టుకుంటున్నాయి. నుమాయిష్‌కు వచ్చి వెళ్లే వారితో నాంపల్లి ప్రధాన రహదారిపై రద్దీ ఏర్పడింది. సాధారణ వాహనాల రాకపోకలకు అంతరాయమేర్పడుతోంది. నుమాయిష్‌కు వచ్చే వాళ్లను ప్రవేశద్వారం వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన వైఎస్ షర్మిల

ఠాగూర్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ గిడుగు రుద్రరాజు, పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో షర్మిల చేరికతో గత కొద్దిరోజులుగా వస్తున్న వార్తలకు తెరబడింది.కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, కాంగ్రెస్‌లో వైఎస్సార్టీపీని విలీనం చేశామని షర్మిల అన్నారు. కాంగ్రెపార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిబద్ధతో పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప నేత అని అన్నారు. ఆయన ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశ లూ శ్రమించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అతిపెద్ద సెక్యులర్ పార్టీ అని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకుంటూ, అందరినీ కలుపుతూ పని చేస్తుందన్నారు. ఒక క్రిస్టియన్‌గా మణిపూర్‌లో చర్చిల కూల్చివేత తనను తీవ్రంగా బాధించిందన్నారు. సెక్యులర్ పార్టీ అధికారంలో లేకపోతే ఏం జరుగు తుందనడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీపై నమ్మకాన్ని తనతో పాటు ప్రజలందరిలో పెంచిందన్నారు. తెలంగాణలో కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించి పోటీ చేయలేదని వెల్లడించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది తన తండ్రి వైఎస్సార్ ఆశయమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గతరాత్రి భర్త అనిల్‌తో కలిసి షర్మిల ఢిల్లీ చేరుకున్నారు. గురువారం ఉదయం షర్మిలతో పాటు ఏపీ కాంగ్రెస్ నేతలు, షర్మిల అనుచరులు ఏఐసీసీ కార్యాలయానికి వచ్చారు. ఇదిలావుంటే కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు ఆంధ్ర పీసీసీ పగ్గాలు అప్పగించేందుకే రాహుల్ మొగ్గు చూపుతున్నారు. ఇటీవల ఢిల్లీలో రాష్ట్ర నేతలతో జరిగిన సమావేశంలో.. ఆయన, మల్లికార్జున ఖర్గే ప్రత్యేకంగా షర్మిల ప్రస్తావన తీసుకొచ్చారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు మాజీ ఎంపీలు తప్ప ఆమె రాకను అందరూ స్వాగతించారు. పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తన అభిప్రాయాన్ని వెల్లడిస్తుండగా.. రాహుల్ జోక్యం చేసుకుని.. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనం కోసం కాంగ్రెస్ పార్టీలో పని చేస్తానని వైఎస్ షర్మిల తెలిపారు. తనకు ఏ బాధ్యత అప్పగించినా నిబద్ధతతో పని చేస్తానని ఈ సందర్భంగా షర్మిల స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు సంతోషంగా ఉంది. దేశంలో అతి పెద్ద సెక్యులర్ పార్టీ కాంగ్రెస్. అన్ని వర్గాలను ఏకం చేసిన ఘనత హస్తం పార్టీది. వైఎస్సార్టీపీని కాంగ్రెస్ లో విలీనం చేసినందుకు సంతోషంగా ఉంది. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు. నేను వైఎస్ అడుగుజాడల్లో నడుస్తాను.' అని షర్మిల పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి కాంగ్రెస్ లో వైఎస్సార్టీపీ ఓ భాగమని, కార్యకర్తలు, నేతలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ లక్ష్యాల మేరకు పని చేస్తారని చెప్పారు. 'మణిపూర్ లో హింస చాలా బాధ కలిగించింది. ఈ పరిస్థితులు మారాలంటే దేశంలో సెక్యులర్ పార్టీ అధికారంలోకి రావాలి. వైఎస్ జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసమే కష్టపడి పని చేశారు. మా నాన్న అడుగుజాడల్లోనే నేనూ నడుస్తాను. కేసీఆర్ వ్యతిరేక ఓటు చీలకూడదనే తెలంగాణ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాం. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నది మా నాన్న కల. అది నెరవేర్చడానికి మనస్ఫూర్తిగా పనిచేస్తాను. పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. అధిష్టానం ఆదేశిస్తే ఏపీలోనే కాదు అండమాన్ లో పని చేయడానికైనా సిద్ధం.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో షర్మిల చేరిన నేపథ్యంలో ఆమెకు అప్పగించే బాధ్యతలపై ఆసక్తి నెలకొంది. ఏఐసీసీలో పదవి ఇస్తారా. లేదా ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగిస్తారా.? అనేది తెలియాల్సి ఉంది. అయితే, షర్మిలకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ పగ్గాలు అప్పగించేందుకు రాహుల్ మొగ్గు చూపుతున్నారని సమాచారం. రాష్ట్ర కాంగ్రెస్‌లో షర్మిలకు ప్రాధాన్యం ఉంటుందని రాహుల్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

ఆర్టీసీలో సమ్మె ఉండదు

యాథావిధిగా అద్దె బస్సులు నడుస్తాయని, సంక్రాంతికి కూడా ఉచిత బస్సు సర్వీసులు ఉంటాయని.. స్పెషల్ బస్సులు నడుపుతామని సజ్జనార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 'మహాలక్ష్మి' పథకం కింద ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో, ప్లలె వెలుగు బస్సుల్లో డిసెంబర్ 9 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బస్సుల్లో రద్దీ పెరిగింది. ప్రయాణికుల సంఖ్య రెండింతలు అయ్యింది. ముఖ్యంగా ఎక్స్ ప్రెస్ బస్సులు, గ్రామాలకు వెళ్లే చివరి బస్సుల్లో రద్దీ మరీ ఎక్కువగా ఉంటోంది. కొన్ని ప్రాంతాల్లో బస్సుల కిటికీల్లోంచి సైతం మహిళా ప్రయాణికులు ఎక్కుతున్నారు. ఫుట్ బోర్డుల వద్ద సైతం వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో అద్దె బస్సుల యజమానులు ఆందోళనకు గురవుతున్నారు. బస్సులు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయంటూ వాపోయారు. కేఎంపీఎల్ కూడా రావడం లేదని, అందుకే సమ్మెకు వెళ్తున్నట్లు ప్రకటించారు. బస్సుల్లో పరిమితికి మించి ప్రయాణికులు వెళ్లడంతో టైర్లు వేడెక్కి పేలే అవకాశం ఉంది. కమాన్ కట్టలపై అధిక లోడు పడి విరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ మేరకు సమ్మెకు వెళ్తున్నట్లు ఆర్ఎంకు నోటీసులిచ్చారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వినతి పత్రం సమర్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అయితే, గురువారం సంస్థ ఎండీ సజ్జనార్ వారిని పిలిపించి సమస్యలపై చర్చించారు. సమస్యలు పరిష్కరిస్తామన్న సజ్జనార్ హామీతో వారు సమ్మెకు వెళ్లాలన్న నిర్ణయాన్ని విరమించుకున్నారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా 2,700 అద్దె బస్సులు నడుస్తున్నాయి. మరోవైపు, సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి 4,484 ప్రత్యేక బస్సులను నడిపేలా టీఎస్ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నెల 6 నుంచి 15వ తేదీ వరకూ హైదరాబాద్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. 626 బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్లకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. భాగ్యనగరం నుంచి ఏపీకి రద్దీ దృష్ట్యా 1,450 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. అటు, రాష్ట్రంలో 'మహాలక్ష్మి' పథకం విజయవంతంగా అమలవుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ స్కీం కింద ఇప్పటి వరకూ 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించినట్లు తెలుస్తుండగా, మంత్రులు అధికారులు, సిబ్బందిని అభినందించారు. టీఎస్ఆర్టీసీకి పూర్తి సహకారాలు అందిస్తామని, సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, ఇతర సెటిల్ మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రతి రోజూ 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లు మంజూరు చేస్తున్నామని అధికారులు వివరించారు. సంస్థను బలోపేతానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై ఆలోచిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. టికెటేతర ఆదాయంపైనా దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

పాలమూరు-రంగారెడ్డికి జాతీయహోదా ఇవ్వండి

కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి భేటి • 60శాతం ఫండింగ్ ఇవ్వాలని వినతి

న్యూఢిల్లీ(జనంసాక్షి): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ సర్కార్ కోరుతోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీ పర్యటన సందర్భంగా ఆయనతోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆ శాఖ అధికారులు ఉన్నారు. కేంద్ర జలవ నరుల శాఖ మంత్రి గజేంద్ర షెకావత్‌తో రాత్రి భేటీ అయ్యారు. పాలమూరు రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పించాలని వినతి పత్రం అందించారు." 60 శాతం ఫండింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం 90 టిఎంసి ల నీటిని ఎత్తిపోయడం ఈ ప్రాజెక్టు లక్ష్యందీనికి సిడబ్ల్యుసి అనుమతి ఇవ్వాలని కోరాం.జాతీయ హోదా పథకం లాంటి ప్రస్తుతం లేదని అన్నారు.దీనికి వేరే పథకం కింద సహాయం చేస్తామని కేంద్ర మంత్రి చెప్పారు" అని తెలిపారు.పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని గత ప్రభుత్వం కూడా కేంద్రాన్ని విన్నవించింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం నుంచి స్పందన కరవైంది.నాగర్ కర్నూల్‌లో గల నార్లపూర్ వద్ద పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుతో నాగర్ కర్నూలు, మహబూబ్ నగర్, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో గల 10 లక్షల హెక్టార్ల ఆయకట్టుకు సాగు నీరు, అలాగే తాగునీరు అందిం చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశలో తాగునీటి పనులు, రెండో దశలో సానునీటి పనులు జరుగుతున్నాయి. పాలమూరు ప్రాజెక్ట్ కోసం రూ.3 5,200 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.తాగునీటి పనులను నాగర్ కర్నూల్ జిల్లా శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 ప్యాకేజీలుగా విభజించారు. కేపీ లక్ష్మీదేవిపల్లి మినహాయించి ప్రస్తుతం 18 ప్యాకేజీల పనులు జరుగుతున్నాయి.

ఎట్టకేలకు కానిస్టేబుల్ ఉద్యోగాల

భర్తీకి గ్రీన్ సిగ్నల్

కమిటీ తేల్చాలని స్పష్టం చేసింది. కానిస్టేబుల్ పరీక్షలో నాలుగు ప్రశ్నలకు ఆప్షన్లను తెలుగులో ఇవ్వకపోవడం వల్ల నష్టపోయామని కొంత మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణలో భాగంగా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టేసింది. అభ్యర్థులు లేవనెత్తిన ఆ నాలుగు ప్రశ్నలకు ఆప్షన్లను వాడుకలో ఉన్న పదాలనే ఇచ్చామని పోలీసు నియామక మండలి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. వాదనలు విన్న హైకోర్టుల డివిజన్ బెంచ్ ఆ ప్రశ్నలపై అభ్యర్థులు లేవనెత్తిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ తేల్చిన తర్వాత నియామక పక్రియ పూర్తి చేయాలని ధర్మాసనం ఆదేశించింది. నాలుగు వారాల్లోగా కానిస్టేబుల్ నియామక పక్రియ పూర్తి చేయాలని పోలీసు నియామక మండలిని హైకోర్టు ఆదేశించింది. తెలంగాణలో కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ కు రాష్ట్ర హైకోర్టు బ్రేకులు వేసింది. తుది పరీక్ష నుంచి 4 ప్రశ్నలు తొలగించాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అందరికీ నాలుగు మార్కులు కలిపి ఫలితాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ పక్రియ జరిగిన తరువాతే కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ చేయాలని రాష్ట్ర పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డును హైకోర్టు ఆదేశించింది. 122, 130, 144 ప్రశ్నలను తెలుగులోకి అనువదించలేదని, 57 ప్రశ్న తప్పుగా ఉన్నందున వాటిని ప్రశ్నపత్రం నుంచి తొలగించాలని ఆదేశించింది. దాదాపు 23 ప్రశ్నలకు అభ్యంతరాలు తెలుపుతూ 2022, ఆగస్టు 30వ తేదీన హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను పోలీసు నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) అక్టోబరు 4న విడుదల చేసింది. పోలీసుశాఖలోని పలు విభాగాల్లో 16,604 పోస్టులకు 15,750 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు టీఎస్ఎల్‌పీ

ఓటర్ నమోదు చేసుకున్న ఈవీ శ్రీనివాస్

వరంగల్ ఈస్ట్, జనవరి 04 (జనం సాక్షి) : ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం ఈ రోజు ఆర్డీవో కార్యాలయం లో రమేష్ కు రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు , సామాజికవేత్త ఈ వి. శ్రీనివాస్ రావు మొట్టమొదటగా ఓటరు నమోదు దరఖాస్తు పత్రాన్ని అందచేసి ఓటరు గా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి స్థానానికి నూతనంగా ఓటు హక్కును కల్పించేందుకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. 01.11.2023 నాటికి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హతను కలిగివున్న గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు.ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఓటరు నమోదు కోసం దరఖాస్తు పత్రంతోపాటు డిగ్రీ,డిప్లొమా, తత్సమాన విద్యార్హతల పత్రాలను గ్రాడ్యుయేట్లు సమర్పించాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6వ తేదీ ఆఖరు గడువు అని పేర్కొన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా బలపాల క్రీడా ఉత్సవాలు-2024

- కరపత్రాలు ఆవిష్కరించిన కబడ్డీ అసోసియేషన్ సభ్యులు

డోర్నకల్, జనవరి 4 (జనంసాక్షి) : రెండు ఉమ్మడి జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని బలపాల గ్రామంలో బలపాల క్రీడా ఉత్సవాలు 2024 సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ను నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం రోజు స్థానిక అంబేద్కర్ సెంటర్లో కబడ్డీ టోర్నమెంట్కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అదేవిధంగా ఆసక్తి గల క్రీడాకారులు కబడ్డీ అసోసియేషన్ సభ్యులు సీనియర్ కబడ్డీ ఆటగాళ్లు ప్రతి ఒక్కరూ దీనిపై స్పందించి టీమ్ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.పూర్తి సమాచారం కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 9346700431, 9652824228, 9346402302 ల నెంబర్లను సంప్రదించాలని కోరారు.

భూ సేకరణకు చర్యలు చేపట్టండి

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి, జనవరి 4 (జనంసాక్షి) : జిల్లాలో పెండింగ్ భూసేకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పెండింగ్ భూ సేకరణకేజ్ సంబంధిత వరంగల్ ఆర్డిఓ మహేందర్ జి, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి సంబంధిత రెవిన్యూ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ పెండింగ్ నేషనల్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న భూసేకరణపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టిసారించి వేగవంతం చేయలన్నారు. ముఖ్యంగా భూసేకరణ పూర్తి చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిన జీవో నిబంధనల ఆధారంగా మూడు అంశాలను పరిగణలోకి తీసుకుని భూమిని కోల్పోతున్న రైతుల నుండి అభ్యంతరాలను పరిశీలించి చేసే విధంగా సర్వే వేగవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు త్వరగా ఇవ్వండి

వరంగల్ ఈస్ట్, జనవరి 04 (జనం సాక్షి) : అర్హులైన వారందరూ ప్రజా పాలన దరఖాస్తులను త్వరగా ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు శామంతుల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం నగరంలోని శివనగర్ లోని రామాలయంహాలులో పలు దరఖాస్తులను సంబంధిత సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివనగర్ ప్రజలు ప్రజా పాలనా దరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులకు అందజేయాలనీ సూచించారు.శుక్రవారం నుండి భూపేష్నగర్ కమ్యూనిటీ హాల్ లో దరఖాస్తు లను స్వీకరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయరాంచందర్, పట్టూరి సుధాకర్ కిరణ్, రాజు, వెంకట్, సత్యం మధు తదితరులు పాల్గొన్నారు.

మేడారం భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఉమ్మడి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్ నాయక్

ములుగు ప్రతినిధి,జనవరి03(జనం సాక్షి): మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ దేవతలను దర్శించుటకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్ నాయక్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేడారం జాతర అధికారి డాక్టర్ అలెం అప్పయ్య అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య అధికారుల సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ సంచాలకులు రవీందర్ నాయక్ మాట్లాడుతూ మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జాతర సమయంలో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు.మేడారం జాతర ఎంతో ప్రత్యేకమైనదని జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారని,ఇలాంటి ప్రాంతంలో వైద్య సేవలు అందించడం అతి ముఖ్యమని అన్నారు. జాతర సమయంలో విధులలో ఉండే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అని అన్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన నోడల్ అధికారి డాక్టర్ అలేం అప్పయ్య మాట్లాడుతూ మేడారం జాతరలో విధులు నిర్వహించడానికి అంత సంసిద్ధం చేసుకుంటున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్య అధికారుల సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. వివిధ జిల్లాలో పనిచేసే వైద్య అధికారులను జాతర సమయంలో ప్రత్యేక వైద్య సేవలు అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ సంచాలకులను కోరడం జరిగింది. గతంలో జరిగిన జాతరలను దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు జరగబోయే జాతరలో 9విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని, 2022 లో జరిగిన జాతరలో రెండు లక్షల మంది భక్తులకు పైగా ఓపీ సేవలు అందించామని 2024 లో జరిగే జాతరకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య అధికారులు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రమణ, డాక్టర్ మధుసూదన్,డాక్టర్ శిరీష , డాక్టర్ అంబరీష్,ములుగు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

వరంగల్ ప్రతినిధి, జనవరి 4 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ ఆరు గ్యారెంటీ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ఆభయస్తం కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందించే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని పూర్తి చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో తెలిపిన ప్రకారం రైతు మహిళా యువత అభివృద్ధి ద్యేయంగా ప్రకటించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సదుద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని దొంతి మాధవరెడ్డి తెలిపారు. మూడు రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా ప్రతి నిరుపేదకు పథకాలు అందించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం చేస్తూ ఆరు గ్యారెంటీ పథకాలను అందేలా చర్యలు చేపట్టాలని మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

బూస కుమార్ యాదవ్ హీరోగా రాణించాలి

- షాన్ చిత్రాన్ని విజయవంతం చేయండి
- ఈ ప్రాంత బిడ్డగా హీరో కుమార్ ను ఆశీర్వదించండి
- రాష్ట్ర నాయకులు ఆబోతు రాజు యాదవ్

నర్సంపేట, జనవరి 04 (జనంసాక్షి) : నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో... పాకాల రోడ్ లో నిర్వహించిన బీసీ కులాల ఐక్యవేదిక సమావేశానికి బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర సోషల్ మీడియా ఇన్ఛార్జ్ ఫైండ్ల గగన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు ఆబోతు రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి చెందాలంటే బీసీలంతా ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న బీసీలను మనమంతా అండగా ఉండి ఏ రంగంలోనైనా మనం ఐక్యతతో అభివృద్ధి చెందాలన్నారు. ఆ క్రమంలో ఎలాంటి ఆటంకాలు వచ్చిన మనం ఎదుర్కొని రాణించాలనీ తెలిపారు.ముఖ్యంగా ఒక బీసీ బిడ్డ నర్సంపేట ప్రాంత బిడ్డ తన లక్ష్యం తన కల సినిమా సినిమాలో రాణించాలని చిన్నప్పటినుండి సినిమాపై మక్కువతో తన సొంత బ్యానర్ పై సొంత డబ్బుతో షాన్ సినిమా తీసిన సందర్భంగా బూస కుమార్ యాదవ్ కు మనమంతా అండగా నిలిచి రేపు బ్రహ్మాండంగా నర్సంపేటలో జయశ్రీ థియేటర్ లో విడుదలవుతున్న సందర్భంగా చిత్రాన్ని చూసి అతనికి బలం చేకూర్చి ప్రోత్సహించాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. ప్రాంత బిడ్డడైన బీసీ బిడ్డడైన తన సొంత డబ్బులతో సొంత బ్యానర్ పై సాహసం చేసి సినిమా తీసిన బూస కుమార్ యాదవ్ హీరోగా రాణించాలని కోరుకుంటూ, బీసీలంతా సంఘటితమై ఈ సినిమాను బ్రహ్మాండంగా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక వరంగల్ జిల్లా యూత్ నాయకులుకందగట్ల నాగరాజ్, నిరంజన్, పట్టణ బీసీ సంఘం బాధ్యులు బాల్నే సుభాష్, నియోజకవర్గ బీసీ యువ నాయకులు ఇంజపూరి సుమన్, యువజన సంఘాల సమైక్య వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు, గౌడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, పట్టణ బీసీ యూత్ నాయకులు బల్ల శివ, యాదవ సంఘం నర్సంపేట నియోజకవర్గ నాయకులు కోడి అశోక్, ఆబోతు అశోక్, బిసి కులాల ఐక్యవేదిక నియోజకవర్గం అంకాల సాగర్, బల్ల సురేష్, బీసీ కులాల ఐక్యవేదిక నియోజకవర్గం కో కన్వీనర్ మధ్యబోయిన రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలి

- నల్లగుంట అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పి.శ్రీజ

వెంకటాపూర్ (రామప్ప)జనవరి04(జనం సాక్షి): ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ సంబంధిత అధికారులను సూచించారు.గురువారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వెంకటాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ప్రజా పాలన కార్యక్రమంలో ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని, ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు గురించి అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మనకు వచ్చే ప్రతి దరఖాస్తును కంప్యూటర్లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాల పై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పనిసరిగా స్వీకరించాలని ఆమె పేర్కొన్నారు.ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు అందించాలని, దరఖాసుదారులు ఏ ఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రశీదు ఫారంలో టిక్కులు పెట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అనంతరం ఎంపీపీఎస్ లక్ష్మీదేవిపేట,జడ్పిహెచ్ఎస్ లక్ష్మీదేవిపేట ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడానికి కార్యచరణ రూపొందించుకొని ఆ ప్రకారంగా చదువుకోవాలని తెలిపారు.విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు స్లిప్ టెస్టులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తదుపర నల్లగుంట గ్రామ వద్ద నున్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రం లోని మౌలిక సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

బేల, జనవరి 4 (జనం సాక్షి) : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా విద్యాధికారి ప్రణిత అన్నారు.గురువారం మండలంలోని సిర్సన్న ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలుగు కాంప్లెక్స్‌ను ఆకస్మికంగా సందర్శించారు. తెలుగు భాషలో విద్యార్థులు పట్టు సాధిస్తే మిగతా సబ్జెక్టులను సులభంగా అర్థం చేసుకుంటారని అన్నారు. బోధనలో తలెత్తుతున్న సమస్యలను చర్చించేందుకు సముదాయ సమావేశాలు దోహదం చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ మార్కులు సాధించాలని జిల్లా విద్యాధికారి ప్రణిత అన్నారు. గురువారం బేల, సిర్సన్న ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, బేల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అయా పాఠశాలల రికార్డులను పరిశీలించారు. సెక్టోరియల్ అధికారులు నారాయణ, సుజాత్ ఖాన్, ప్రధానోపాధ్యాయులు కోల నర్సములు, మహాలక్ష్మి, చరణ్ దాస్, ఉదారి నారాయణ,వెంకన్న తదితరులు ఉన్నారు.

నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ పథకాలు అమలు

- ములుగు అదనపు కలెక్టర్ రెవిన్యూ డి.వేణు గోపాల్

ములుగు ప్రతినిధి,జనవరి04(జనం సాక్షి): ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని అదనపు కలెక్టర్ రెవిన్యూ డి.వేణు గోపాల్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ రెవిన్యూ మంగపేట మండలంలోని వడగూడెం,కొత్తమల్లూరు,మల్లూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రభుత్వ గ్యారంటీలతో పాటు,ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో అదనపు కలెక్టర్ మాట్లాడారు ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని, సదరు దరఖాస్తులను స్వీకరించి వివరాలు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు.ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలులేదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05 జనవరి 2024

ఇటీవల కాలంలో తెలంగాణ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్స్ పార్టీ, తమ మానిఫెస్టో లో వివిధ రకాల ఉచిత హామీలు ప్రజలకు ఇచ్చింది, అదే తరుణంలో హామీల వర్షంతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది, వెంటనే అవి అమలు చేయాలనే యోచన లో ఉంది, వెంటనే ప్రభుత్వం 'ప్రజా పాలన ' అనే పేరుతో ' అరు గ్యారెంటీ ల ' ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది, అయితే మరి ఇవన్నీ అమలు చేయాలంటే చాలా బడ్జెట్ కేటాయింపులు ఇవాల్సి ఉంటుంది.

ఉచితాలు వద్దు.. ఉపాధి కావాలి!

అరు గ్యారెంటీ లలో మొదటిది ఇంటింటి మహాలక్ష్మి పేరుతో మహిళలకు 2500 రూపాయలు, రైతులకు కౌలు రైతులకు 15 వేలు, ఇల్లు లేని పేదలకు 5 లక్షల ఆర్థిక సహాయం, గ్యాస్ కనెక్షన్ కు ఐదు వందలు, వ్యవసాయ కూలీలకు 12 వేలు, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇలా ఊచితాలు ప్రకటించింది. మొత్తంగా కాంగ్రెస్స్ ప్రభుత్వం ముందుగా ఉచిత హామీలకు కొన్ని షరతులు లేకుండా వెళ్తుంది, అందులో ఆన్లైన్ విధానం లేకుండా పేపర్ రుపం లో తీసుకోవడం అందరికీ అర్థం కావట్లేదు, రాష్ట్రం లో రేషన్ కార్డు లేకుండా ఉన్న వాళ్ళ చాలా ఉన్నారు, ముందుగా రేషన్ సమస్య నీ పరిశీలనా చేసి దానికి అనుగుణంగా వెళ్తే ఏలాంటి ఇబ్బంది ఉండదు అని అనుకోవచ్చు, సరైన విధానం దేటా తో వెళ్లకుండా సాధ్యం కాదని తెలుసుకోవాలి, అసలు రైతులకు కౌలు రైతులకు ఏ విధంగా ఇస్తారో తెలియటం లేదు, ముందుగా రాష్ట్రం లో ఎంత వరకు కౌలు రైతులు ఉన్నారో లెక్కలు తీయాల్సి ఉంటుంది, అదే విధంగా రైతులు భూమినీ కౌలు దారులకు ఇస్తే, రైతులకు పరిహారం రైతు బంధు అపే విధంగా చూడాలి, కౌలు దారుల చట్టం అమలు చేసే విధంగా చేయాలి, అదేవిధంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు పెట్టే వాళ్ళకి ఏడాది పాటు ఉపాధి ఉండే విధంగా కూలీలకు పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు చుక్కలు చూస్తున్నాయి, కూలీలకు బ్రతకలేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం కూడా మహిళలకు సహాయం అందించడంలో కొంత మేర అలోచన చేయాలి, ప్రభుత్వ జాబ్ లు ఉన్న మహిళలకు మినహా ఇవ్వాలి, అది కూడా దారిద్ర్య రేఖకు దిగువనున్న ఉన్న మహిళలకే వర్తింపు చేయాలి, డబ్బులు ఇచ్చిన కూడా ఉపాధి పెట్టే విధంగా కుటీర పరిశ్రమలు పెట్టుకొని ఇంట్లోనే ఉపాధి ఉంటే ప్రజల తలసరి ఆదాయం కూడా పెరుగుతుంది అని చెప్పవచ్చు, అది రాష్ట్రం కి కూడా ఉపయోగ పడుతుంది. అదేవిధంగా ఉచిత గ్యాస్ కనెక్షన్ మరియు పవర్ అనేవి పేదలకు మధ్యతరగతి దిగువ మధ్య తరగతి వాళ్ళకి ఇచ్చే విధంగా చూడాలి, ఇంతకుముందే నాయి బ్రాహ్మణులకు రజకులు ఇస్తుంది, ఏదేని ఉచితాలు కాకుండా ఉపాధి ఇచ్చే విధంగా ఉంటే బాగుంటందని అనుకోవచ్చు.

బడ్జెట్ భారం: రాష్ట్ర ప్రభుత్వం ఉచితాలు పెట్టే గెలిచింది, ఇప్పుడు అవి అమలు చేయాలంటే చాలా కుదింపు చేయాలి, గత ప్రభుత్వం రైతు బంధు, దళిత బందు, వంటివీ పెట్టే విఫలం అయ్యింది, రైతూ బందు కు ఇచ్చే ముందు ఒక అడ్డు కట్ట లేకుండా చేసింది, కేవలం ఐదు ఎకరాల లోపే ఉంటే బాగుంటందని ప్రజలు వాపోయారు, అయిన ప్రభుత్వం భూస్వాములకు దోచి పెట్టింది, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది, ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం తీర్చలేని హామీలు ఇచ్చింది అని చెప్పుకోవచ్చు, ఇప్పుడు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఉచితలపై పునరాలోచన చేయాలి, లేకపోతే రాష్ట్రం అరు గ్యారెంటీ లు అమలు చేయలేమనీ చెప్పవచ్చు. ఇప్పటి కైన రాష్ట్ర ప్రభుత్వం ముందుగా రాష్ట్ర లో ఉన్న దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభా నీ లెక్క తీసి, నిరుపే దలకు ఉచితాలు ఇచ్చే విధంగా చేయాలి, అరు గ్యారెంటీ లు విషయంలో అన్ని కోణాల్లో చూసి అమలు చేయాలి, ఉపాధి ఇచ్చే విధంగా చూడాలి ఉచితాలతో ప్రజలను సోమరులని చేయకూడదు అని కోరుకుందాం..!

కిరణ్ ఫిషర్ అడ్వకేట్
7989381219

పీపుల్ సీఎం మాస్టర్ స్ట్రోక్!

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఒక సామాన్య, ఎలాంటి ఆర్భాటాలు లేని పీపుల్స్ సీఎంగా జనంలో కనిపిస్తున్నారు. సింగరేణి లో పక్కా అవినీతి పరుడుగా, అహంభావిగా ఒక్క కాడ కూర్చుని సంస్థను తొమ్మిది ఏండ్లు కార్మికులను కలువకుండా, చిత్తం వచ్చినట్లు సింగరేణి ని నడిపిన ఐఎఎస్ అధికారి, సింగరేణి సీఎండీ గా పని చేసిన నడిమెట్ల శ్రీధర్ కు మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారు. అయన స్థానంలో నీతి గల ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం నాయక్ ను నియమించడం తో కార్మికులు, కార్మిక నేతలు సంతోషంగా ఉన్నారు.గత సీఎండీ శ్రీధర్ ను అయన ఎక్స్టెన్షన్ పూర్తి అయిన కొద్ది గంటల్లోనే షిఫ్ట్ చేసి, సింగరేణి లోనే గత మూడేండ్లు గా డైరెక్టర్ ఫైనాన్స్, పర్సనల్ భాధ్యతలు చూస్తున్న ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం కు సీఎండీ గా అదనపు బాధ్యతలు ఇచ్చారు.

మాజీ సీఎం కెసిఆర్ హయాంలో చిత్తం వచ్చినట్లు పెట్టుకున్న సలహా దారులను, ఎక్స్టెన్షన్ లు ఇస్తూ వస్తున్న పలువురు కార్పొరేషన్ ఛైర్మెన్ లను కూడ తొలగించారు. ఉన్నత అధికారుల బదిలీలు కూడ చేస్తున్నారు. విలాసాలకు కేంద్రంగా ఉన్న ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా పేరుమార్చి, అక్కడ ప్రజా దర్భార్ ఏర్పాటు చేశారు. మంత్రులు సైతం ప్రతీ ఒక్కరిని కలుస్తున్నారు. ఒక్క సారి కూడ గతంలో ప్రజలకు ప్రవేశం లేని సెక్రెటరేట్, మంత్రుల, అధికారుల, సీఎం ఛాంబర్ సైతం జనం తో రాత్రి పొద్దుపొయే వరకు కిటకిట లాడే పరిస్థితి ఉన్నది అంటే అతిషయోక్తి కాదు.2014 లో కాదు, తెలంగాణ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పాలనలో వచ్చిందా అనే ఫీలింగ్ సర్వత్రా జనంలో వచ్చింది, అంటే అతిషయోక్తి కాదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వచ్చినట్లు కనిపిస్తున్నది.ఆయా శాఖల మంత్రులు స్వేచ్ఛ గా తమ, తమ శాఖల్లో పని చేస్తూన్నట్లు కనిపిస్తున్నది. జిల్లా లలో ఎమ్మెల్యే లు సైతం జనం ను కలుస్తున్నారు. వారి సాధక, బాధలను వింటున్నారు. సీఎం కు ఎమ్మెల్యే లు డైరెక్ట్ కాల్ చేసి మాట్లాడుతున్నారు. అవసరం ఉన్నప్పుడు కలుస్తున్నారు. ప్రభుత్వం లోని ఎవ్వరినైనా కలిసే అవకాశం లభిస్తుంది.మాజీ సీఎం కెసిఆర్ కాలం కు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఉన్న పరిస్థితి కి మబ్బుకు, నేలకు ఉన్నంత తేడా ఉంది. అప్పట్లో సీఎం ను కలవాలంటే ఎమ్మెల్యే కె వారాలు, నెలలు పట్టేది, దానికి నడిమిట్ల సీఎం మనుషులు ఉండే వారు, వారు దయతలిస్తేనే, సీఎం తో కలిసే అవకాశం లభించేది. అదో నియంత పాలన లాంటిది అనుకోండి, ఇప్పుడు అలాంటి అడ్డంకులు లేవు, రావు అని పరిస్థితి చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో, అధికారంలో లేనపుడు రేవంత్ రెడ్డి ఎలా ఉండే వారో, ఇప్పుడు సీఎం అయ్యాక కూడ అలాగే ఉంటున్నారు, మొత్తంగా ఇతర రాష్ట్రాల నేతలు కూడ సీఎం రేవంత్ రెడ్డి పాలనను తారీఫ్ ల మీద తారీఫ్ లు చేస్తున్నారు. ఇటీవల మహారాష్ట్ర లోని మాజీ కేంద్ర మంత్రి శరద్ పవార్ కూతురు, ఎంపీ సుప్రియ సూలే ఒక కార్యక్రమం లో మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంతన్న పాలన అద్భుతం అన్నారు. ఆయనను మాజీ సీఎం కెసిఆర్ చాలా సార్లు గృహ నిర్భంధం చేసారని, జైల్లో పెట్టారని, ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ను గద్దె దించుతానని, దించి, సీఎం అయ్యాడని, అయన నిజమైన టైగర్ అన్న అన్నారు ఆమె!సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం లో జరిగిన అవినీతి, అక్రమాల మీద కూడ విచారణకు సిద్ధం అవుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇలాగే తన ప్రయాణంను అప్రతిహాతంగా, నిజాయితీ గా కొన సాగిస్తారని ఆశిద్దాం!ప్రజలు, ముఖ్యంగా నిరుద్యోగులు సీఎం పైన పెట్టుకున్న ఆశలను, ఒక పట్టుదల, ఆశయంగా తీసుకుని వమ్ము కాకుండా చూస్తారని, అవినీతి, అక్రమాలు లేని పాలనను కొనసాగిస్తారని, ఆశిద్దాం!జనం గుండె చప్పుడు అవుతాడని, కావాలని కోరుకుందాము!అస్తవ్యస్తంగా పది ఏండ్ల పాలనలో ఆర్టిక పరిస్థితి ని తయారు చేసిన కీర్తి బిఆర్ఎస్ కె దక్కుంది. ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయడం తో పాటు నీతి వంతం అయిన పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందించాల్సి ఉన్నది. సింగరేణి సీఎండీ తో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల్లో జరిగిన దుర్వినియోగం, అవినీతి, అక్రమాల మీద సమగ్ర విచారణ జరుపాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

పాలస్తీనా ప్రజలపై దాడులను ఖండించండి!

అక్టోబర్ 7వ తేదీ 2023న హమాస్ దాడులు ప్రపంచాన్ని ఆకర్షించాయి. 50 సంవత్సరాలుగా పాలస్తీనా ప్రజలు చేస్తున్నటువంటి పోరాటం మరొకసారి ఈ ప్రపంచ ప్రజల మధ్య చర్చనీయాంశమైంది. నిరంతరం ఇజ్రాయిల్ చేస్తున్నటువంటి పాలస్తీనా ప్రజల పైన, పాలస్తీనా భూభాగం పై చేస్తున్నటువంటి దుర్మార్గానికి వ్యతిరేకంగా హమాస్ ఈదాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఒకసారి పాలసీన ఇజ్రాయిల్ సమస్యను పరిశీలిద్దాం. జుడాయిజం, క్రైస్తవం, ఇస్లాం మతాలు. ఈ మతాలన్నీ అరబ్ ప్రాంతంలో ఆవిర్భవించాయి. యూదుల పవిత్ర గ్రంథం తోరా కాగా, క్రైస్తవుల పవిత్ర గ్రంథం బైబిలు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్. వీరి ముగ్గురి మత గ్రంథాల,మూల పురుషుడు ఒకడే. అతడే ఆదాము. వీరి ఆధ్యాత్మిక మూల పురుషుడు ప్రవక్త అబ్రహం ఒక్కడే. మూడు మతాలను" అబ్రహమిక్ "మతాలు అంటారు. ఈ మూడు మతాల వారికి పవిత్ర స్థలం జెరూసలేం. యూదులకు సంబంధించినటువంటి అనేక విషయాలు ఘట్టాలు "హెబ్రూ బైబుల్ పాత నిబంధన"లో ఉంటాయి. క్రైస్తవులకు సంబంధించిన అంశాలు , ఘట్టాలు బైబిల్ కొత్త నిబంధనలో ఉంటాయి. ముస్లింలకు సంబంధించినటువంటి విషయాలు, ఘట్టాలు ఖురాన్ లో ఉంటాయి.

క్రీస్తుపూర్వం 721 లో యూదులను వారి జన్మస్థలం అయిన జెరూసలేము నుండి అస్సీరియన్ రాజు వెళ్ళగొట్టినట్లు యూదు సాంప్రదాయమే చెబుతున్నది.అంటే అంతకు పూర్వమే దీర్ఘకాలంగా వారు ఇక్కడ నివసిస్తున్నారని అనుకోవాలి. క్రీస్తుపూర్వం 539- 465 పరిష్యం చక్రవర్తుల కాలంలో యూదులు మధ్య ఆసియా అంతటా వ్యాపారాలు చేసే వారిని తెలుస్తుంది. యూదుల రాజు అగ్రిప్పయు వరాని జూలియా పై బిర్నిస్పై పితూరీగా ప్రారంభమైన రోమన్లతో యుద్ధానికి దారి తీసిన క్రీస్తు శక 68-70 జెరూసలేములు యూదుల తిరుగుబాటు ప్రముఖమైనది. ఈ కాలంలో వ్యాపారులు అవలంబించే యూదు మతాన్ని ధిక్కరిస్తూ యూదు వ్యతిరేక మతాలు వచ్చాయి. వీనిలో నుండి వచ్చినదే క్రైస్తవ మతం. క్రీస్తును శిలువ వేసినది యూదులే అనే ఆలోచనతోనే క్రైస్తవులు యూదులను శత్రువులుగా చూస్తారు. వడ్డీ వ్యాపారం క్రైస్తవ ప్రకారం పాప కార్యాలైనాయి. క్రీస్తు శకం రెండవ శతాబ్దంలో (న్యూ టెస్టుమెంటు) కొత్త నిబంధన వెలువడవడంతో ఆ మతాల మధ్య శత్రు సంబంధం ప్రకటితమైంది. థెస్సాలోనియన్స్ 2:15 జీసస్ను వధించిన వారును తమ ప్రవక్తలను, మనలను, వేధించిన వారును అయిన యూదులు మనుషులందరికీ విరోధులు. యూదులు క్రమంగా యూరప్ కి వెళ్లారు. యూరప్ లో వ్యాపారం తమ వంతుగా యూదులు తీసుకున్నారు. యూరప్ లోపల వారు ముఖ్యంగా అమ్మేది బానిసలని. బానిసలకి పెద్ద మార్కెట్ స్పెయిన్. ఇది కాక యూదులు యూరప్ కు తూర్పున ఉన్న ఆసియాకు మధ్య ఒక వ్యాపార వారధిగా ఉన్నారు. ఇస్లాంలో వడ్డీ తీసుకోవడం వడ్డీ చెల్లించటం నేరం. యూదులు అనుసరించే జుడాయిజం మతంలో పై నిబంధన లేదు.యూదులు 1500 సంవత్సరాల క్రితమే వడ్డీ వ్యాపారస్తులుగా యూరోప్ ఆ తరువాత అమెరికాలో స్థిరపడ్డారు.

పాలస్తీనా దేశం ఒట్టోమను సామ్రాజ్యంలో క్రీస్తు శకం1299 నుండి 1922 వరకు భాగంగా ఉండేది. మొదటి ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ ఫ్రాన్స్, రష్యా అమెరికాలు గెలిచాయి. ఓట్టోమన్ సామ్రాజ్యం ఓడిపోయింది.ఇటలీ రష్యా సమ్మతితో ఒట్టోమను సామ్రాజ్యంలోని అరబ్బు ప్రాంతాలను ఇంగ్లాండు ఫ్రెంచ్ ప్రభావ ప్రాంతాలుగా విభజించటానికి 1916లో రహస్య ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందాన్ని 19 మే 1916 నుండి అమలులోనికి తెచ్చారు. ఈ ఒప్పందం ప్రకారం దక్షిణ మధ్య ఇరాక్ భాగం జోర్డాన్ పాలస్తీనా ప్రాంతం బ్రిటీష్ ఆధీనంలోకి వచ్చాయి.పాలస్తీనాలో కొంత భూభాగంలో యూదులకు చోటు కల్పించారు. ఈ భూభాగమే తదనంతర కాలక్రమం లో ఇజ్రాయిల్ గా మారింది. రెండవ ప్రపంచ యుద్ధం నాటికి పశ్చిమ ఆసియాలో చమురు పరిశ్రమ వృద్ధి చెందింది. మధ్యధరా సముద్రం పాలస్తీనా దేశం భౌగోళికంగా ఆసియా ఆఫ్రికా యూరప్ ఖండాలకు కూడలిగా ఉంది.దీంతో ఆ ప్రాంతం భౌగోళికంగా రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ తనఅధిపత్య స్థానాన్ని కోల్పోయింది. అమెరికా అగ్రరాజ్యంగా ముందుకు వచ్చింది. చమురు సంపన్నమైన పశ్చిమ ఆశయాపై అమెరికా కన్ను పడింది.అమెరికాలో శతకోటీశ్వరులైన యూదులు రాజకీయంగా పెద్ద పలుకుబడి గలవారుగా ఉన్నారు.వారు 1947 నవంబర్ 29న ఐరాస 181వ తీర్మానం ద్వారా పాలస్తీనాలో కొంత భాగంలో ఇజ్రాయులు దేశం ఏర్పాటు చేయాలని ఐక్యరాజ్యసమితి ద్వారా సిఫారసు చేయించారు.దాని ప్రకారం పాలస్తీనాలో ఇజ్రాయులకు 55%, పాలస్తీనీయులకు 42%, జెరూసలేంకు మూడు శాతం భూమి కేటాయించారు. ఐరాసా తీర్మానం ప్రకారం ఏర్పాట్లు పూర్తి కాకుండానే 1948 మే 14న టెల్ అవివ్లో యూదు నాయకుడు బెన్ గురియన్ ఇజ్రాయిల్ ఏర్పాటును ప్రకటించాడు. ఆ ప్రకటనను అరబ్ దేశాలు వ్యతిరేకించాయి. ప్రకటన చేసిన రోజునే టెల్ ఆవివ్ యీ పై యూజిప్టు యుద్ధ విమానాలు ఎగిరాయి. యూజిప్టు సిరియా లెబనాన్ జోర్డాన్ ఇరాక్లు అప్రకటితంగా యుద్ధం ప్రారంభించాయి. యుద్ధం 1949 వరకు కొనసాగింది. అమెరికా ఆయుధ కంపెనీలు ఆయుధాలు తెచ్చిపడేసాయి. చివరకు అరబ్బు ప్రభుత్వాల కంటే ఎక్కువ ఆయుధాలు ఇజ్రాయిల్ వద్ద పోగైనాయి. ఈ యుద్ధంలో అరబ్బు రాజ్యాలు ఓడిపోయినాయి. ఈ యుద్ధంలో యూదులు గెలవటమే కాకుండా పాలస్తీనాలో కలిసిమెలిసి ఉన్న అరబ్బులను చంపటం, వారు ఉన్న ప్రాంతాల నుండి అరబ్బులను వెళ్లగొట్టడం యూదులు అప్పటికి ఆక్రమించి ఉన్న ప్రాంతాన్ని విస్తరించడం చేశారు. కానీ గాజా ప్రాంతం ఈజిప్టు చేతిలోకి పోయింది. జోర్డాను సైన్యం పశ్చిమ జోర్డాన్ ల్యాండ్ ను, తూర్పు జెరూసలేమును ఆక్రమించుకుంది. ఈ యుద్ధ సమయంలో ఇజ్రాయిల్ గుండాలు పాలస్తీనా గ్రామాలపై పడి గృహ దహనాలు, హత్యలు ,అత్యాచారాలకు పాల్పడ్డారు. ప్రజలు భయభ్రాంతులై ఏడు లక్షల మంది పాలసీనియన్లు పొరుగు దేశాలకు శరణార్థులుగా వెళ్లారు. ఆ తరువాత 1956, 19 67, 1973, 1982 ,2006లలో మీరు జాతుల మధ్య ఘర్షణలు జరిగాయి. ఐక్యరాజ్యసమితి తీర్మానాలను వేటిని ఇజ్రాయిల్ అమలు చేయలేదు సరి కదా పాలస్తీనా భూభాగాలను క్రమంగా అమాక్రమించుకుంటూ వస్తుంది. మరోవైపు పాలస్తీనులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తుంది. ఈ నేపథ్యంలోనే "హమాస్ "1987లో జాతి విముక్తి కోసం సాయుధ దళాలుగా ఏర్పడింది. దీనినే "ఇస్లామిక్ రెసిస్టెన్స్ మూమెంట్" అని కూడా పిలుస్తారు.

2007వ సంవత్సరములో నెతన్యాహు ఇజ్రాయిల్ బాధ్యతలు చేపట్టాక మరో నాలుగు యుద్ధాలు 2008, 2012 2014 ,2021 లో జరిగాయి. ఇప్పుడు 20 23 సంవత్సరంలో జరుగుతున్న యుద్ధంలో కూడా ఇజ్రాయిల్ ప్రధాని గా నెతిన్యాహు మాత్రమే ఉన్నారు. ఈ నెతన్యాహు పెద్ద దురహంకారి. వేరే దేశాలలో స్థిరపడిన యూదులందరినీ ఇజ్రాయెలు కు బలవంతంగా తీసుకొస్తున్నాడు. అనేకమంది యూదులు ఈ యుద్ధానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి యుద్ధానికి వ్యతిరేకంగా ప్రకటన చేయబోలికి అమెరికా ఇజ్రాయిల్ అనుకూలంగా "వీటో" అధికారాన్ని ప్రయోగిస్తుస్తోంది. ఆత్మరక్షం కోసం హమాస్ సంస్థ చేసినటువంటి దాడులను ఇజ్రాయిల్ దాడులను ఒకటిగా చూడరాదు. హమాస్ పాలస్తీనీయుల ఆత్మ రక్షణ కోసం ఏర్పడిన సంస్థ. ఇజ్రాయిల్ అమెరికా కలిసి పాలసీమ ప్రజలపై చేస్తున్నటువంటి దారుణ మారణ కాండను వెంటనే నిలుపుదల చేయాలి. ఇజ్రాయిల్ నెతిన్యాహు ప్రభుత్వానికి బాసటగా భారత ప్రభుత్వం, నరేంద్ర మోడీ భాజపా నిలబడటం క్షమించరాని నేరం. వెంటనే ప్రజలందరూ యుద్ధాన్ని వెంటనే ఆపు చేయాలని ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అమలు చేసి పాలస్తీనా ప్రజలకు చెందవలసిన భూమిని వారికి అప్పజెప్పాలని కోరుతున్నారు.

కొల్లిపర వెంకటేశ్వరరావు,
కేంద్ర కమిటీ సభ్యుడు సిపిఐ (ఎమ్. ఎల్) రెడ్ స్టార్
93923 25652
vkollipara75@gmail.com

మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి ఫూలే..!

భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సావిత్రీబాయి ఫూలే గొప్ప వ్యక్తిత్వం ఉన్న మహిళ, మహాత్మా జ్యోతిరావు ఫూలే మార్గదర్శకత్వంలో ఆధిపత్య కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మహిళా విద్య అభ్యున్నతికి కృషి చేసింది.సావిత్రి ఫూలే మహిళలందరికీ గౌరవం ఇవ్వాలని ఆనాడే డిమాండ్ చేసింది, దాని కోసం తన భర్త సామాజిక తత్త్వవేత్త జ్యోతిరావ్ ఫూలేతో కలిసి వారి జీవితమంతా ధారపోసింది.మానవత్వం, సమానత్వం, స్వేచ్ఛ మరియు న్యాయం యొక్క సూత్రాలు ఆమెకు అత్యంత ప్రధానమైనవి. స్త్రీలు కేవలం ఆట వస్తువులుగా ఉన్న కాలంలో, విద్యలో సమానత్వానికి దారితీసే ఒక స్పార్క్ను ఇన్నే వెలిగించారు.ఇది ఇంతకు ముందు అసాధ్యం.మహిళలపై విధించిన ఆంక్షలను, వివక్ష సరిహద్దులకు వ్యతిరేకంగా ఆమె గట్టిగా మాట్లాడారు,ఇది వారి అణచివేతకు దారితీసింది. భారతదేశంలోని ప్రతి స్త్రీకి లౌకిక విద్యపై ఆమె నొక్కి చెప్పడం ఆమె ముఖ్యమైన వ్యక్తిత్వానికి గుర్తుగా ఉంది.ఆమెను అర్థం చేసుకోవడం,వ్యక్తిత్వం బాగా తెలుసుకోవడం ద్వారా సగటు స్త్రీ చైతన్యంలో కీలక భూమిక పోషించింది.విద్యతో వికాసం ఉంటుందనేది తెల్యజేయడంతో కృషి చేసింది.తద్వారా భారతదేశంలో విద్య యొక్క ముఖ చిత్రాన్ని మార్చడమే కాకుండా,మానవాళికి జ్ఞానోదయం కలిగించేందుకు 1848 - 1852 మధ్యకాలంలో వీరిద్దరు పూణే చుట్టుపక్కల మొత్తం 52 పాఠశాలలను స్థాపించారనేది జగద్విదితం.

మన చరిత్ర అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి ఫూలేను ఎవరూ మరచిపోలేరు.బ్రాహ్మణీయ పితృస్వామ్యానికి వ్యతిరేకంగా సావిత్రీబాయి చేసిన పోరాటమే.మన దేశంలో పరస్పర స్త్రీవాదం మరియు అందరికీ విద్య కోసం బంతిని రోలింగ్ చేసింది.1831 జనవరి 3 న పూణే సతారా ప్రాంతానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాయిగావ్ లో సావిత్రి బాయి జన్మించింది. తల్లిదండ్రులు లక్ష్మీబాయి, పాటిల్. వీరు మాలి కులాని కి చెందిన వారు.సావిత్రీబాయికి 9 ఏళ్ల వయసులో 13 ఏళ్ల జ్యోతి రావ్ ఫూలేతో వివాహం జరిగింది.ప్రధానంగా ఏండ్ల తరబడి చదువుకు దూరం అయిన స్త్రీలు, శుద్ర, అతి శూద్రులకు విద్యను అందుబాటులోకి తెచ్చి, వీరిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని గట్టి నిర్ణయానికి వచ్చారు.1941లో తన భార్య సావిత్రికి కూడా చదువు చెప్పడం మొదలు పెట్టాడు. సావిత్రీ బాయి ఫూలేను చదువుకోవడానికి నిమ్న కులాల పురుషులు ,మహిళలందరికీ అనుమతి లేని సమయంలో, ఆమె తన భర్తతో కలిసి ఒక ఉద్యమాన్ని ప్రారంభించింది,అది బ్రాహ్మణవాదం, పితృస్వామ్యం మరియు భూస్వామ్య విధానం నుండి చాలా మందికి విముక్తి కలిగించింది.సావిత్రీబాయి మరియు జ్యోతి రావ్ ఫూలే భారతదేశంలో మహిళల కోసం మొట్ట మొదటి పాఠశాలను స్థాపించడానికి తమను తాము చదువుకోవడానికి సామాజిక నిబంధనలను ధిక్కరించారు.మహాత్మా జ్యోతిరావు ఫూలే బాలికల కోసం 1 జనవరి 1848 నాడు ప్రారంభించినారు.భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి మనం తరచుగా చెప్పుకునే ఒక చిహ్నం.

భారతదేశంలో మహిళా హక్కులకు మార్గదర్శకులైన సావిత్రీబాయి,అన్ని కులాలు మరియు మతాల మహిళలను స్వాగతించే స్త్రీవాద సంస్థ అయిన మహేల సేవా మండల్ను స్థాపించడానికి కూడా బాధ్యత వహించారు.వితంతు పునర్వివాహానికి తన మద్దతు కోసం మహిళ పక్షాన గొంతుకగా నిలిచింది.ఫూలే దంపతులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసారు.వారు లింగ సమానత్వం కోసం,కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారు.సమకాలీన కాలంలో వివక్ష,అణచివేతకు వ్యతిరేకంగా పోరాటంలో వారు ఒక ప్రేరణగా నిలిచారు.ఆమె చదువు చెప్పినా జీతం తీసుకోకుండా ఇంట్లో అవసరాల కొరకు బొంతలు కుట్టింది. ఆమె స్వయంగా తన దుస్తులు తానే కుట్టుకునేది. ఇంటి పనులు చేస్తూ 1873లో సత్యశోధక్ సమాజ్ ఏర్పడిన తర్వాత ఆమె ఏమాత్రం తీరిక లేకుండా సమాజ కార్యక్రమాలు చుసుకునేది. సమాజ్ పద్ధతిలో తక్కువ ఖర్చుతో ఎలాంటి కట్నం లేకుండా, పురోహితులు లేకుండా ఎన్నో పెళ్ళిళ్ళు చేసింది.సావిత్రీబాయి బుబోనిక్ ప్లేగు బారిన పడిన ప్రజలకు చికిత్స చేయడానికి ఒక క్లినిక్ని ఏర్పాటు చేసింది,దీంతో ఆమెకు కూడా ప్లేగు వ్యాధి సోకి 10 మార్చ్ 1897 నాడు మరణించింది. మహిళా రిజర్వేషన్ల బిల్లును పాస్ చేసి జబ్బలు చర్చుకున్న కేంద్ర ప్రభుత్వానికి మహిళల పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా సావిత్రిబాయి పూలే పుట్టిన రోజు జనవరి 3 నాడు టీచర్స్ డే గా ప్రకటించాలని సామాజిక ఉద్యమకారులు గొంతెత్తుతున్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న సావిత్రిబాయి సేవల గురించి పాఠ్యంశాలలో ముద్రించి, చైతన్యం చేయాలి. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం ఆమె సేవలను కొనియాడినా, ఈనాడు మన దేశ పాలకులు ఆమె సేవలను ఎందుకు గుర్తించడం లేదో తెల్యజేయాలి,ఓట్ల కొరకు అణగారిన కులాలను ఎత్తి పట్టే రాజకీయ పార్టీలు ఆచరణలో లేకపోవడాన్ని ఎండగట్టాలి. సావిత్రి బాయి స్ఫూర్తితో చదువుల్లో మహిళలు రాణించి గొప్ప స్థానాల్లో స్థిరపడినా.. మేము సగం మాకు సగం అనే మహిళలు ప్రత్యక్ష రాజకీయాల్లో మాత్రం వెనుకబడే ఉన్నారు. ఇప్పటికి లోకసభలో వారి ప్రాతినిధ్యం 14.05 శాతమే.19 రాష్ట్రాల శాసనసభల్లో మహిళా ప్రతినిధుల వాటా 10శాతం లోపే ఉంది. ఎన్నికల్లో ఓటు వేసే మహిళల సంఖ్యా నానాటికి అధికమవుతుంది.చట్టసభల్లో అదే స్థాయిలో వారి వాటా పెరగకపోవడం దురదృష్టకరం.రిజర్వేషన్ ఉండడం వల్ల వనిత ఎంతటి ఉన్నత శిఖిరాలను అధిష్టించగలదో గిరిజన బిడ్డ భారత దేశ ప్రథమ పౌరురాలు మన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజయగాథ చూస్తే అర్థం అవుతుంది.మనువాదుల నియంత్రణతో అణగారిన స్త్రీలకు భౌద్ధం గొప్ప ఊరటనిచ్చి స్వేచ్ఛావాయువుల్ని ప్రసాదించింది.నాడు మహాత్మా జ్యోతిరావు ఫూలే కుల,లింగ వివక్షకు తావులేకుండా, విద్య,సమానత్వం ద్వారానే సామాజిక,ఆర్థిక సమున్నతికి బాటలు పడుతాయనే ఆలోచనతో నేడు రేవ

కాంగ్రెస్ హయాంలో కార్పొరేట్లకు.. మోడీ ప్రభుత్వంలో సామాన్యులకు..

లోన్ల విషయంలో మహిళలకు స్వాగతం పలుకుతున్న బ్యాంకులు

మోదీ గ్యారంటీలతో సంక్షేమ పథకాల వాహనం మీ ముందుకు : కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

శంషాబాద్, జనవరి 4 (జనంసాక్షి) : విక్సిత్ భారత్ సంకల్పయాత్ర రథం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తూప్రారా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ చిటికెల వెంకట ఆధ్వర్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా సౌజన్యంతో కేంద్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరిస్తూ సంక్షేమ రథాన్ని జెండా ఊపి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రారంభించారు. కేంద్రమంత్రి ప్రహ్లాద జోషి మాట్లాడుతూ, విక్సిత్ భారత్ సంకల్ప యాత్రతో కేంద్ర సంక్షేమ పథకాలను అందించడానికి మీ ముందుకు వచ్చాం, ముద్ర లోన్, సుకన్య సమృద్ధి, ఆవాస్ యోజన, ఫసల్ బీమా, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ దన్ యోజన, కిసాన్ యోజన అనేక సంక్షేమాల ప్రజల వద్దకు చేరాలని ఉద్దేశంతో మోడీ గ్యారెంటీ పేరుతో సంక్షేమ రథాన్ని మీ ముందుకు తెచ్చామన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సంక్షేమ పథకాలు లబ్ధి పొందడానికి అధికారుల ఆఫీసులో చుట్టూ తిరిగేవారు, నేడు మోదీ ప్రభుత్వంలో విక్సిత్ భారత్ సంకల్పయాత్ర పేరుతో సంక్షేమ రథం మీ ముందుకు వచ్చింది, సంక్షేమ పథకాలతో పాటు బ్యాంకు నుంచి రుణాలు పొందేందుకు బ్యాంక్ అధికారులు మీ ముందుకు వచ్చారు పేదవారికి మహిళలకు స్వామ్మాన్యులకు రుణాలు ఇవ్వడానికి మోదీ ప్రభుత్వంలో బ్యాంకులు ముందుకు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో కార్పొరేట్ వ్యవస్థలకు రాజకీయ నాయకులతో పైరవీలు చేయించుకునే వారికి మాత్రమే బ్యాంకులు లోన్ల రూపంలో వేల కోట్ల రుణాలను కార్పొరేట్ వ్యవస్థలకు ఇచ్చేవారు, కార్పొరేట్ వ్యవస్థలు లోన్లు తీసుకొని బ్యాంకులకు రూపాయి చెల్లించకుండా ముంచేవారు. నేడు మోదీ ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తలతో పాటు సామాన్యులకు పేదవారికి లోన్లు కట్టే స్తోమత ఉన్నవారికి బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయి. అది మోదీ గ్యారెంటీ, రుణాలు కట్టే స్తోమత ఉన్నవారు తప్పకుండా బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే హక్కు వాళ్లకు ఉందన్నారు. పది సంవత్సరాల క్రితం బ్యాంకులు దివాలా తీసే విధంగా ఉండేవి, నేడు వేలకోట్ల బ్యాంకులో ఉన్నాయి, అ రుణాలను మళ్లీ పేదవారికి ఇచ్చే విధంగా బ్యాంకులు ముందుకు వస్తున్నాయన్నారు, ముద్ర లోన్ లో భాగంగా ఎంతోమంది మహిళలు రుణాలు పొంది తిరిగి చెల్లించారు, మళ్లీ రుణాలు తీసుకొని వ్యాపారంలో కొనసాగిస్తున్నారు, పది సంవత్సరాల క్రితం భారతదేశ ఆర్థిక వ్యవస్థ చిన్న భిన్నంగా ఉండేది అత్యంత పాతాళంలోకి ఉండే దేశాల్లో కిందిస్థాయిలో భారతదేశం ఆర్థిక వ్యవస్థ ఉండేదన్నారు. నేడు మోదీ వచ్చాక 10 సంవత్సరాలలో ఆర్థిక వ్యవస్థను ప్రపంచ దేశాల్లో ఐదో స్థానంలో నిలిపిమన్నారు , ప్రజలకు సుపరిపాలన అందించే ఉత్తమ నాయకుడిగా ప్రపంచ దేశాల మెప్పును పొందుతున్నారు, మన తాతల కాలం నుంచి భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశంగా పిలువబడేది, మోదీ హయాంలో నేడు అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశ పిలువబడుతుందన్నారు. టెక్నాలజీలో, రక్షణ రంగంలో, రోడ్ల విస్తరణలో, ఫ్లైఓవర్ నిర్మాణంలో, ఎయిర్ పోర్ట్ ల నిర్మాణంలో, రైల్వే ఆధునీకరణ నిర్మాణంలో ఇలా చెపుతూ వెళ్తే అన్ని రంగాల్లో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలు మెచ్చే దేశంగా నేడు భారతదేశంలో పిలువబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, ఎంపీడీవో వసంతలక్ష్మి, సీనియర్ నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, కేఎస్ రత్నం, వై శ్రీధర్, మల్లారెడ్డి, కొమురయ్య, రాజభూపాల్ గౌడ్, నందకిషోర్ గుప్తా, తెలంగాణ ఆంధ్ర బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు రితీష్ కుమార్, గోవింద్ ప్రసాద్, టీవీవి శర్మ, బిజెపి నాయకులు పెద్దతుప్రారా గ్రామపంచాయతీ సభ్యులు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 4 (జనంసాక్షి) : గురువారం మర్పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రభుత్వ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో సాధ్యమైనంత వరకు అర్హులైన ప్రతి ఒక్కరు ఆరవ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని, ప్రస్తుతం అందుబాటులో లేని వారికి తిరిగి నాలుగు నెలల తర్వాత దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అర్హులందరూ వినియోగించుకోవాలని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. ప్రజా పాలన గ్రామసభ అనంతరం శాసనసభ సభాపతి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహబూబాబీ , ఆర్డీవో విజయ కుమారి, మండల ప్రత్యేక అధికారి అనిత, జడ్పిటిసి మధుకర్, ఎంపీపీ బట్టు లలిత, ఎంపీటీసీ సంగీత, పిఎసిఎస్ చైర్మన్ ప్రవీణ్ , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం : వజ్రేష్ యాదవ్

శామీర్‌పేట, జనవరి 4 (జనంసాక్షి) : అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురువారం ఎంసిపల్లిలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి వజ్రేష్ యాదవులు విచ్చేసి దరఖాస్తుల స్వీకరణను కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రతి పేదవాడికి చేరవేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు పేదల సంక్షేమం కోసం మరెన్నో పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాం రవి, ఎంపిడిఓ వత్సల దేవి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింలు యాదవ్, లక్ష్మారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జెరిపోతుల నర్సింలు, యాదగిరి, జగన్నాధం, భూపాల్ రెడ్డి, వైఎస్ గౌడ్, ముజీబ్, కిశోర్ యాదవ్, సాయి,వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

213 ఎకరాలలో అనంతగిరిగుట్టను ఈకో టూరిజం

జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 4 (జనంసాక్షి) : గురువారం కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులు, ఎల్ అండ్ టి ప్రతినిధులతో ఈకో టూరిజం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతగిరి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి కొరకు 213 ఎకరాల విస్తీర్ణంలో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో కాటేజీలు, రోడ్లు, పార్కింగ్, కన్వెన్షన్ సెంటర్, ట్రాకింగ్ పాయింట్, అడ్వెంచర్ టూరిజం లాంటి ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనితో పాటు అనంతగిరి పద్మనాభ స్వామి దేవస్థానం, సర్పంచ్ పల్లి ప్రాజెక్టులను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. కోటిపల్లి ప్రాజెక్టుతో సమానంగా సర్పన్ పల్లి ప్రాజెక్టును కూడా టూరిజంలో భాగంగా అభివృద్ధి పరచాలన్నారు. హైదరా బాద్ నుండి అనంతగిరి 80 కిలో మీటర్ల దూరంలో ఉన్నందున, పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, రోజుకు కనీసం 5000 మంది పర్యాటకులు సందర్శించవచ్చని, 1000 మంది వరకు రాత్రిపూట బస చేసే అవకాశం ఉన్నందున, దీనికి తగ్గట్టుగా పార్కింగ్ తో పాటు అవసరమైన మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్తు లాంటి అన్ని సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు, ఎల్ అండ్ టి ప్రతినిధులతో కలిసి చేపట్టాల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్, టూరిజం అధికారి హనుమంతరావు, మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ చలమారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి మాధవిలతో పాటు ఎల్ అండ్ టి ప్రాజెక్టు మేనేజర్ సుమలత వారి బృందం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి

ఎల్బీనగర్ (జనంసాక్షి) : ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని మాజీమంత్రి సబితా రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు మీర్‌పేట్, బడంగ్ పేట, జలపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మీర్ పేట్ మునిసిపల్ సమావేశ మందిరంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమావేశంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,పార్టీ ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ వీణ, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... మాట్లాడుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. తనపై పూర్తి విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మూడో సారి గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించారని, జీవితాంతం రుణపడి ఉంటానని, ఇంకా బాధ్యతగా పనిచేస్తాన్నారు. గత తొమ్మిదిన్నర ఏండ్లుగా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కేసీఆర్ అమలు చేసారని వాటిని కొనసాగించాలని సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. రానున్న కాలంలో ఈ చెక్కులతో పాటు తులం బంగారంతో లబ్దిదారులు అందుకుంటారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలోనే మంజూరైన, ఎన్నికల కోడ్‌తో లబ్దిదారులకు అందించలేకపోయామని, చెక్కులు పొందినవారు వెంటనే బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. నూతన జంటలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. కార్పొరేటర్ బిక్షపతి చారి మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి చెక్కులు తీసుకున్న తల్లి తండ్రులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వము కళ్యాణ లక్ష్మితో తులమ్ బంగారము ఇస్తానని హామీ ఇచ్చారని త్వరగా ఆ పథకాన్ని ఆమోదించి ప్రజలకు అందుబాటులో తేవాలని తెలియజేశారు.

సిల్వర్ మెడల్ దక్కించుకున్న బుద్దా అరుణ రెడ్డి

నేషనల్ ఛాంపియన్షిప్‌లో జిమ్నాస్టిక్‌లో మూడోస్థానం

రాజేంద్రనగర్, జనవరి4 (జనంసాక్షి) : నేషనల్ ఛాంపియన్షిప్‌లో మూడో స్థానం సిల్వర్ మెడల్ దక్కించుకున్న రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ హైదర్‌గూడ నివాసి జిమ్నాస్టిక్ ప్లేయర్ బుద్దా అరుణరెడ్డి. గురువారం ఒరిస్సాలోని స్టేడియంలో జిమ్నాస్టిక్‌లో ఫ్లోర్ ఎక్సైజ్ సిల్వర్ మెడల్ సాధించిన బుద్ధ అరుణ రెడ్డి. గతంలో కూడా బుద్ధ అరుణ రెడ్డి భారతదేశం నుండి పలు జిమ్నాస్టిక్ కాంపిటీషన్లో పలు విజయాలు సాధించి బ్రాండ్స్ మెడల్ భారత్‌కి తీసుకువచ్చింది.

ప్రజా సమస్యలు పరిష్కరించడమే ప్రజా పాలన లక్ష్యం

దళారుల మాటలు నమ్మకండి : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు, జనవరి 4 (జనంసాక్షి)

ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూర్ పట్టణం పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 27 వార్డు మరియు 28వ వార్డు సంబంధించిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తాండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అన్ని విదాల నియోజకవర్గ అబివృద్ధి బాటలో నిలుపుదామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలపై మొదటి సంతకం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నలభై ఎనిమిది గంటల్లోనే రెండు గ్యారెంటీలను ఇంప్లిమెంట్ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే మొదటగా ఆర్టీసీ బస్సులో ప్రతి మహిళా సోదరి మనులకు ఉచిత ప్రయాణం అమలు చేయడం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీ లపై అపోలో వద్దని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైర్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ రేషన్ కార్డు ఆదార్ కార్డు తో ఆరుగ్యారెంటీలకోసం దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్ రావు, మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల రత్నమాల నర్సింలు, ఫ్లోర్ లీడర్ మధుబాల, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి, విజయ దేవి, ప్రవీణ్ గౌడ్, ప్రత్యేకాధికారి వినయ్ కుమార్, నాయకులు అబ్దుల్. రవూఫ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, సాయిపూర్ బాల్ రెడ్డి. కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖవి, పి.బస్వరాజ్, వడ్డె శ్రీనివాస్, కోర్వార్ నాగేష్, మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈ ఖాజా హుస్సేన్, పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద కేసులపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి ఐపీఎస్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 4 (జనంసాక్షి) : నూతన సంవత్సరం సందర్భంగా తనిఖీల్లో భాగంగా డిస్ట్రిక్ట్ క్రైం రికార్డ్స్ బ్యూరో వింగ్ అధికారులతో సమావేశం అయ్యి DCRB వింగ్‌కి సంబందించిన ఫైల్స్‌ను, రికార్డ్స్‌ను ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో DCRB ఒక ముఖ్యమైన విభాగం, DCRBనందు పనిచేసి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని నవీకరణ చేసుకోవాలి. పోలీస్ స్టేషన్‌లలో క్రైంను, దొంగతనలను, ఆత్మహత్యలను, రోడ్ ఆక్సిడెంట్‌లను మొదలకు వాటిని నియంత్రించడానికి పోలీస్ అధికారులు తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలను తెలుపుతూ జిల్లాలో శాంతిభద్రతలను కాపాడుటలో ప్రముఖ పాత్ర వహించాలని, జిల్లాలో జరుగుతున్న చోరీ కేసులపై దృష్టిపెట్టి తరుచుగా నేరలకు పాల్పడుతున్నారని వారిపట్ల రికార్డ్‌లను ఏర్పాటు చేసుకొని సస్పెక్ట్ షీట్స్, రౌడీ షీట్స్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. వారి పద్ధతి మార్చుకొని వారిపైన పీడీ యాక్ట్‌లు నమోదు చేయాలనీ, ఈ చలాన్‌పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా DCRB DSP జానయ్య, DCRB ఇన్స్పెక్టర్ వెంకటేశం, SIలు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికురాలు వద్ద 526 గ్రాముల బంగారం స్వాధీనం

శంషాబాద్, జనవరి 4 (జనంసాక్షి) : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దుబాయ్ నుంచి వస్తున్న మహిళ ప్రయాణికురాలపై అనుమానంతో ప్రొఫైల్ ఆధారంగా తనిఖీలు చేయగా 24 క్యారెట్ల బంగారు గొలుసులు 526 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు. వీటి విలువ 34 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా, మహిళా ప్రయాణికురాలిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

కాచారం పాఠశాలలో తాలిమెట్టు అమలు భేష్

ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించిన జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి

వికారాబాద్ జనవరి 4(జనంసాక్షి) : ధారూరు మండలంలోని కాచారం ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు(ఎఫ్ఎల్ఎన్) భేషుగ్గా అమలు చేస్తున్నారని జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి కొనియాడారు. ఈ మేరకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివాణితో ఫోన్ లో వీడియో కాల్ మాట్లాడారు. విద్యార్థులకు సులబంగా పాఠాలు అర్థమయ్యేలా, వారిలో నైపుణ్యం పెంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేయడాన్ని అభినందించారు. వీడియో కాల్ చేసి విద్యార్థులతో సునీతారెడ్డి మాట్లాడారు. టీ ఎల్ ఎం పద్ధతిలో చెప్పే విద్యాబోధన తమకు పాఠాలు బాగా అర్థం అవుతున్నాయని విద్యార్థులు సునీతారెడ్డి కి తెలిపారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని సూచించారు. మొదటి, రెండు తరగతుల విద్యార్థులు కూడా ఇంగ్లీషు భాషలో మాట్లాడడంపై సునీతారెడ్డి ముగ్ధురాలయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన లభిస్తుంధనడానికి కాచారం పాఠశాలనే నిదర్శనమన్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయురాలు శివాణిని, ఉపాధ్యాయురాలు అనురాధను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రతి నిరుపేదకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, జనవరి 04 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ ప్రభుత్వ పథకాలు, వాటి ఫలాలు అర్హులైన ప్రతి నిరుపేదకు ఉండాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం పార్టీ ప్రతినిధిగా తనవంతు క్రియాశీల పాత్రను నిర్వహిస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలిదాసు జగదీశ్వర్ గౌడ్ అన్నారం. ఈ మేరకు గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధి అంజయ్య నగర్ వార్డ్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తు నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా 6 గ్యారంటీల హామీ పథకాన్ని అమలు చేయడానికి పూనుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు అందేలా చూడాలని, దరఖాస్తు చేసుకోదలచినవారు ఆయా డివిజన్ల పరిధిలో ఏర్పాటుచేసిన కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లలో వారికి కావలసిన పథకానికి సంబంధించి దరఖాస్తు చేసుకోవడంద్వారా అక్కడికక్కడే అధికారులకు అర్జీ పత్రాలను అందజేసి రసీదు పొందాలని సూచించారు. దరఖాస్తు చేసుకోదలచినవారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒకే దరఖాస్తు ద్వారా ఆయా పథకాలకు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కలిపించాలని, మంచినీరు అందించాలని శాంతి భద్రతలు విషయంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాలిదాసు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు, ప్రత్యేకించి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడలసిన బాధ్యత అందరి పైనా ఉందని జగదీశ్వర్ గౌడ్ పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రతి డివిజన్ కి నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, స్త్రీలకు, పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ,అవసరమైతే జనాభా ప్రాతిపదికన ఎక్కువ జనసాంద్రత ఉన్న చోట మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగే విధంగా ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని, పేదల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమమని ఎమ్మెల్యే అభివర్ణించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల 2 వేల ఐదువందల ఆర్థిక సహాయం,5 వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకంకింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు, ప్రతి యేటా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, వరిపంటకు 5 వందల రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇండ్లు పథకంకింద ఇల్లు లేనివారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయల సాయం, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు 250 చదరపుగజాల ఇంటి స్థలం, గృహ జ్యోతి పథకంకింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకంకింద నెలకు 4 వేల రూపాయల పింఛన్, దివ్యాంగులకు 6 వేల రూపాయల పింఛన్ ను అందజేయనున్నామని వాలిదాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం గౌడ్, నీలం లక్ష్మీనారాయణ ముదిరాజ్, కృష్ణ గౌడ్, నందు, విక్రమ్, చారి, కొండల్ రెడ్డి, హనుమంతు, ఎమ్రోజ్, మహిళలు లక్ష్మి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05 జనంరి 2024

గ్రామ స్వరాజ్యంతోనే దేశ అభివృద్ధి

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

రూ.45 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభం

వనపర్తి బ్యూరో జనవరి04 (జనంసాక్షి)

గ్రామస్వరాజ్యంతో గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని గాంధీ చెప్పిన మాటలకూ అనుగుణంగా ప్రభుత్వం గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిళ్ల గ్రామంలో జెడ్పి చైర్మన్ లొకనాథ్ రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి రూ.21 లక్షల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం,ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం,రూ.24 లక్షల నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో నిర్మించిన నూతన ఆరోగ్య ఉప కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేశామని మిగతా నాలుగు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు.ప్రభుత్వ ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రజలకు చేరువ చేయడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరచడంలో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరితా తిరుపతి, ఎంపీపీ రఘు ప్రసాద్, రెడ్డి,జెడ్పిటిసి సభ్యులు రఘుపతిరెడీ ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి శేఖర్, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, డిఆర్డిఓ నర్సింహులు,పంచాయతీ అధికారి సురేష్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, తాసిల్దార్ కిషన్ ఎంపీడీవో అష్టలుద్దీన్, నాయకులు వెంకటయ్య వెంకటేష్ మద్దిలేటి సురేష్ రాములు యాదవ్, మహేష్ రెడ్డి రాజ వర్ధన్ రెడ్డి, శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటన పట్ల హర్షం

యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతకింది కుమార్

కోహెడ జనవరి 04 జనం సాక్షి :

రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటన పట్ల చింత కింది కుమార్ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగులతో, వారి జీవితాలతో చెలగాటమాడిందని గుర్తు చేశారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో హుస్నాబాద్ నియోజకవర్గంలో అభయహస్తం 6 గ్యారంటీలు ప్రజాపాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఇసంపల్లి తిరుపతి, పిల్లి మహేందర్, వేల్పుల సంపత్, కొందని సంతోష్, తాడిశెట్టి శ్రీకృష్ణ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం నారాయణపేట జిల్లా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో గంజాయి మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును జిల్లా పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్ గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అమ్మేవారి పట్ల తగిన సమాచారం అందించాలని వారి పేరు గోప్యంగా ఉంచుతామని, యువత, విద్యార్థులు గంజాయికి దూరంగా ఉండి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి పాఠశాల, కళాశాలలోని ఉపాధ్యాయులు, లెక్చరర్స్ వద్ద పోలీసు అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడి కళాశాల పరిధిలో ఎవరైనా డ్రగ్స్‌కు అలవాటుపడి ఉన్నారా అని ఆరా తీయడం జరిగింది.అలా ఎవరైనా ఉంటే పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు ఉపాధ్యాయులు సహకరించాలని పోలీసు అధికారులు సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారం, ఓటిపి, పిన్ ఏ ఇతర సమాచారం ఇవ్వద్దన్నారు. ఈ కార్యక్రమంలో అయా పోలీసు స్టేషన్ పరిధిలోనీ సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకే గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం

పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

గండీడ్. జనవరి 4 (జనం సాక్షి)

ప్రభుత్వం పేదలకు 6 గ్యారంటీ పథకాలను అందజేసేందుకే గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం గండేడ్ మండలంలోని పగిడాల్, పెద్దవారువాల్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మధ్య దళారులు లేకుండా నేరుగా ప్రజలకే ప్రభుత్వ పథకాలు అందించేందుకే గ్రామస్థాయిలో ప్రజా పాలన నిర్వహించి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు . ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేసి అధికారం కట్టబెట్టారని అందుకుగాను ప్రజల నమ్మకాన్ని వమ్ చేయకుండా ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. టిఆర్ఎస్ మాటల ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వాని, అభివృద్ధి అంటే ఏమిటో ఈ ఐదు సంవత్సరాల్లో చేసి చూపిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నరోతం రెడ్డి, రాగిరి శ్రీనివాస్ రెడ్డి, ఆసిరెడ్డి, అయా గ్రామల ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాపాలనకు విశేష స్పందన

స్పెషల్ ఆఫీసర్ కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం

కల్వకుర్తి జనవరి 4 జనం సాక్షి:

కల్వకుర్తి మండలం జిల్లెల గ్రామంలోని ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ నియమితులైన కల్వకుర్తి ఎమ్మార్వో ఇబ్రహీం మరియు కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు జిల్లెల్ల సర్పంచ్ ఎముక జంగయ్య హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు స్పందన లభిస్తుందని ఒకే దరఖాస్తు ఫారం తో అభయ హస్తం పేరిట సంక్షేమ పథకాల లబ్ధి కోసం గ్రామసభల ద్వారా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తు లు స్వీకరించారు. రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేయడమే ప్రజా పాలన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం మమేకం కావాలనే ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేశామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మ కొండ రాజు ఎంపిటిసి శోభా శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, వార్డు మెంబర్ లు కొమ్మ గోని, రవి గౌడ్,తాడే మౌనిక, కోఆప్షన్ మెంబర్ లు గుమ్మ కొండ బాల్ జంగయ్య, గ్రామ కార్యదర్శి ఇందిరా,జిలేళ్ళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్, ఏముక రవి,నప మల్లయ్య, ప్రభాకర్, పెరుమాళ్ళ శ్రీశైలం, శ్రీహరి,కుమ్మరి సాయి, మహేష్, గణేష్, బీరయ్య , వివిధ సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం

జిల్లా స్థాయి తనిఖీ బృందం

కృష్ణ జనవరి 4 (జనం సాక్షి)

మండల కేంద్రంలో ఉన్నతి కార్యక్రమంలో భాగంగాను జిల్లా స్థాయి తనిఖీ బృందం గురువారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ (కన్నడ మాధ్యమ) ను అనిల్ గౌడ, నిజాముద్దీన్ , ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. తనిఖీ బృందం వారి విధిగా తరగతులను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు అందించారు. ముఖ్యంగా ను 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని వారి ఆకాంక్షించారు. లక్ష్య ఆధారంగానూ ఉన్నత ప్రమాణాలను పాటించి ఏ.బి.సి గ్రూపుల వారిగా విభజించి వారి స్థాయిలకు అనుగుణంగా బోధన జరగాలని మార్కులను నమోదు చేసి ఫలితాలను అంచనా వేసి వారి ప్రగతిక దోహదం చేసే విధంగా చూడాలని కోరారు. మిగతా తరగతుల వారీగా భాష చతుర్విధ ప్రక్రియలు వచ్చేలాగా చూడాలన్నారు. పదవ తరగతికి ఉదయం ఫోన్ కాల్స్ చేసి అన్ని విషయాలు పరంగా గాను అభివృద్ధి సాధించెలాగా కృషి చేయాలన్నారు. గ్రంథాలయం విధిగా ఒక కూలంకృషింగా భావించి కేటాయించి చదివించాలని వారి సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్, నిజాముద్దీన్ ,తనిఖీ బృందం ,సభ్యులు, వెంకట్రాము , రామ్మోహన్ ,నారాయణ ,ఎం గోపాల్, శ్రీనివాసులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.నాగరాజు, షాహిన్, నాగరాజ్, రంగారావు, టి.రేణుక, రేణుకా దేవి, ఖాసిం అలీ, గీత ,పూర్ణిమ, సి.ఆర్.పి అమిక రెడ్డి, పిఇటి రఘు, జెఆర్ ఆర్ట్స్ ,సలిం ఎండి,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఉపాధ్యాయుల సంక్షేమం కోసం వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని నారాయణపేట శాసనసభ్యులు చిట్టెంపర్ణిక రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడుల పటిష్టత కోసం కృషి చేస్తాననితెలియజేశారు. ఉపాధ్యాయులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ నా వంతు సహకారం తప్పకుండా అందిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను శాసనసభలో ప్రస్తావిస్తానని అన్నారు.ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర నాయకులు నాయకులు గుంపు బాలరాజ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణారెడ్డి నరసింహ ఉపాధ్యాయుల సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుపతయ్య, కిషోర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, మాణిక్ ప్రభు, చంద్రకాంత్, రాములు, కుర్మయ్య తపస్ నారాయణపేట, దామరగిద్ద, ఊట్కూర్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, శ్రీనివాస్, రవికుమార్, చిన్న నరసింహులు, వికాస్, బాల మురళీ జయ ప్రకాష్, వెంకటయ్య, విశ్వేశ్వర్, ప్రభాకర్, రాధిక, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

లలితాబాయి సేవలు చిరస్మరణీయం

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట మున్సిపాలిటీ తొలి మహిళా చైర్ పర్సన్ లలితా బాయి నామాజీ సేవలు చిరస్మరణీయం అని బిజెపి నాయకులు కొనియాడారు. ఆమె 17వ వర్ధంతి సందర్భంగా లలితా బాయి చిత్ర పటానికి పులు వేసి ఘనంగా నివళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు మున్సిపాలిటీ తొలి చైర్మన్ లలితా బాయి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతన్ పాండు రెడ్డి ,ఉపాధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి జి.రఘువీర్ యాదవ్, జిల్లా ప్రధాకార్యదర్శి రఘు రామయ్య గౌడ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి అపిరెడ్డి పల్లి రాము, కౌన్సిలర్ రమేష్, మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్ ,శ్రీనివాస్ ,నిరంజన్, మోగులప్ప తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో మహిళా శిశు సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలి

పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి.

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

జిల్లాలో మహిళా శిశు సంక్షేమ అభివృద్ధికి అధికారులు, సిబ్బంది కలిసి సమన్వయంతో కృషి చేయాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్ లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలను జిల్లాలో పూర్తిగా నీవరించాలి వాటిని ప్రోత్సహించే వారిపై శాఖపరమైన చర్యలకు వెనకాడవద్దని తెలిపారు. బాల్య వివాహాలను అధికారులు అడ్డుకునే క్రమంలో ఏవైనా ఇబ్బందులు కలిగితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాల్య వివాహాలను ఆపడానికి వెళ్లకముందే తనకు సమాచారం ఇస్తే ఆయా గ్రామాలు, ప్రాంతాలకు చెందిన నాయకులకు సమాచారం ఇచ్చి వారి సహకారాన్ని తీసుకోవాలని,ఈ విషయంలో తన సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా చైల్డ్, ఎల్డర్ హెల్ప్ లైన్‌ల గురించి ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించి వారిని పరచాలన్నారు.ప్రతీ గ్రామం, ప్రతీ మున్సిపల్ వార్డులలో చైల్డ్, ఎల్డర్, షీ టీం హెల్ప్ లైన్‌ల నంబర్ల ప్రచార బోర్డులు పెట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. చైల్డ్, వెల్డర్, షీ టీంలకు బాధితుల నుంచి రోజుకు ఎన్ని ఫోన్లు వస్తున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇక ఐసిడిఎస్ కు చెందిన సిడిపిఓలు, సూపర్ వైజర్ల గ్రామాలు మండలాల పరిధిల గురించి చర్చించారు.గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ ను సిడిపిఓలు సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఉదయం సందర్శించిన అంగన్వాడి ప్రీ స్కూల్ నిర్వహణ చాలా బాగుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రీ స్కూల్‌లో చిన్నారులు ఎంతో చక్కగా విద్య ను అభ్యసిస్తున్నారని, అలాంటి ప్రీ స్కూల్‌లు నియోజకవర్గంలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి డబ్ల్యూ సి వేణుగోపాల్‌కు ఎమ్మెల్యే సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పర్ఫామెన్స్ తక్కువగా ఉన్న టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇప్పించి కేంద్రాల్లో విద్యాబోధనను పటిష్టం చేయాలన్నారు. నియోజక వర్గంలో విద్యాబోధన చక్కగా కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలు, మధ్యస్థంగా ఉన్న కేంద్రాలు, చివరి స్థానంలో ఉన్న అంగన్వాడి కేంద్రాల జాబితా తయారుచేసి ఇవ్వాలన్నారు. అంగన్వాడి ప్రీ స్కూళ్లను మండల కేంద్రాలలో ఏర్పాటు చేయాలని, అందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆమె తెలిపారు. ఆయా మండల కేంద్రాలు, గ్రామాలలో ప్రభుత్వ భవనాలను గుర్తించి వాటి లో ఫ్రీ స్కూళ్లను ప్రారంభిస్తే నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. నారా యణ పేట జిల్లా కేంద్రంలో కనీసం 10 అంగన్వాడి ప్రీ స్కూళ్ల ను ఏర్పాటు చేసేందుకు ఐసిడిఎస్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ధన్వాడ మండల కేంద్రం, మరికల్ మండల కేంద్రంలో ఫ్రీ స్కూళ్లను త్వరలోనే ప్రారంభించేందుకు తాను కృషి చేస్తానన్నారు.జిల్లా కేంద్రానికి సమీపంలోని భివండీ కాలనీలో మినీ అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సి డబ్ల్యూ సి వేణుగోపాల్ కు ఆమె సూచించారు.కాగా ఈ సమీక్షా సమావేశానికి ముందు సిడబ్ల్యుసి అధికారి వేణుగోపాల్ జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. వాటిలో ముఖ్యంగా జిల్లాలోని నారాయణపేట, మక్తల్, మద్దూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల వివరాలు, వాటి పనితీరును తెలిపారు. బాల్య ప్రారంభ సంరక్షణ విద్య, బాల్య ఆరంభ విద్య నమోదు, అనుబంధ పోషకాహారం, ఆరోగ్య సేవలు, ప్రజా చైతన్య కార్యక్రమాలు, సమగ్ర బాలల పరిరక్షణ, బాలసదనం, చైల్డ్, ఎల్డర్ హెల్ప్ లైన్, సఖి కేంద్రం, సాయం పొందిన వయో వృద్ధులు, జిల్లా మహిళా సాధికారిక కేంద్రాల పనితీరు, ఉద్యోగులు, సిబ్బంది సేవలను క్లుప్తంగా వివరించారు. కాగా అంతకు ముందు ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి పట్టణంలోని సివిల్ లైన్ లో గల అంగన్వాడి ప్రీ మోడల్ స్కూల్ ను సందర్శించారు.ఆ స్కూల్లోని నర్సరీ, ఎల్కేజీ యూకేజీ, తరగతి గదుల్లోకి వెళ్లి చిన్నారులు చెప్పిన ఆంగ్ల అక్షర మాల, ఆంగ్ల అక్షర పదాలను విని వారి ప్రతిభ ను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సి డబ్లు సి వేణుగోపాల్, సిడిపివోలు, సూపర్ వైజర్లు, అయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఎమ్మెల్యే సన్మానం

వనపర్తి బ్యూరో జనవరి04 (జనం సాక్షి)

పెబ్బేరు మండలం షేర్ పల్లి గ్రామానికి చెందిన కొండయ్య భాగ్యమ్మల కూతురు నందిని కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. డిసెంబర్ 23వ తేదీన బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అండర్ 17 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలోక ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది నందిని విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై వస్తు మార్గమధ్యలోని మాంటిస్సోరి పాఠశాల వద్దకు చేరుకొని క్రీడాకారిణిని సన్మానించారు. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించి చదువుతోపాటు క్రీడలపై కూడా శ్రద్ధ వహించిన పదవ తరగతి చదివే విద్యార్థిని నందినిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినికి శాలువా పూలమాలలతో సత్కరించారు.క్రీడాకారిణికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన పిఈటి మహేష్ యాదవ్ను సైతం ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్ వెంకటరమణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలి కాలంలో జాగ్రత్తగా ఉండాలి

విద్యార్థులకు వైద్య పరీక్షలు

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

చలికాలంలో వర్షాకాలంలో ఎక్కువగా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులు తప్పకుండా శుభ్రతను పాటించాలని వైద్యులు బి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నారాయణపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ. పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య నియమాలు పాటిస్తూ ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు వైద్య పరీక్షలను నిర్వహించినారు. డాక్టర్ బి శ్రీనివాసులు, డాక్టర్ స్వాతినే తృత్వంలో విద్యార్థులకు దంత, చర్మ ,వినికిడి, వ్యాధుల సమస్యలపై వైద్య పరీక్షలను నిర్వహించినారు.మొత్తము 130 మంది విద్యార్థులను పరీక్షించి వారిలో 10 మందికి విద్యార్థులకు మందులను పంపిణీ చేశ్శారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఫార్మసిస్ట్ అబ్దుల్ ముజీఫ్, ఏఎన్ఎం అనంతలక్ష్మి, జాజాపూర్ పల్లె వెలుగు దవఖాన డాక్టర్ శృతి, ఆశా వర్కర్లు జయమ్మ, ప్రమీల, పాఠశాల, ప్రధానోపాధ్యాయులు బిజి కనకప్ప, హెచ్ భాను ప్రకాష్, లక్ష్మణ్, నిర్మల, శిరీష, కృష్ణవేణి, మధుసూదన్ రావు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో ప్రజాసంకల్ప యాత్ర

వెల్దుర్తి జనవరి 4 జనం సాక్షి:

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రజాసంకల్పయాత్ర పేరిట గురువారం వెల్దుర్తిలో ప్రజా సకల్ప యాత్ర నిర్వహించారు. స్థానిక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాల ద్వారా ప్రజలకు అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు ముఖ్యంగా ప్రభుత్వ రంగ శాఖల అధికారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పథకాలకు అవసరపడే ఈ కేవైసీ చేసుకునే విధానాన్ని మొబైల్ టీంలు గ్రామ గ్రామానికి వెళ్లి లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని వారికి అవగాహన కల్పించారు. ఈ కేవైసీ ని గ్రామాలలోని లబ్ధిదారుల వద్ద తీసుకుంటామని లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని నిర్వాహకులు తెలిపారు.

అక్రమంగా ఆక్రమించిన పట్టా భూమిని ఇప్పించండి

చంపుతానని బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విలేకరుల సమావేశంలో బాధితుడు పద్మం వెంకటేశ్వర్లు

ఖమ్మంటౌన, జనవరి4(జనంసాక్షి) : పట్టా పాస్ బుక్ కలిగిన ఎకరం 13 కుంటల భూమిలో 9 కుంటల భూమిని అక్రమంగా ఆక్రమించుకొని పెద్దల సమక్షంలో అడిగితే చంపుతానని బెదిరిస్తున్న మాటేటి నాగేశ్వరరావు, యర్రా గోపీలపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఖమ్మం శ్రీనివాసనగర్ కు చెందిన పద్మం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఖమ్మం అర్బన్ మండలం, దంస్లాపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ : 32/అ లో ఎకరం భూమి, సర్వే నెంబర్ : 32/ఇ/1లో 13కుంటలు భూమి మొత్తం కలిపి ఎకరం 13కుంటల వ్యవసాయ భూమిని యర్రా శైలజ, భర్త యర్రా గోపి వద్ద నుండి నా భార్య పద్మం రమాదేవి పేరుమీద కొనుగోలు చేసి 6526/2015లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని తెలిపాడు. భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు నా వద్దనే ఉన్నాయన్నారు. నా చిన్న కుమార్తె వివాహము నిమిత్తం సదురు భూమిని విక్రయించదలసి సర్వే చేయించగా సదరు భూమి ఎకరం 13 కుంటలకు గానూ ఎకరం 4 కుంటల భూమి మాత్రమే ఉన్నదని సర్వేయర్ రిపోర్టు ఇచ్చాడన్నాడు. మిగతా 9 కుంటల భూమి కార్పొరేటర్ మాటేటి అరుణ భర్త, మాటేటి నాగేశ్వరరావు ఆక్రమణంలో ఉందని తెలిపారు. పెద్ద మనుషుల సమక్షంలో అడిగితే యర్రా గోపి ప్రోద్బలంతో మాటేటి నాగేశ్వరరావు చంపుతానని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లకు కూడా ఫిర్యాదు చేశానని, సదరు భూపత్రాలు పరిశీలించి, సర్వే నిర్వహించి, మా భూమిని మాకు అప్పగించి, చంపుతానని బెదిరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పద్మం వెంకటేశ్వర్లు వేడుకున్నాడు.

కారేపల్లి మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

కారేపల్లి, జనవరి04(జనంసాక్షి): కారేపల్లి మండలంలో వైరా బీఆర్ఎస్ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ గురువారం పర్యటించారు. ఎర్రబోడులో దుపెల్లి శ్రీను కుమారుడు దుపెల్లి హరి రిసెప్షన్, మాణిక్యారంలో అజ్మీర జ్యోతి కుమార్తె వివాహ వేడుకల లో బానోత్ మదన్‌లాల్ పాల్గన్నారు. వధువరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, ప్రముఖన్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, సర్పంచ్ భూక్యా రంగారావు, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర నరేన్, దారావత్ వికాస్, భూక్యా వాచ్యా, కడియాల రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబం చర్యలతో అప్పుల కుప్పగా రాష్ట్రం

అప్పులలో ఉన్న ఆరు పథకాల అమలుకు కట్టుబడ్డాం

ప్రజాపాలన సభలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి, జనవరి04 (జనంసాక్షి): కేసీఆర్ కుటుంబం నియంతృత్వ పోకడలు, అవినీతితో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం సింగరేణి మండలం ఎర్రబోడు లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అప్పులలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన 6 పథకాల హామీ అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనితెలంగాణ ఫలాలు అందాలని 10 ఏండ్లు చూసినా రాలే కానీ రూ. ఏడు లక్షల కోట్లు కెసిఆర్ కుటుంబం అప్పు చేసిందన్నారు. రాష్ట్రం విభజనలో రూ.15500 కోట్లు మిగులు ఉన్న రాష్ట్రం అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. తెలంగాణ వచ్చిన దగ్గర నుండి ఏడాదికి 50 ఇండ్లు ఇచ్చినా గ్రామాలలో పేదలందరికి ఇండ్లు వచ్చేయన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం ఓట్లు వేశారని ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని ప్రభుత్వ గ్యారంటీలతో పాటు, ఇతర సమస్యలపై దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కేటీఆర్ అత్యుత్సాహంతో సరిగ్గా నెల రోజులు కూడా కానీ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకానికి మంచి ప్రజాస్పందన లభిస్తుందని దాని తప్పుదోవ పట్టించేందుకు కేటీఆర్ 420 వేషాలు వేస్తున్నాడని విమర్శించారు. పోడు భూములకు పేదలందరికీ హక్కు పత్రాలు ఇస్తామని ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. పార్టీలకు అతీతంగా పథకాల అమలు చేసి చూపుతామన్నారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు డైరెక్టర్ బానోత్ హిరాలాల్ సర్పంచ్ కోసం సత్యనారాయణ ఎంపీటీసీ శివరాత్రి పార్వతి అచ్చయ్య కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ (టోనీ), మాజీ జెడ్పిటిసి బానోత్ దేవ్లా నాయక్, కాంగ్రెస్ నాయకులు బానోతు రాంమ్మూర్తి, తాజుద్దీన్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శెట్టి రంగారావు అన్న సుధాకర్ మృతి

నివాళులర్పించిన ప్రముఖులు

ఖమ్మం : మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు రెండో అన్న సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఆకుల గాంధీ, కల్లూరి సోమనాధం, పొదిల రవి కుమార్ కొత్తా సీతారాములు, కూరాకుల గోపి, సముద్రాల శ్రీను, సుధాకర్, మదూరి పూర్ణ, ఇమ్మడిశెట్టి సంపత్ కుమార్, పొనుగోటి సంపత్, రామిశెట్టి విజేత, పెరుమాళ్ల సంకీస సర్పంచ్ బొబ్బ లక్ష్మీ, శెట్టి లోకేందర్, శెట్టి భాస్కర్, కందుల శంకర్, శెట్టి నవనీతరావు, ఆకుల సురేందర్, ఆకుల నరేందర్ రావు, యాసా రామారావు తదితరులు భౌతిక కాయిన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్ంచారు. శెట్టి రంగారావుని పరామర్శించి ధైర్యం చెప్పారు. కాగా సుధాకర్ అంత్యక్రియలు గురువారం నిర్వహించారు.

పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి4:(జనంసాక్షి) : పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించారు. టాయిలెట్ బ్లాకుల మిగులు పనులు వెంటనే పూర్తి చేసి, అందుబాటులోకి తేవాలన్నారు. ఆర్ఎంఎస్ఏ క్రింద చేపట్టిన డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం పూర్తి కానందుకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. మిగులు పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, ఎంపిడివో రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ కుమారి, అధికారులు తదితరులు ఉన్నారు.

జనవరి 6న భట్టి విక్రమార్కకి పౌర సన్మానం

మధిర ఆర్.సి (జనంసాక్షి) : మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్, శాఖల మంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి పౌర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, ఆర్థిక విద్యుత్ శాఖలకు మంత్రి పదవి చేపట్టిన తర్వాత మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున సన్మానం చేయదలిసామని, కానీ బట్టికి ఎడతెరపని కార్యక్రమాలతో ఆలస్యం అయిందని కానీ ఈ కార్యక్రమాన్ని ఈనెల 6వ తేదీన భారీ ఎత్తున చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ముఖ్య నాయకులు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని పౌరసన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి లు కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మాజీ మార్కెట్ చైర్మన్ రంగ హనుమంతరావు,మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున,మధిర మున్సిపల్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చిలివేరు బుచ్చి రామయ్య, మండల నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్ కుమార్, ఐలూరు సత్యనారాయణ రెడ్డి, పత్తేపరపు సంగయ్య, యన్నం కోటేశ్వరరావు, ఐఎన్టియుసి మండల అధ్యక్షులు కోరంపల్లి చంటి, పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎస్‌కే బాజీ.పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల లాలయ్య, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ అధ్యక్షులు తలుపులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

త్రీ ఫేస్ కరెంటు, నీళ్ల సౌకర్యం కల్పించాలి

మంత్రి తుమ్మలకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా వినతి

వైరా, జనవరి4 (జనంసాక్షి)

కొనిజర్ల మండలం రామ నరసయ్య నగర్, ఎల్లన్న,గుబ్బగుర్తి,సాలెబంజర, క్రాంతి నగర్, జంపాల నగర్, విక్రమ్ నగర్, తీగెల బంజర, మల్లుపల్లి తదితర గ్రామాలలోవరి,మొక్కజొన్న, మిర్చి పంటలకు నీళ్లు ఇవ్వాలని,కరెంటు సౌకర్యం కల్పించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కొనిజర్ల మండలంలో వేసిన వరి మొక్కజొన్న మిర్చి పంటలకు నీళ్లు లేకపోవడం వల్ల ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే నీళ్లు ఇవ్వాలని త్రి ఫేస్ కరెంటు సౌకర్యం ఇవ్వాలని,బోర్లు వేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని, ప్రభుత్వాన్ని సిపిఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వరరావు కోరారు. లక్షల రూపాయల్లో పెట్టుబడులు పెట్టి రైతులు పంటలు వేస్తే నీళ్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వేసిన పంటలు ఎండి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతులను ఆదుకొని నీళ్ళు ఇవ్వాలని త్రీఫేస్ కరెంట్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆవు ల వెంకటేశ్వర్లు, సి వై పుల్లయ్య, కంకణాల అర్జునరావు, ఆవుల అశోక్, జి రామయ్య, తడకమళ్ల సీతారాములు, గుబ్బగుర్తి ఉప సర్పంచ్ గోగుల సోములు, గడ్డం లక్ష్మయ్య, నునావత్ శ్రీను, గుగులొతు సుక్కోబండి రామకృష్ణ, అజ్మీర రాజేష్ పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకానికి కిరాయి ఇంట్లో ఉన్న వారు కూడా అర్హులే

జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి4 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గృహాజ్యోతి స్కీం క్రింద దరఖాస్తులను గృహ వినియోగదారుల నుంచి స్వీకరించడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. గృహజ్యోతి పథకానికి కిరాయి ఇంట్లో ఉన్న వారు కూడా అర్హులేనని ఆయన అన్నారు. కిరాయి ఇంట్లో ఉంటున్న వారు, తాము కిరాయి ఉంటున్న ఇంటి కరంట్ మీటర్ సర్వీస్ నెంబర్, ఇంటి యజమాని పేరున ఉన్నాగాని దరఖాస్తుల్లో పొందుపర్చాలని ఆయన తెలిపారు. ఇందుకు గాను దరఖాస్తునందు గల గృహజ్యోతి కాలమ్ క్రింద విద్యుత్ మీటర్ 8 అంకెల యుఎస్ సి సర్వీస్ నంబర్ ను, నెలసరి విద్యుత్ వినియోగాన్ని తెలియచేయాలన్నారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి, ఎటువంటి సందేహాలున్న ప్రజాపాలన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు గల విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలని, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజలు అందించే ప్రతీ దరఖాస్తు స్వీకరిస్తాం

తహశీల్దార్ జగదీష్ ప్రసాద్

అన్నపురెడ్డిపల్లి, జనవరి 4, జనంసాక్షి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించే ప్రతీ దరఖాస్తును స్వీకరిస్తామని మండల తహశీల్దార్ జగదీష్ ప్రసాద్ అన్నారు. గురువారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన 3రోజులకు గాను 1247 దరఖాస్తులు వచ్చాయని ఇంకా నేడు, రేపు వచ్చే దరఖాస్తులను కూడా స్వీకరిస్తామని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే తెల్లకాగితంపై రాసి ఇవ్వాలని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అలాగే వచ్చిన ప్రతీ దరఖాస్తు రిజిస్ట్రర్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తు నింపడంలో ఏదైనా సమస్య వస్తే ప్రజాపాలన కార్యక్రమ హెల్ప్‌లైన్ డెస్క్‌లు లేదా ప్రభుత్వ సిబ్బందిని సంప్రదించాలని ఆయన అన్నారు. జిరాక్స్ తీయడంలో మీ సేవా కేంద్రాలు అధికంగా వసూలు చేస్తే అటువంటి కేంద్రాలను మూసివేయడంతో పాటు పోలీస్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజల నుండి మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూతకు సంబంధించిన ఐదు అంశాలు పట్ల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, ఆర్ఐ మధు, ఐకెపి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్‌లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ యూనివర్శీటీ ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ

రఘునాధపాలెం, జనవరి4 (జనంసాక్షి)

స్థానిక సుందరయ్య భవన్లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శివర్గం సమావేశంలో పాల్గొన్న నాగరాజు ఖమ్మం జిల్లాలో అనేక సంవత్సరాలు నుండి విద్యార్థులు యూనివర్శీటీ కోసం ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఖమ్మం కేంద్రంలో యూనివర్శీటీ ఎర్పాటు చేస్తామని చేర్చిందని తక్షణమే యూనివర్శీటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలన్నారు.ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా పూర్వ అధ్యక్షుడు బొంతు రాంబాబు మాట్లడుతూ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో యూనివర్శీటీలు ఉన్నాయని ఖమ్మం జిల్లా మాత్రమే ఏర్పాటు చేయలేదని అన్నారు.2008లోనే నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి యూనివర్శీటీ ఏర్పాటు చేస్తామని ఖమ్మంలో ప్రకటించి,విస్మరించిన విషయం గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో యూనివర్శీటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ లలో ఉన్న జనరల్ హాస్టల్లలో మరియు గురుకులాలలో మెస్ బిల్లులు గత ఆరు నెలల నుండి 5845 కోట్లు పెండింగ్లో ఉన్నాయని తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరారు. మెస్ బిల్లులు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులకు హాస్టల్లో సరైన భోజన సౌకర్యాలను కల్పించడం లేదని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వి.రాజు, పర్వీన్ సహాయ కార్యదర్శులు బెజవాడ సాయిశేషు, డి.వెంకటేష్, సంగీత పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు (జనంసాక్షి) : కల్లూరు మండలం, చిన్నకోరుకోండి పంచాయతీ దారుకబంజర గ్రామానికి చెందిన మందడపు నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా వారి గృహములో గురువారంజరిగిన దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా రాచకొండ సత్యనారయణ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిగా, వారి గృహానికి వెళ్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులు మందడపు మురళి ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలోచిన్నకోరుకోండి సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వర రావు, సర్పంచ్ నామ రాధమ్మ వెంకటేశ్వర రావు, ఎంపీటిసి జిల్లేళ్ళ మార్తమ్మ, పెడకంటి రామకృష్ణ, తోట కనకారావు, కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ లు శీలం సత్యనారయణ రెడ్డి, రాచమళ్ళ నాగేశ్వరరావు, ఏనుగుల అంజి, మాడుగుల జమలయ్య, చినాల సుబ్బారావు, ఉన్నం రాజా, కృష్ణ, దుర్గం కృష్ణ , పాపినేని నాగేశ్వర రావు, ఈవూరి శ్రీనివాసరావు, ఖమ్మంపాటి కృష్ణారావు, మోర్తాల పిచ్చిరెడ్డి, మంచాల కృష్ణ , ఇనపనూరి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన పరిశీలించిన జిల్లా ఉన్నతాధికారులు

కారేపల్లి, జనవరి04(జనంసాక్షి): కారేపల్లి మండలం కొత్తతండాలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ గురువారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారంటీల అమలులో భాగంగా అర్హులైన లబ్ధిదారులు నుండి దరఖాస్తుల స్వీకరణపై అన్ని గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ వంకాయల సురేష్‌కుమార్‌కు సూచించారు. 6 గ్యారంటీలతో రేషన్‌కార్డు వంటి ఇతర సమస్యలపై కూడా ప్రత్యేక దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఒలంపియాడ్ పరీక్షల్లో

148 మంది విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఆర్సి, జనవరి 4 (జనంసాక్షి) : ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలో 148 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటి విజయం సాధించారు ప్రతి విద్యార్థిలో ఏదో ఒక సబ్జెక్టులో నైపుణ్యం ఉంటుందని దానిని విద్యార్థి సాధన చేసినప్పుడే అది బయట పడుతుందని అందుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి వారిలో ఉన్న తెలివితేటలను చూపించాలని పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ రామ్, ప్రైమరీ ఇంచార్జి సుకన్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జి గీత, ఒలంపియాడ్ ఇంచార్జి మానస, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తాం

జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్

ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి4 (జనంసాక్షి) : ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలో 46వ డివిజన్ జూబ్లీ క్లబ్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్, ఏదులాపురం లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ గ్యారంటీలతో పాటు, ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలు అన్నిటినీ పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్యారంటీ పథకాలతో పాటు ఏ ఇతర అంశంపై ప్రజలు అధికంగా దరఖాస్తు సమర్పిస్తున్నారనే అంశాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని తెలుసుకున్న కలెక్టర్, రేషన్ కార్డుల నిమిత్తం వచ్చే దరఖాస్తులనూ స్వీకరించాలన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చి సమర్పించే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయన తెలిపారు. దరఖాస్తులను బల్క్ గా తీసుకోకూడదని ఆయన అధికారులకు సూచించారు. కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ల ద్వారా సందేహాల నివృత్తి చేసుకోవాలన్నారు. దరఖాస్తు పూరించడంపై ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, ఖమ్మం రూరల్ ఎంపిడివో రవీందర్ రెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05 జనవరి 2024

అధికారుల తీరుపై ఎమ్మెల్యే అసహనం

ఆరు గ్యారెంటీలపై అనుమానాలు వద్దు
ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్

ఖానాపూర్ జనవరి 04 (జనం సాక్షి)

నియోజకవర్గ కేంద్రంలోని తాహసిల్ కార్యాలయ ఆవరణలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహణపై ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అసహనం వ్యక్తం చేశారు. గురువారం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే అధికారుల తీరును తప్పుపట్టారు. ప్రోటోకాల్ పాటించాలని, పద్ధతి ప్రకారం కార్యక్రమాల నిర్వహణ ఉండాలని అధికారులకు సూచించారు. అలాగే 16 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయగా పెండింగ్‌లో ఉన్న 40 చెక్కులను త్వరలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో చెప్పిన తీరుగా షాది ముబారక్ చెక్కుతో పాటు తులం బంగారం పథకాన్ని త్వరలో అమలులోకి తేనున్నట్లు వివరించారు.

ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై అనుమానాలు వద్దు అని ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ప్రజా శ్రేయస్సు పై దృష్టి సారించి పాలన కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అలాగే ప్రతిపక్షాలు నోటికి వచ్చిన తీరుగా ప్రవర్తిస్తున్నారని ఇలాంటి ప్రవర్తన మానుకోవాలని అన్నారు. అనంతరం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల నుండి దరఖాస్తులను ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్ ను పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో తాహసిల్దార్ పరిమల్ భౌమిక్, మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్, ఆర్.ఐ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కడపత్రి తిలక్ రావు, మాజీ జెడ్పి కోఆప్షన్ యూసుఫ్ ఖాన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, సుర్జాపూర్ ఎంపీటీసీ శంకర్, మండల కో ఆప్షన్ అబ్దుల్ మజీద్, యూత్ నాయకులు సచిన్, మైనార్టీ సెల్ మండల శాఖ మాజీ అధ్యక్షుడు మీర్జా బేగ్, నజీర్ అహ్మద్, మైస శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అనాధ పిల్లలు

సిర్పూర్ టి జనవరి 4 (జనం సాక్షి)

సిర్పూరు టి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ యూసుఫ్, ఆసియా బేగం దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. తల్లి ఆసియా బేగం ఏడు సంవత్సరాల క్రితం పాముకాటుతో మృతి చెందగ. 2సంవత్సరల క్రితం తండ్రి మహమ్మద్ యూసుఫ్ అనారోగ్యంతో మృతి చెందడంతో అనాధలుగా మారిన పిల్లలు...ఉండటానికి ఇల్లు కేటాయించండి అంటూ ప్రజా పాలనలో ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. 6 గ్యారంటీల్లో ఉండడానికి ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్నారు. మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న ప్రజా పాలనలో కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ మహేందర్, ఈఓ కృష్ణమూర్తి, ఆర్ఐ ముబీన్ఉద్దీన్ లకు దరఖాస్తు అందజేశారు.

చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ జనవరి 04 (జనం సాక్షి)

కదెం, ఖానాపూర్ మండలాల రైతాంగానికి జీవనాధారమైన సధర్మట్ ఆయకట్టు రైతులకు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించనున్నట్లు ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. గురువారం సదర్మాట్ నీటి విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు చేస్తూ ఉండాలని సూచించారు. అలాగే రైతులు నీటిని వృధా చేయకుండా బొట్టు బొట్టు ఉపయోగపడే విధంగా సద్వినియోగం చేసుకొని పంటలు పండించుకోవాలని బొజ్జు పటేల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్, మేడంపెల్లి గ్రామ సర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, ఇరిగేషన్ ఈ.ఈ రామారావు, డి.ఈ సురేందర్, ఏ.ఈ ఉదయ్, కదం ఎంపీపీ అలెగ్జాండర్, ఖానాపూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య, మాజీ వైస్ ఎంపీపీ తోట సత్యం, సుర్జాపూర్ ఎంపీటీసీ శంకర్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్ ఖాన్, మండల కో ఆప్షన్ అబ్దుల్ మజీద్, నజీర్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు మీర్జా బేగ్, మైసా శ్రీనివాస్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సదర్మాట్ ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఓటరు నమోదు చేసుకోవాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

వరంగల్ బ్యూరో, జనవరి 04 (జనం సాక్షి)

ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం హనుమకొండ జిల్లాలోని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు గురించి కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి స్థానానికి నూతనంగా ఓటు హక్కును కల్పించేందుకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. 01.11.2023 నాటికి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హతను కలిగివున్న గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఇందుకు అర్హులు అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రభుత్వ ఆమోదిత విద్యాసంస్థల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్నవారు ఓటరుగా

నమోదు చేసుకోవాలన్నారు. ఏ మండలానికి చెందిన గ్రాడ్యుయేట్లు ఆయా మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సమగ్ర వివరాలతో పాటు జత చేయాల్సిన జిరాక్స్ పత్రాలతో ఓటరు నమోదు దరఖాస్తు పత్రాన్ని నాయబ్ తహశీల్దార్ కు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్లో కూడా దరఖాస్తు ఫారాలు తీసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా ఓటరు నమోదు పత్రాన్ని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఓటరు నమోదు కోసం దరఖాస్తు పత్రంతోపాటు డిగ్రీ,డిప్లొమా, తత్సమాన విద్యార్హతల పత్రాలను గ్రాడ్యుయేట్లు సమర్పించాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6వ తేదీ ఆఖరు గడువు అని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్లు అయిన ప్రభుత్వ ఉద్యోగులు సంబంధిత హెచ్ఓడీల ద్వారా ధ్రువీకరణ చేసిన పత్రంతో ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఫిబ్రవరి 24వ తేదీన ఉంటుందని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చ్ 14 వ తేదీ వరకు అందజేయాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4వ తేదీన ఉంటుందన్నారు. ఈ శాసనమండలి స్థానానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేశారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని కలెక్టర్ వివరించారు. సమావేశం అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వీట్లు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, కాంగ్రెస్ పార్టీ నుండి ఇ. వి. శ్రీనివాస్ రావు, బిజెపి నుండి రావు అమరేందర్ రెడ్డి, బిఎస్పీ నుండి ఎం. మణి, సిపిఎం నుండి గొదుగు వెంకట్, ఎఐఎంఐఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, టీడిపి నుండి శ్యామ్ సుందర్, వైఎస్ఆర్సిపి నుండి రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చలి మంటలు వద్దు..మందపు దుస్తులే ముద్దు..

మంగపేట, జనవరి 4, (జనం సాక్షి):

రాజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కరరావు బడికి రాని పిల్లల కోసం రాజుపేట, వాడగూడెం, రమణక్కపేట గ్రామాల వీధుల్లో తిరిగినప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు చలిమంటల ముందు కూర్చుని ఉండడం గమనించి చలిమంటల వల్ల వచ్చే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడుతూ.. చలిమంటల వల్ల తాత్కాలిక ప్రయోజనమే అని శాశ్వత నష్టాలు ఉన్నాయని చలిమంటల పోగలవల్ల ఒక్కరోజు చలిమంట ముందు కూర్చోవడం ద్వారా పొగ పీల్చడం ద్వారా ఒక్క రోజే యాభై సిగరెట్లు తాగిన దానితో సమానం అని పొగలో కార్బన్ మోనాక్సైడ్,కార్బన్ డయాక్సైడ్,సల్ఫర్ డయాక్సైడ్ ఇలాంటి విషపూరిత వాయువులు వెలువడతాయని ఈ వాయువు రక్తంలో వేగంగా కలిసిపోయి క్యాన్సర్, ఆస్తమా, బ్రాంకైటిస్ లాంటి ఊపిరితిత్తుల వ్యాధులు చర్మవ్యాధులు వస్తాయని పసిపిల్లలు ప్రమాదాల బారిన పడుతారని ఆయన తెలిపారు. మరికొంతమంది చలిమంటల్లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం ద్వారా వాటిపై ఉన్న పురుగుమందుల అవశేషాలు మరింత విషపూరితమైన వాయువులను నిలబడిస్తాయని మరికొందరు ప్లాస్టిక్ కవర్లు టైర్ల ముక్కలను చలిమంటలో

కాలుస్తున్నారని వీటి అత్యంత విషపూరితమైనటువంటి డయాక్సిన్స్ ఫ్యూర్ ఆన్స్ అనేకరకాల కర్బన సమ్మేళన వాయువులు విడుదలై తీవ్ర అనారోగ్యానికి గురవుతారని తెలిపారు.వీటికి ప్రత్యామ్నాయంగా మందంగా ఉన్నా దుస్తులు ధరించాలని తల, చేతులు, కాళ్లు పూర్తిగా కప్పుకునేటువంటి దుస్తులు ధరించాలని ఆయన చెప్పారు. చలిమంటల వల్ల తాత్కాలిక ప్రయోజనమే కానీ శాశ్వతంగా అనేక నష్టాలు ఉన్నాయని ఆయన అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పామరులు ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

6 గ్యారెంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా

స్టేషన్ ఘన్పూర్, జనవరి 04, (జనం సాక్షి) :

తెలంగాణ రాష్ట్రంలో సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ లు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని రాఘవపురం, మీదికొండ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ఆరు గ్యారెంటీలు తప్పక అమలు అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం పార్టీ నాయకులకి కార్యకర్తలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా చెప్పిన వాటిని చేసి నిరూపించి చూపిస్తుంద ని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పేదరికం నిర్మూలించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

హాకీ క్రీడాకారుడుని అభినందించిన సిపి

వరంగల్ ఈస్ట్, జనవరి 04 (జనం సాక్షి)

జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌లో హాకీ క్రీడలో రాణించిన విద్యార్థిని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. సుబేదారి ఇన్స్ స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ షాకూర్ తనయుడు మహమ్మద్ అబ్దుల్ హన్నన్ గత నెల డిసెంబర్ 28 నుండి జనవరి 1వ తేది వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం, గ్వాలియర్ జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున హాకీ క్రీడలో పలు పోటీల్లో పాల్గొన్ని తెలంగాణ హాకీ జట్టు గెలుపులో కీలకంగా నిలిచాడు. ఈ సందర్భంగా క్రీడల శాఖ జారీ చేసిన సర్టిఫికెట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ హాకీ క్రీడాకారుడు హన్నన్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ పిల్లలలను చదువుతో పాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సాహించాలని ముఖ్యంగా నిరంతరం విదులు నిర్వహిస్తూనే తన కుమారుడిని క్రీడాల్లో రాణించే విధంగా ప్రోత్సాహించిన సుబేదారి ఇన్స్ స్పెక్టర్ షకూర్‌ను పోలీస్ కమిషనర్ అభినంధించ్చారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి జనవరి 04 (జనం సాక్షి):

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శనిగరం, రేలకుంట గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయస్తం దరఖాస్తు ఫారాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం మలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పినట్లుగానే అందులో రెండింటిని ఇప్పటికే అమలు చేసినట్లు వారు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి కుటుంబానికి 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యసేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మిగిలిన గ్యారంటీలను వంద రోజుల్లో అమలు అయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాలోత్ రమేష్, సర్పంచులు డేగల మల్లికాంబ, సిద్దూరి రత్నాకర్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

నిర్మల్ బ్యూరో, జనవరి 04, జనంసాక్షి:

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ సంఘ నిర్మల్ జిల్లా నూతన సంవత్సర కాళసూచికను జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గురువారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. మైనార్టీ ఉద్యోగుల కొరకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కిశోర్ కుమార్, డీఆర్వో లోకేశ్వర్ రావ్, ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జయకర్, జిల్లా అధ్యక్షులు అజర్ హుస్సేన్, షబ్బీర్ అలీ, ఉపాధ్యక్షుడు ఆయూబ్, ఫేర్వేజ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు

అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

వరంగల్ ఈస్ట్, జనవరి 04 (జనం సాక్షి)

బల్దియాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. గురువారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో టౌన్ ప్లానింగ్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్, హెల్త్ విభాగాలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీ డబ్ల్యు ఎం సి కి సంబందించిన సమస్యలను పరిష్కరించడానికి వివిధ శాఖల సమన్వయం అవసరమని, బల్దియా వ్యాప్తం గా అనధికార నిర్మాణాలు జరగకుండా, రహదారులను ఆక్రమించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విస్తరణ క్రమంలో టి డి ఆర్ పెండింగులో ఉండకుండా చూడాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వ భవనాలకు సంబంధించిన పన్నుల వసూళ్ల, వీధి వ్యాపారులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి పోలీసు, ట్రాఫిక్ వారి

సహకారం అవసరం అని, విద్యుత్ సరఫరా లో అవాంతరాలను నిరోధించడానికి ఎన్‌పిడిసి ఎల్ వారి సహకారం తో ఇట్టి సమాచారం బల్దియాకు అందజేయడం వల్ల ప్రజల సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, వీధి వ్యాపారులు ట్రాఫిక్ పరం గా ఎదుర్కొనే సమస్యలకు మెప్మా వారి సహకారం తో త్వరితంగా పరిష్కరించ వచ్చని కమీషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, సిఎంహెచ్ఓ డా. రాజేష్, డి సి పి ప్రకాష్ రెడ్డి, ఏ సిపిలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి,ఈ ఈ సంజయ్ కుమార్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో దరఖాస్తులు కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

మంగపేట, జనవరి 4,(జనం సాక్షి):

ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ గురువారం రోజున మంగపేట మండలంలో, తిమ్మంపేట గ్రామంలో ప్రజాపాలన ధరకాస్తుల స్వీకరణ పక్రియను పరిశీలించడం జరిగింది. ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా దరకాస్తులు స్వీకరించాలని, త్వరితగతిని సజావుగా ధరకాస్తు స్వీకరణ పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంగపేట మండల తహశీల్దార్ వీరాస్వామి, వారి టీమ్ సభ్యులు మరియు తిమ్మంపేట పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికైన కేజీబీవీ విద్యార్థినులు

నేరడిగొండ జనవరి 4 (జనం సాక్షి)

విద్యార్థులు చదువు తోపాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి రజిత అన్నారు.కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థినులు కొమురం భీమ్ జిల్లా కేంద్రంలో స్థానిక సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన అండర్14 సాఫ్ట్ బాల్ పోటీలో నెరడిగొండ కేజీబీవీ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో గురువారం రోజున కేజీబీవీ ప్రత్యేక అధికారిని రజిత పిఈటి స్నేహం కోచ్ రవి ఉపాధ్యాయ బృందం విద్యార్థినులను అభినందించారు.

భారతీయ ఐటీ కంపెనీ సంచలనం..

ఒనర్లుగా ఉద్యోగులు..!

నెలకోసారి జీతమిచ్చే కంపెనీలే కానీ ఆదాయంలో వాటా ఇచ్చే సంస్థల గురించి అరుదుగా వింటుంటాం. అలాంటిదే ఈ భారతీయ ఐటీ కంపెనీ. తమ ఉద్యోగులకు కంపెనీలో ఏకంగా 33 శాతం వాటాను ఇచ్చేస్తోంది. అంతేకాదు ఒక్కొక్కరికీ రూ.15 లక్షల విలువైన కార్లు అందించింది. కంపెనీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న కొందరు ఉద్యోగులనైతే 'కో ఫౌండర్లు'గా ప్రకటించేసింది.

33 శాతం ఉద్యోగులకే..

ఉద్యోగుల పట్ల పెద్ద మనసు చాటుకున్న ఈ ఐటీ కంపెనీ పేరు 'ఐడియాస్2ఐటీ' భారత్‌లో ప్రధాన కార్యాలయం కలిగిన ఈ టెక్ సంస్థ తమ 100 మిలియన్ డాలర్ల (సుమారు రూ.832 కోట్లు) కంపెనీ యాజమాన్యంలో 33 శాతాన్ని ఉద్యోగులకు బదిలీ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో 5 శాతాన్ని 2009లో కంపెనీ పెట్టినప్పటి నుంచి నమ్మకంగా పనిచేస్తున్న 40 ఉద్యోగులకు, మిగిలినదాన్ని మిగతా 700 మంది సిబ్బందికి పంచనున్నట్లు పేర్కొంది.

150 మందికి కార్లు

కంపెనీలో వాటాతో పాటు తమ వద్ద ఐదేళ్లకు పైగా సేవలందించిన 50 మంది ఉద్యోగులకు 50 కార్లను కంపెనీ వ్యవస్థాపకులు మురళీ వివేకానందన్, భవాని రామన్ అందజేశారు. ఉద్యోగులు రూ. 8-15 లక్షల ధర రేంజ్‌లో మారుతీ సుజుకి లైనప్ నుంచి తమకు నచ్చిన వాహనాలను ఎంచుకోవడానికి కంపెనీ అవకాశం కల్పించింది. అంతేకాదు.. ఉద్యోగులకు ఎటువంటి ఖర్చు లేకుండా వీటిని వారి సొంత పేర్లతో రిజిస్టర్ చేసి మరీ ఇచ్చింది. కాగా ఇదివరకే 2022లో ఐదేళ్లు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఇలాగే 100 కార్లను అందించింది.

సామాన్య యువతకు అవకాశం

2009లో ప్రారంభించి 100 మిలియన్ డాలర్ల సంస్థగా ఎదిగామని, దీని ఫలాలను తమ ఉద్యోగులతో పంచుకోవాలకోవాలనుకుంటున్నట్లు ఐడియాస్2ఐటీ వ్యవస్థాపకుడు మురళీ వివేకానందన్ వెల్లడించినట్లుగా వార్తాసంస్థ వియాన్ పేర్కొంది. ఎంప్లాయీ ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ చొరవలో భాగంగా కంపెనీ దీన్ని చేపట్టింది. ఈ కంపెనీకి భారత్‌తోపాటు యూఎస్, మెక్సికో దేశాల్లో మొత్తం 750 మంది ఉద్యోగులు ఉన్నారు. మరో విశేషం ఏటంటే ఈ కంపెనీ ఉద్యోగుల కోసం ఐఐటీల వెంట పడదు. చిన్న చిన్న పట్టణాలకు చెందిన సామాన్య యువతనే నియమించుకుంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కంపెనీ విలువను నాలుగు సంవత్సరాల వ్యవధిలో మూడు రెట్లు పెంచే వ్యూహంతో ఉన్న చెప్పిన మురళీ వివేకానందన్ కంపెనీ ప్రారంభించడదానికి ముందు సన్, ఒరాకిల్, గూగుల్ సంస్థల్లో పనిచేశారు. ప్రస్తుతం యూఎస్ ఉంటున్న ఆయన భారత్‌లోని చెన్నై, మెక్సికో మధ్య తిరుగుతూ ఉంటారు.

ఉద్యోగులకు సర్‌ప్రైజ్.. 50 మందికి సరికొత్త కార్లను గిఫ్ట్‌గా ఇచ్చిన బాస్

పండుగల సందర్భాల్లో కంపెనీలు ఒకట్రెండు నెలల జీతం బోనస్‌గా ఇస్తేనే ఆ ఉద్యోగులు ఎంతగానో సంబరపడతారు. మరి అలాంటింది ఊహించని గిఫ్ట్ వస్తే.. ఆ ఉద్యోగులు ఎగిరి గెంతేస్తారు కదా! ప్రస్తుతం అలాంటి మధురానుభూతినే ఎంజాయ్ చేస్తున్నారు చెన్నైలో ఓ ఐటీ కంపెనీలో పని చేసే కొందరు ఉద్యోగులు. ఐడియాస్2ఐటీ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మురళి తన 50 మంది ఉద్యోగులకు వివిధ రకాల సరికొత్త కార్లను బహుమతిగా ఇచ్చారు. చెన్నైకి చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) సంస్థ అధిపతి తన 50 మంది ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపేందుకు వివిధ రకాల బ్రాండ్-న్యూ కార్లను బహుమతిగా ఇచ్చారు. ఐడియాస్2ఐటీ టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మురళి తన భార్యతో కలిసి 2009లో సంస్థను స్థాపించారు. వెంచర్‌ను ప్రారంభించినప్పటి నుంచి కొంతమంది ఉద్యోగులు తనకు అండగా నిలబడ్డారని, వారి మద్దతు కోసం వారికి తిరిగి చెల్లించాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. "నేను, నా సతీమణిఅన్ని షేర్లను కలిగి ఉన్నాము. మేము ఇప్పుడు షేర్లను మార్చాలని నిర్ణయించుకున్నాము. 33 శాతం షేర్లను మొదటి నుంచి కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగులకు అందజేస్తాము. మేము సంపద భాగస్వామ్య కార్యక్రమాన్ని కూడా ప్రారంభించాము. దీని ద్వారా మా ఉద్యోగులకు 50 కార్లు ఇవ్వాలని నిర్ణయించుకున్నాము" అని మురళి చెప్పారు. ఉద్యోగుల కష్టానికి తగిన ప్రతిఫలం చెల్లించేందుకు కంపెనీ గతేడాది 100 కార్లను బహుమతిగా ఇచ్చిందని తెలిపారు.

సుప్రీంకోర్టు తీర్పు.. కాంగ్రెస్ కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ జన సాక్షి:

ప్రముఖ కార్పొరేట్ సంస్థ అదానీ గ్రూప్ స్టాక్ ధరల్లో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సంస్థపై కొనసాగుతున్న దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) లేదా సీబీఐకి అప్పగించేందుకు సుప్రీంకోర్టు బుధవారం నిరాకరించింది. అదానీ గ్రూప్‌పై మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా(సెబీ) కొనసాగిస్తున్న దర్యాప్తు పట్ల న్యాయస్థానం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టు తీర్పునకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు పూర్తిగా సెబీకి అనుకూలంగా ఉందని తెలిపింది. అదానీ గ్రూప్ కంపెనీలపై ఆరోపణలు వచ్చిన తర్వాత కోర్టు సమగ్ర విచారణ చేయమని ఆదేశించి పది నెలలు అయిందని గుర్తుచేసింది. అయినా సెబీ తన దర్యాప్తును పూర్తి చేయడంలో విఫలమైందని పార్టీ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన 24 పిటిషన్లకుగాను 22 పిటిషన్ల దర్యాప్తు పూర్తి చేసిన నిపుణుల కమిటీ మరో మూడు నెలల్లో సమగ్ర విచారణ పూర్తి చేయాలని సెబీని ఆదేశించిన విషయం తెలిసిందే. దానిపై కాంగ్రెస్‌పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జీ జైరాం రమేష్ స్పందిస్తూ లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రావడం తప్పా రాబోయే మూడు నెలల్లో ఏమార్పురాదన్నారు. అయితే సెబీను ప్రశ్నించేందుకు వార్తా నివేదికలు, మీడియా కథనాలు ప్రత్యామ్నాయం కాదనే విషయంపట్ల అత్యున్నత? న్యాయస్థానం తీర్పుతో ఏకీభవించారు.

ఫిక్స్‌డ్ డిపాజిటర్లకు శుభవార్త

భారీగా పెరిగిన వడ్డీ రేట్లు

2024లోనే చాలా బ్యాంకులు తమ కస్టమర్లకు 'ఫిక్స్‌డ్ డిపాజిట్' వడ్డీ రేట్లను పెంచనున్నట్లు పెంచుతున్నట్లు ప్రకటించి శుభవార్త చెప్పింది. ఈ కథనంలో ఏ బ్యాంకు ఎంత మేర వడ్డీ పెంచింది, దాని వివరాలు ఏంటనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దేశంలో అతిపెద్ద గవర్నమెంట్ బ్యాంక్ ఎస్‌బీఐ కొత్త వడ్డీ రేట్లను ప్రకటించింది. ఈ కొత్త వడ్డీ రేట్లు రూ.2 కోట్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వరిస్తాయని ఎస్‌బీఐ వెల్లడించింది. ఈ వడ్డీ రేట్లు గతంలో ఉన్న వడ్డీ కంటే ఎక్కువగా ఉన్నాయి. ఇందులో సీనియర్ సిటిజన్లంటూ 0.50 శాతం అదనంగా ఇవ్వడం జరుగుతుంది. అంటే 7 రోజుల నుంచి 45 రోజులకు సాధారణ వడ్డీ 3.50 శాతం అనుకుంటే సీనియర్ సిటిజన్లను 4 శాతం వడ్డీ లభిస్తుంది.

ఐసీఐసీఐ బ్యాంక్

భారతదేశంలో రెండవ అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ కూడా వడ్డీ రేట్లను 6.7 సంత నుంచి 7.25 శాతానికి పెంచింది. 61 రోజుల నుంచి 90 రోజులకు 6 శాతం, 91 రోజుల నుండి 184 రోజులకు 6.5 శాతం, 185 రోజుల నుంచి 270 రోజులకు 6.75 శాతం, 390 రోజుల నుంచి 15 నెలల వరకు 7.25 శాతం వడ్డీ అందించనుంది. జనవరి 3 నుంచి ఈ కొత్త వడ్డీ రేట్లు అమలులో ఉన్నాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్

2023 అక్టోబరు నుంచి బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు అమలులోకి వచ్చాయి. ఒక సంవత్సరం నుంచి 15 నెలల కాలనీ వడ్డీ 6.6 శాతం, 15 నెలల నుంచి 18 నెలల వరకు వడ్డీ 7.10 శాతం, 18 నెలల నుంచి 21 నెలలకు వడ్డీ 7 శాతం, 21 నెలల నుంచి 2 సంవత్సరాల కాలనీ 7 శాతం వడ్డీ అందిస్తుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా

2023 డిసెంబర్ 29 నుంచి అమల్లోకి వచ్చిన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త వడ్డీ రేట్ల ప్రకారం, ఒక సంవత్సరం నుంచి 2 సంవత్సరాల వరకు 6.85 శాతం వడ్డీ, 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల వ్యవధికి 7.25 శాతం వడ్డీ, 3 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల కాలానికి వడ్డీ 6.5 శాతం అందిస్తోంది. వీటితో పాటు బరోడా తిరంగా ప్లస్ డిపాజిట్ స్కీమ్ అని పిలువబడే 399 రోజుల డిపాజిట్లపై 7.15 శాతం వడ్డీ పొందవచ్చు.

యాక్సిస్ బ్యాంక్

2023 డిసెంబర్ 26 నుంచి అమలులోకి వచ్చిన కొత్త వడ్డీ రేట్ల ప్రకారం, యాక్సిస్ బ్యాంక్ ఒక సంవత్సరం నుంచి 15 నెలల ఫిక్స్‌డ్ డిపాజిట్లకు 6.7 శాతం ఆఫర్ చేస్తోంది . 15 నెలల నుంచి ఐదేళ్ల వరకు డిపాజిట్లపై వడ్డీ రేటు 7.10 శాతం అందిస్తుంది.

డీసీబీ బ్యాంక్

2023 డిసెంబర్ 13 నుంచి అమలులోకి వచ్చిన కొత్త వడ్డీ రేట్ల ప్రకారం వినియోగదారుని ఫిక్స్డ్ డిపాజిట్లకు ఎక్కువ వడ్డీని పొందవచ్చు. సంవత్సరానికి చేసే ఫిక్స్డ్ డిపాజిట్లకు 7.15 శాతం వడ్డీని, 25 నెలల లేదా 26 నెలల మధ్య కాల వ్యవధి డిపాజిట్లకు అత్యధిక వడ్డీ రేటు 8 శాతం అందించడం జరుగుతుంది.

తగ్గిన ఇండిగో విమాన టికెట్ల ధరలు

ఢిల్లీ జనం సాక్షి:

టికెట్లపై ప్రత్యేకంగా వసూలు చేస్తున్న 'ఇంధన ఛార్జీ'ని తొలగిస్తున్నట్లు ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో (ప్రకటించింది. ఇంధన ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో మూడు నెలల క్రితం దీనిని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. తొలగింపు నిర్ణయం నేటి నుంచే అమల్లోకి వచ్చిందని వెల్లడించింది. విమాన ఇంధన ధరలు ఇటీవల దిగొచ్చిన నేపథ్యంలోనే ప్రత్యేక ఛార్జీని తొలగించాలని నిర్ణయించినట్లు ఇండిగో తెలిపింది. అయితే, ఏటీఎఫ్ ధరలు ఎప్పటికప్పుడు మారే అవకాశం ఉన్న నేపథ్యంలో టికెట్ల ధరలనూ అందుకనుగుణంగా సవరిస్తామని స్పష్టం చేసింది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయాల్లో ఇంధనానిదే సింహభాగం. విమాన ఇంధన (ఏటీఎఫ్) ధరను ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ సంస్థలు జనవరిలో 3.9 శాతం తగ్గించాయి. ధర తగ్గింపు వరుసగా ఇది మూడోసారి. ఇప్పటి వరకు దిల్లీలో కిలోలీటరు ధర రూ.1,06,155.67 కాగా, రూ.4162.50 తగ్గించడంతో రూ.101,993.17కు చేరింది.

మోడల్ దారుణ హత్య.. ఆ ఫోటోలే కారణమా.. ఎవరు చేశారంటే..?

గురుగ్రామ్‌లో దారుణ ఘటన వెలుగు చూసింది. దివ్య పహుజా అనే 27 ఏళ్ల మోడల్ హత్యకు గురైంది. మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ సందీప్ గడోలీ బూటకపు ఎన్‌కౌంటర్ కేసులో ఏడేళ్ల జైలుశిక్ష తర్వాత ఇటీవల బెయిల్‌పై బయటకొచ్చిన ఆమెను బుధవారం ఒక హోటల్‌లో కాల్చి చంపేశారు. ఆ హోటల్ యజమాని అభిజీత్ సింగ్ ఆమెను కాల్చి చంపినట్టు తేలింది. దివ్యను హతమార్చిన తర్వాత ఆమె మృతదేహాన్ని మాయం చేసేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఇందుకు హోటల్‌లో పని చేసే హేమ్‌రాజ్, ఓంప్రకాష్‌లు సహకరించారని తేలింది. ఈ హత్య సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగి.. నిందితుడు అభిజీత్‌తో పాటు అతనికి సహకరించిన ఆ ఇద్దరు వ్యక్తుల్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. తనతో సన్నిహితంగా గడిపిన ఫోటోలను చూపించి దివ్య బెదిరింపులకు పాల్పడిందని, తన వద్ద నుంచి ఇప్పటికే చాలా డబ్బులు వసూలు చేసిందని అభిజీత్ పేర్కొన్నాడు. ఇప్పటికీ ఆ ఫోటోల్ని అడ్డం పెట్టుకొని తనని బెదిరిస్తుండటంతో.. ఆమెను హతమార్చానని అభిజీత్ ఆరోపించాడు. అయితే.. దివ్య కుటుంబం మాత్రం ఈ ఆరోపణల్ని తోసిపుచ్చింది. మరోవైపు.. పోలీసులు దివ్య పహుజా మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దివ్య, అభిజీత్ జనవరి 1వ తేదీన కలుసుకున్నారు. అతని హోటల్‌లోనే బస చేశారు. దివ్య తన కుటుంబంతో చివరిసారిగా జనవరి 2న ఉదయం 11:50 గంటలకు ఫోన్‌లో మాట్లాడింది. ఆ తర్వాత ఆమెని సంప్రదించడానికి ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు



వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా.. ఆమె హత్యకు గురైన విషయం వెలుగులోకి వచ్చింది. అభిజీత్ తన హోటల్‌లోనే ఆమెను చంపేసి, ఉద్యోగుల సహాయంతో మృతదేహాన్ని మాయం చేశాడు. సీసీటీవీ ఫుటేజీలను గమనించగా.. హేమ్‌రాజ్, ఓంప్రకాశ్ సహకారంతో దివ్య మృతదేహాన్ని అభిజీత్ తన బీఎండబ్ల్యూ కారులో పెట్టారు. అనంతరం ఇద్దరు సహచరుల సహాయంతో.. కారుని వాళ్లకు ఇచ్చి.. మృతదేహాన్ని నిర్మానుష్య ప్రాంతాల్లో పారేయాల్సిందిగా ఆదేశాలిచ్చాడు. అభిజీత్ చెప్పినట్టుగానే వాళ్లు దివ్య మృతదేహాన్ని ఓ తెలియని ప్రదేశంలో పారేశారు.

ఇరాన్‌లో బాంబు పేలుళ్లపై భారత్ తీవ్ర దిగ్భ్రాంతి

ఇరాన్ జనం సాక్షి

ఇరాన్‌లో జరిగిన బాంబు పేలుళ్లలో మృతుల పట్ల భారత్ సంతాపం వ్యక్తం చేసింది. ఇరాన్‌లోని కెర్మాన్‌లో గురువారం జరిగిన బాంబు పేలుళ్లపై విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విచారం వ్యక్తం చేశారు. ఇరాన్ ప్రభుత్వానికి, ప్రజలకు భారతదేశం కూడా సంఘీభావం తెలిపింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తన ఎక్స్(ట్విట్టర్) హ్యాండిల్‌లో ఇలా రాశారు, "ఇరాన్‌లోని కెర్మాన్ నగరంలో జరిగిన ఘోర బాంబు పేలుళ్ల పట్ల మేము చింతిస్తున్నాము. ఈ క్లిష్ట సమయంలో ఇరాన్ ప్రభుత్వం, ప్రజలతో మేము ఐక్యంగా ఉన్నాము. బాధితులు, గాయపడిన వారికి మా సానుభూతి." అంటూ విచారం వ్యక్తం చేశారు.

బాంబు పేలుళ్లలో ఇప్పటివరకు 103 మంది మృతి

ఇరాన్‌లోని కెర్మాన్‌లో ఖాసిం సులేమానీ సమాధి సమీపంలో బుధవారం రెండు బాంబు పేలుళ్లు జరిగాయని మీకు తెలిసిందే. ఈ పేలుళ్లలో ఇప్పటివరకు 103 మంది మరణించినట్లు నిర్ధారించారు. ఈ ఘటనలో 188 మంది గాయపడ్డారు. ఇరాన్ అధికారులు దీనిని ఉగ్రవాద దాడిగా పేర్కొన్నారు, అయితే తదుపరి వివరాలు

తెలియలేదు. ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. మొదటి పేలుడు సులేమానీ సమాధికి 700 మీటర్ల దూరంలో జరిగిందని, రెండవది 600 మీటర్ల దూరంలో జరిగిందని నివేదించింది. ఘటన జరిగిన సమయంలో సమాధి దగ్గర వందలాది మంది ఉన్నారని వార్తా సంస్థ తెలిపింది. అమెరికన్ వైమానిక దాడిలో సులేమానీ మరణించి నాలుగు సంవత్సరాలు అయిందని, దాడి జరిగినప్పుడు అతని నాల్గవ వర్ధంతి సందర్భంగా ప్రజలు గుమిగూడారనే సంగతి తెలిసిందే. ఈ పేలుడు తర్వాత ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పెరిగే ప్రమాదం ఉంది, ఎందుకంటే ఇది ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధంతో ముడిపడి ఉంది. ఈ దాడి వెనుక ఇజ్రాయెల్ హస్తం ఉందని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ ఆరోపించారు. ఇందుకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని కూడా ఇరాన్ హెచ్చరించింది. అయితే ఇప్పటి వరకు ఏ సంస్థ కూడా పేలుడుకు బాధ్యత వహించలేదు.

హాఫ్ రేటుకు అమ్మాలని.. రూ.కోటి విలువైన బూట్లు కాజేసిన కేటుగాళ్లు

బెంగళూరు జనం సాక్షి:

వేగంగా రూ.లక్షలు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు స్కెచ్ వేశారు. పక్కా ప్రణాళికతో రూ. కోటికి పైగా విలువ చేసే బూట్లను అపహరించారు. ఈ ఘటన బెంగళూరులో చోటు చేసుకొంది. పోలీసుల కథనం ప్రకారం.. డిసెంబరు 21న ప్రముఖ బూట్ల తయారీ సంస్థ 'నైకీ'కు ఆన్‌లైన్ ఫ్యాషన్ స్టోర్ 'మింత్రా' నుంచి భారీ ఆర్డర్ వచ్చింది. వీటిని డెలివరీ చేసే వాహనానికి లస్కర్ అనే వ్యక్తిని డ్రైవర్‌గా నియమించారు. 1,558 జతల బూట్లను ఆ ట్రక్కులో ఎక్కించి మింత్రా గోదాముకు పంపించారు. వీటి విలువ రూ. 1.10 కోట్లు. ఈ బూట్లను కాజేసేందుకు ఆ డ్రైవర్ మరికొందరితో కలిసి ప్రణాళిక రచించాడు. సాయంత్రం ఆరు గంటలకే మింత్రా గోదాముకు చేరుకోవాల్సిన ట్రక్కు ఎంతకీ రాకపోవడంతో సూపర్ వైజర్.. వెంటనే డ్రైవర్‌కు ఫోన్ చేశాడు. మరో 10 నిమిషాల్లో చేరుకుంటానని చెప్పిన డ్రైవర్.. ఆ తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో అనుమానించిన సూపర్‌వైజర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన అధికారులు జీపీఎస్ సాయంతో వాహనాన్ని గుర్తించారు. కానీ, అప్పటికే అందులో సరకు మాయమైంది. సమీపంలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. అస్సాంకు చెందిన షుబాన్ పాషా, మన్సార్ అలీ, షాహిదుల్ రెహ్మాన్‌లను నిందితులుగా గుర్తించి అరెస్టు చేశారు. ఖరీదైన బూట్లను సగం ధరకు విక్రయించి తక్కువ సమయంలో భారీగా సంపాదించేందుకే ఈ ప్లాన్ వేసినట్లు నిందితులు అంగీకరించారు. పరారీలో ఉన్న ట్రక్కు డ్రైవర్ కోసం గాలింపు చేపట్టారు.

అత్తారిల్లులా ఉందే మీకు జైలులో గ్యాంగ్ స్టర్ బర్త్ డే సెలబ్రేషన్స్

పంజాబ్ జనం సాక్షి

పంజాబ్‌లోని లూథియానా జిల్లా సెంట్రల్ జైల్లో పోలీసు అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో చెప్పేందుకుఈ ఒక్క వైరల్ వీడియో ఒకటి చాలు..

జైలులో ఉన్న గ్యాంగ్‌స్టర్ మణి రాణా పుట్టినరోజును ఖైదీలు మందు విందుతో చాలా గ్రాండ్ గా జరుపుకున్నారు. ఖైదీలు ప్లేట్లు పట్టుకుని పొడవాటి వరుసలో కూర్చున్నారు. అంతేకాకుండా దీన్నంతా ఫోన్ లో రికార్డు చేసి సోషల్ మీడియాలో వదిలారు. ఇదంగా 15 రోజుల క్రితం జరిగింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో... ఈ వీడియోను చూసిన నెటిజన్లు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. దీంతో అప్రమత్తమైన పోలీస్ శాఖ 15 మంది ఖైదీలపై కేసు నమోదు చేసింది. ఇలాంటి ఘటనలు మొదటిసారి కాదు. గతంలో కూడా చోటుచేసుకున్నాయి. గతంలో కూడా ఇదే తరహాలో జైలులో బర్త్‌డే పార్టీల వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో జైలు అధికారులపై పలు ఆరోపణలు వచ్చాయి. గతేడాది జూన్‌లో అమన్ కుమార్ అనే అండర్‌ట్రయిల్ తన స్నేహితుడి పుట్టినరోజును ఫిరోజ్‌పూర్ సెంట్రల్ జైలు లోపల నుండి ఫేస్‌బుక్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశాడు. ఈ వ్యవహారంపై అప్పట్లో చర్చనీయాంశంగా మారింది.

నూతనంగా ఎస్ఐ వంశీకృష్ణకు సత్కారం

-మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వీణవంక (జనంసాక్షి):వీణవంక మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ వంశీకృష్ణ ను వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ వంశీకృష్ణను ను శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు చదువు జైపాల్ రెడ్డి. శీలం నరసింహారెడ్డి. ఈదునూరి పైడి కుమార్. పెద్ది సంపత్ రెడ్డి. తోడేటి రంజిత్. ఎండి ఎజాజ్ పాషా.మేడగొని శ్రీనివాస్.చెల్పూరి లక్ష్మణ్, భాస్కర్ తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

గడపగడపకు సంక్షేమన్ని అందించాలి

బోయిన్‌పల్లి (జనంసాక్షి): పాలనను ప్రజలకు మరింతచేరువ చేయడంతో పాటు ప్రతి గడపకూ సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం విలాసాగర్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ హాజరయ్యారు. సీఎం సందేశాన్ని ఎంపీడీవో నల్ల రాజెందర్ రెడ్డి ప్రజలకు చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఏం పిపి మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి ప్రజా పాలన సదస్సులు నిర్వహించి అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారుపథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఆనివార్య కారణాల వలన ఈ రోజు దరఖాస్తు ఇవ్వలేని వారు ఈ నెల 6 వ లోగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచిందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జులపల్లి స్వప్నాంజలి, ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కోట్టపల్లి సుధాకర్, ఉప సర్పంచ్ బండారి రాములు, వ్యవసాయ అధికారిని ప్రణీత, పంచాయతీ కార్యదర్శి శేకర్,ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ శ్రీనివాస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు

వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయొచ్చు

మహిళలు, యువతులకు భయం వద్దు :కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి

జిల్లా షీ టీమ్ మొబైల్ నంబర్ 87126 70759 లేదా డయల్ 100 ను సంప్రదించాలని ప్రకటన

కరీంనగర్ బ్యూరో, జనవరి 04 (జనంసాక్షి)

జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలున్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ టీం, యాంటి ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు వేదింపులకు గురైనప్పుడు భయపడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటీజింగ్, ఫోక్సో, షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాలో అవగాహన కల్పించామన్నారు. జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ నెలలో షీ టీంకు 11 ఫిర్యాదులు అందాయని, వాటిలో 9 పెట్టి కేసులు, 3 కౌన్సిలింగ్,1 ఎఫ్ఐఆర్ నమోదు చేశామని అలాగే 65 హాట్ స్పాట్స్ ని విసిట్ చేస్తూ, 28 అవర్నెస్ ప్రోగ్రామ్స్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు, షాపింగ్ మాల్స్ ప్రైవేట్ సంస్థలయందు వివిధ పనులకు వెళ్లే మహిళలకు వేదింపులకు గురైనట్లయితే షీ టీం ను సంప్రదించినచో వారి వివరాల గోప్యంగా ఉంచబడతాయని అవగాహన కల్పించడం జరిగింది. అదేవిదంగా పురుషులకి మహిళల పట్ల సోదరీ భావం కలిగి ఉండాలని ఎవరైనా వేధింపులు చేస్తూ పట్టుబడినట్లైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించడం జరిగిందని ఉజ్వలాపార్క్, బస్టాండ్ ప్రాంతలలో షీ టీం సభ్యులు డ్యూటీ చేస్తూ మహిళలను వేదిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తుండగా నలుగురు (4) పోకిరిలను పట్టుకొని ఒక కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ చేయడం జరిగింది. మరల పట్టుబడినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, గుర్తుతెలియని వ్యక్తులు చేసే మెసేజ్

లకు స్పందించవద్దని సూచించారు. కరీంనగర్ షీ టీం ఆఫీస్ మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో కలదు. షీ టీం కి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ ఇంచార్జ్ గా ఉన్నారు. నేరుగా సంప్రదించలేని వారు 87126 70759, లేదా డయల్ 100కు, లేదా షీ టీం క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని కాలనీ ఏరియాలలో, స్కూల్ ఏరియాలలో, పబ్లిక్ ప్లేస్ లలో ఎవరైనా వేధింపులు గురి చేసినట్లయితే సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

కరీంనగర్ టిఎన్జీవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ అఫ్జలుద్దిన్ ఏకగ్రీవంగా ఎన్నిక

కరీంనగర్ బ్యూరో, జనవరి 04 (జనంసాక్షి) :

గత 17 సంవత్సరాలుగా టీఎన్జీవోల సంఘానికి విశిష్ట సేవలు అందించి ప్రస్తుతం కరీంనగర్ అర్బన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తు డిస్ట్రిక్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ అఫ్జలుద్దీన్ ని కరీంనగర్ టిఎన్జీవోల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమిస్తూ అదేవిధంగా టీఎన్జీవోల అర్బన్ కార్యదర్శిగా కొనసాగుతున్న అఫ్జలుద్దీన్ స్థానంలో డిస్ట్రిక్ పంచాయతీ ఆఫీసులో విధులు నిర్వర్తిస్తున్న వెలిచాల సుమంత్ రావు ని అర్బన్ కార్యదర్శిగా నియమిస్తూ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంలో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, జిల్లా కార్యవర్గం, తాలూకా కార్యవర్గం సభ్యులందరూ అఫ్జలుద్దీన్ ని సుమంత్ రావు ని శాలువాతో సత్కరించడం జరిగింది. వారి ఏకగ్రీవ నియామకానికి సహకరించినటువంటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు, జిల్లా కార్యవర్గం మొత్తానికి అదేవిధంగా తాలూకా అధ్యక్ష కార్యదర్శులు అందరికీ మొహమ్మద్ అఫ్జలుద్దీన్, సుమంత్ రావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ బ్యూరో, (జనంసాక్షి):ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా ప్రజలు అందిస్తున్న దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరుతెన్నులను, రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ప్రజలకు దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచారా అని ఆరా తీశారు. దరఖాస్తులు పూరించేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లు, దరఖాస్తుల స్వీకరిస్తున్న కౌంటర్ల వద్దకు వెళ్లి అధికారులు స్వీకరించిన అప్లికేషన్లను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారులకు తప్పనిసరిగా రసీదు అందించాలని, ప్రజలు సమర్పించే అన్ని దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులను వెంట దివెంట రోజువారీగా ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేయాలని , దరఖాస్తులను ఆయా మండలాల ఎంపిడిఓ కార్యాలయాలలో భద్రపరచాలని

కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివరాలను ఆన్ లైన్ లో కంప్యూటరీకరించే సమయంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు ఈ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. నిర్దేశిత గడువులోపు దరఖాస్తు వివరాల నమోదు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నోడల్ అధికారి తిరుమల ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి, తదితరులున్నారు.

త్రిపుర గవర్నర్‌ను మోహినికుంట నాయకులు

ముస్తాబాద్ జనవరి 4(జనంసాక్షి):

గవర్నర్‌ను కలిసిన మోహిని కుంట గ్రామస్తులు గ్రామము నుండి ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో భాగంగా త్రిపుర రాష్ట్రం చేరుకున్న బృందం, రాజధాని అగర్తలలో రాజ్ భవన్ లో గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డి గారి ఆతిథ్యం స్వీకరించారు. మన తెలంగాణలోని సూర్యాపేట కి చెందిన ఇంద్రసేనారెడ్డి గారు తెలంగాణ నుండి వచ్చిన మోహినికుంట బృందాన్ని ప్రేమగా పలకరించి వారి గ్రామ విశేషాలు, వారి యాత్రా విశేషాలను అడిగి తెలుసుకున్నారు. త్రిపుర పర్యటనలో ఏదైనా సహాయం కావాలంటే తెలియజేయాలని కోరారు. గవర్నర్ గారిని పుష్పగుచ్చం తో మోహినికుంట బృందం సత్కరించారు ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల గోపాలరావు. పోతుల సింగిల్ గా ఉండే వైస్ చైర్మన్ మేర్గు రాజేశం గౌడ్.శ్రీనివాస్.దేవయ్య. గ్రామ యువకులుపాల్గొన్నారు

ఎమ్మెల్యే 'మక్కాన్'కు అభినందన..ఆశీర్వాద సభ

గోదావరిఖని, జనవరి 4, (జనంసాక్షి) :

ఇంటర్-డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఐపిఎఫ్) గోదావరిఖని ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు అభినందన ఆశీర్వాద సభ నిర్వహించారు.గురువారం స్థానిక మార్కండేయకాలనీ లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొందిన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు అభినందన ఆశీర్వాద సభను ఏర్పాటు చేశారు.ఐపిఎఫ్ ప్రెసిడెంట్, పాస్టర్ యం.ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంను మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా అభివృద్ధి చేస్తానన్నారు.అదేవిధంగా క్రైస్తవులకు కావలసిన నూతన బరియల్ గ్రౌండ్, క్రైస్తవ భవన్, పాస్టర్ల గౌరవం వేతనం,క్రైవుల సమస్యల విషయమై ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలియజేసారు. అనంతరం ఎమ్మెల్యేను ఐపిఎఫ్ కమిటీ సభ్యులు పూలమాలవేసి బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని-ప్రకాష్, ఐపిఎఫ్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ జి.థామస్, వైస్ ప్రెసిడెంట్, పాస్టర్ కే.లాజరస్, జాయింట్ సెక్రెటరీ, పాస్టర్ పి.ఇశ్రాయేలు, ట్రెజరర్, పాస్టర్ యం. మహిపాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాస్టర్లు నెల్సన్, గాబ్రియేల్, సమూయేల్, అభిషేక్ పాల్, జాన్ వెస్లీ, నియోజకవర్గంలో ఉన్న పాస్టర్లు పాల్గొన్నారు.

నైపుణ్యంతో అద్భుతాలు సృష్టించొచ్చు

అంధులను ఆదర్శంగా తీసుకున్న అద్భుతమైన విజయాలను సాధించవచ్చు: కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, జనవరి 04 (జనంసాక్షి) :

పంచేంద్రియాలలో ప్రధానమైన కంటిచూపు లేకపోయిన అనుకున్న లక్ష్యాలను చేరుకొగలిగే అంధులను 10శాతం ఆదర్శంగా తీసుకున్న అసాధ్యం అనుకునే గొప్పగొప్ప విజయాలను సొంతం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం రోజు లూయిస్ బ్రెయిలీ 215 వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల లతో నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, అంధత్వం కొంత లోటు కల్పించిన, జ్ఞాన నేత్ర రూపంలో అంధులు ప్రపంచాన్ని చూడగలిగే శక్తితో అర్థవంతమైన జీవితాన్ని గడుపుతారని పేర్కొన్నారు. అంధత్వం అనె వైకల్యం కారణంగా ఎవరు నిరుత్సాహ పడకూడదని, కేవలం 48 సంవత్సరాల జీవన గమనంలో అంధుల కొరకు లూయిస్ బ్రెయిలీ లిపిని సృష్టించారని దీని ఆధారంగానే రాయడం, చదవడం తో పాటు బ్రెయిలీ లిపి తో కంప్యూటర్ లపై కూడా పనులు చేసుకోగలమని అన్నారు. వైకల్యంతో సంబంధం లేకుండా ప్రతి మనిషిలో ఏదో ఒక నైపుణ్యం దాగుంటుందని దానిని గుర్తించి సరిగా వినియోగించుకుంటూ కష్టపడి అద్భుతమైన విజయాలు సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి పాఠశాలలో లఘు నాటికలు ప్రదర్శించి, పాటలు పాడిన విద్యార్థులను ఆప్యాయంగా పలకరించడంతో పాటు, క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు కీబోర్డు ప్లే ఉచిత శిక్షణ ఇస్తున్న రాజ్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సరస్వతి, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవ రెడ్డి, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ ప్రెసిడెంట్ సురేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, చైర్మన్ సింగరాజు, సూపరింటెండ్ శ్రీనివాస్, చైల్డ్ లైన్ కోర్డినేటర్ సంపత్, సఖీ నిర్వహకురాలు రజిని, మహిళా హబ్ కోఆర్డినేటర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

పచ్చునూర్ హైస్కూల్ లో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

కరీంనగర్ జనవరి 04 (జనంసాక్షి) :

బుదవారం రోజు జీపఉపా పచ్చునూర్ స్కూల్ లో సావిత్రీ బాయి పూలే 193 జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా టీపిటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి టీపీటీఎఫ్ పక్షాన మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సావిత్రీ బాయి పూలే ఒక సామాజిక విప్లవ కారిణి అని, ఆధునిక భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు గా రచయిత గా, నిమ్న వర్గాల అభయున్నతికి కృషి చేసిన గొప్ప మహిళా అని దేశమంతా ఈమే పుట్టిన రోజు ను జయంతి పండుగ గా జరుపుకుంటారని వారు తెలిపారు. ఈమే నిరంతరం బడుగు వర్గాల మేలు కొరకు కృషి చేసిన మహనీయులు అని వారి జీవితాన్ని అందరు ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్ర.ఉ. ఎన్. మధుకర్, ఎ. సుజాత, వి. కాత్యాయని, ఎన్. దేవ లక్ష్మి, పోరెడ్డి దామోదర్ రెడ్డి, ల్లిలి సరోజన, కె. రవీందర్, టీ విజయ కుమారి, ఎ. రామచంద్రం, డి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్ వెంకట లక్ష్మీ, లక్ష్మి నారాయణ, సత్యం, ఆంజనేయులుపాల్గొన్నారు.

'ఖని'లో చదువులతల్లి సావిత్రిబాయిపూలే జయంతి

గోదావరిఖని(జనంసాక్షి) :స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే 139వ జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మొలుగురి నితిలేష్, రామగుండం కార్పొరేషన్ కార్యదర్శి ఎల్కపెల్లి సురేష్ అధ్యక్షత వహించగా.. ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సౌజన్య, ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే సేవలను కొనియాడారు. .స్త్రీల విద్యావ్యాప్తికి కృషి చేసిందని,మొత్తం 52 పాఠశాలలను ప్రారంభించి మహిళల విద్యాభివృద్ధికి పాటు పడ్డదని ఆయన అన్నారు.మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది ఏకైక మహిళ సావిత్రిబాయిపూలే అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బొజ్జపెల్లి రేవంత్, చీర్ల మల్లేష్, సంజయ్, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్

వీణవంక (జనంసాక్షి):అర్హులైన నిరుపేదలందరికీ ప్రజా పాలన పథకం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందినప్పుడే రాష్ట్రం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ అన్నారు గురువారం మండలంలోని మల్లారెడ్డిపల్లి. నరసింహులపల్లి గ్రామలలో అభయహస్తం 6 గ్యారంటీ పథకాలు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల నుంచి దరఖాస్తులు పరిశీలించి ప్రజా పాలన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కోరుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ10 లక్షల వైద్య సాయం తెలంగాణ ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని చెప్పారు. మిగిలిన గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని అందుకు గ్రామస్తులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ఆరు గ్యారంటీల ప్రజా పాలన మహాలక్ష్మీ, రైతుభరోసా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇళ్లు మరియు

చేయూత పథకాల కోసం అర్హులైన వారినుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రజా పాలన కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా కృషి చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి పల్లి సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి తోపాటు అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు జగన్ పరామర్శ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం, కేసీఆర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కాగా, ఇటీవలే కేసీఆర్ తన ఫామ్‌హౌజ్ లో జారిపడడంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో ఆయనకు వైద్యులు హిప్ రీప్లేస్మెంట్ సర్జరీ చేశారు. అనంతరం కొద్ది రోజుల చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ను పరామర్శించిన అనంతరం సీఎం జగన్ లోటస్ పాండ్‌కు వెళ్ళారు. దాదాపు రెండేళ్ల తర్వాత జగన్, లోటస్ పాండ్ లో నివాసానికి వెళ్లనున్నారు.

లక్షద్వీప్ అందాలు అద్భుతం

నేను మరింత కష్టపడి ఎలా పనిచేయాలో ఈ వాతావరణం నాకు నేర్పింది. సాహసాలు చేయాలనుకునేవారు.. మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోండి" అని మోదీ రాసుకొచ్చారు.లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోదీ తెలుపుతూ ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు. పగడపు దీవులు, చేపల ఫొటోలను పంచుకున్నారు. 'ఇది ఎంతో అద్భుతమైన అనుభవం' అని పేర్కొన్నారు. స్నార్కెలింగ్ అనేది సముద్రంలో చేసే ఓ తరహా డైవింగ్ లాంటిది. స్నార్కెల్ అనే ట్యూబ్, డైవింగ్ మాస్క్‌ను ముఖానికి ధరించి సముద్రం లోపల ఈత కొడతారు. ఈ స్నార్కెలింగ్‌తో సముద్ర గర్భంలో పర్యావరణాన్ని, జీవరాశులను అన్వేషించొచ్చు.

భారత్ జోడో న్యాయ యాత్ర

- రాహుల్ పాదయాత్ర పేరులో స్వల్ప మార్పు

న్యూఢిల్లీ,(జనంసాక్షి): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేయబోయే భారత్ న్యాయ యాత్ర పేరులో స్వల్ప మార్పు జరిగింది. ఈ పాదయాత్రను భారత్ జోడో న్యాయ యాత్రగా మార్చారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ గురువారం వెల్లడించారుఅక్కడక్కడా పాదయాత్ర ఉంటుందని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. జనవరి 14న ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ లో మొదలై 66 రోజులు పాటి సాగి గుజరాత్ లోని మహాత్మా గాంధీ పుట్టిన ఊరైన పోరుబందర్ వద్ద మార్చి 30న ముగుస్తుంది. 66 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాల మీదుగా దాదాపు 6,713 కిలోమీటర్ల పాటు యాత్ర కొనసాగనుంది. దాదాపు 100 లోక్‌సభ స్థానాల్లో చేపట్టే ఈ యాత్రలో అన్ని వర్గాల వారితో రాహుల్ గాంధీ మాట్లాడతారు. మణిపూర్‌లోని 4 జిల్లాలు, 2 లోక్‌సభ, 11 అసెంబ్లీలను కవర్ చేస్తుంది.నాగాలాండ్‌లో 257 కిలోమీటర్లు, 5 జిల్లాలు 2 రోజుల్లో కవర్ చేస్తారు. అస్సాంలో 833 కిలోమీటర్లు, 17 జిల్లాల్లో 8 రోజుల పాటు సాగుతుంది. పశ్చిమ బెంగాల్‌లో 7 జిల్లాలను కవర్ చేస్తూ 5 రోజుల్లో 523 కి.మీ. పూర్తి చేస్తారు. జార్ఖండ్‌లో 8 రోజుల్లో 13 జిల్లాల్లో 804 కి.మీ., ఒడిశాలో 4 జిల్లాల్లో 4 రోజుల్లో 341 కి.మీ., బీహార్‌లో 7 జిల్లాల్లో 4 రోజుల్లో 425 కి.మీ., యూపీలోని 10 జిల్లాల్లో 11 రోజుల్లో గరిష్టంగా 1074 కి.మీ.,ఛత్తీస్‌గఢ్‌లో 7 జిల్లాల్లో 5 రోజుల్లో 436 కి.మీ.,గు÷ఎజరాత్‌లో 7 జిల్లాల్లో 5 రోజుల్లో 445 కి.మీ.,రాజస్థాన్‌లో 2 జిల్లాల్లో ఒకేరోజు 128 కి.మీ., మహారాష్ట్రలో 7 జిల్లాల్లో 5 రోజుల్లో 480 కి.మీ.యాత్రను చేపడతారు.

నిరుపేదలందరికీ 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ముస్తాబాద్ (జనంసాక్షి):నిరుపేదలందరికీ ప్రజా పాలన పథకం ద్వారా ప్రభు త్వ సంక్షేమ పథకాలు అందినప్పుడే రాష్ట్రం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని హుజురాబాద్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు గురువారం మండలంలోని ముస్తాబాద్ పోతుగల్ గ్రామలలో అభయ హస్తం 6 గ్యారంటీ పథకాలు కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల నుంచి దరఖాస్తులు పరిశీలించి ప్రజా పాలన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన కోరుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకు న్నారని అన్నారు. మాట ఇచ్చినట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారికి రాజీవ్ ఆరోగ

ఆట

చివరిది పట్టేశారు

రెండో టెస్టులో టీమ్‌ఇండియా విజయం ● 1-1తో సిరీస్ సమం



కేప్‌టౌన్: దక్షిణాఫ్రికా పర్యటనను టీమ్‌ఇండియా ఘన విజయంతో ముగించింది. సఫారీలతో జరిగిన రెండో టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో రెండు టెస్టుల సిరీస్‌ను రోహిత్ సేన 1-1 తేడాతో సమం చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టు 55 పరుగులకు ఆలౌట్ కాగా.. టీమ్‌ఇండియా 153 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికాను టీమ్‌ఇండియా 176 పరుగులకు కట్టడి చేసింది. అనంతరం 79 పరుగుల లక్ష్యాన్ని భారత్ 12 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. యశస్వి జైస్వాల్ (28; 23 బంతుల్లో 6 ఫోర్లు) క్రీజులో ఉన్నంతసేపు బౌండరీలతో అలరించాడు. రోహిత్ శర్మ (17నాటౌట్; 22 బంతుల్లో 2 ఫోర్లు) కూడా దూకుడుగా ఆడాడు. విరాట్ కోహ్లీ (12), శుభ్‌మన్ గిల్ (10), శ్రేయస్ అయ్యర్ (4నాటౌట్) పరుగులు చేశారు. సౌతాఫ్రికా బౌలర్లలో రబాడ, నంద్రీ బర్గర్, మార్కో జాన్సన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి టెస్టు కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలుకుదామనుకున్న డీన్ ఎల్గర్‌కు నిరాశే ఎదురైంది. బ్యాటింగ్‌లోనూ అతడు విఫలమయ్యాడు. ఎల్గర్ చివరి టెస్టు సందర్భంగా అతడికి భారత ఆటగాళ్లు అభినందనలు తెలిపారు. అంతకుముందు ఓవర్‌నైట్ 62/3 స్కోరుతో రెండో రోజు ఆట ఇన్నింగ్స్‌ను కొనసాగించిన దక్షిణాఫ్రికా మరో 114 పరుగులు జోడించి మిగతా ఏడు వికెట్లు కోల్పోయింది. 36 పరుగుల వ్యక్తిగత స్కోరుతో రెండో రోజు ఆటను కొనసాగించిన మార్‌క్రమ్ (106; 103 బంతుల్లో 17 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా (6/61) విజృంభణతో ఆతిథ్య జట్టు మొదటి 10 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయింది. ఓ వైపు మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించకున్నా మార్‌క్రమ్ మాత్రం ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. ముకేశ్ కుమార్ 2, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఒక్కో వికెట్ పడగొట్టారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికాను మహ్మద్ సిరాజ్ (6/15) బెంబేలెత్తించాడు. నిప్పులు చెరిగే బంతులు సంధించి ఆతిథ్య జట్టుకు పట్టపగలే చుక్కలు చూపించాడు. అతడి ధాటికి దక్షిణాఫ్రికా తొలి సెషన్‌లోనే 23.2 ఓవర్లలో 55 పరుగులకే కుప్పకూలింది. 1991లో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన తర్వాత టెస్టుల్లో దక్షిణాఫ్రికాకు అత్యల్ప స్కోరు ఇదే. ఆతిథ్య జట్టులో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు డేవిడ్ బెడింగ్‌హామ్ (12), వెరినే (15) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. ముకేశ్, బుమ్రా రెండేసి వికెట్లు పడగొట్టారు. ఓపెనర్ రోహిత్ శర్మ (39; 50 బంతుల్లో), వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ (36; 55 బంతుల్లో 5 ఫోర్లు), విరాట్ కోహ్లీ (46; 59 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) నిలకడగా ఆడటంతో తొలి ఇన్నింగ్స్‌లో మెరుగైన స్కోరు చేసేలా కనిపించింది. కానీ, ఒకే స్కోరు వద్ద చివరి ఆరు వికెట్లు కోల్పోయి ఆలౌటైంది. మొదటి రోజు టీ విరామ సమయానికి 111/4 స్కోరుతో నిలిచిన టీమ్‌ఇండియా.. 11 బంతుల వ్యవధిలో ఆరు వికెట్లను చేజార్చుకుంది. టీమిండియాలో యశస్వి జైస్వాల్ (0), శ్రేయస్ అయ్యర్ (0), రవీంద్ర జడేజా (0) పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. కేఎల్ రాహుల్ (8) కూడా నిరాశపరిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబాడ, ఎంగిడి, నంద్రీ బర్గర్‌లకు మూడేసి వికెట్లు దక్కాయి.

శ్రీలంక టెస్టు జట్టు కెప్టెన్‌గా ధనంజయ డిసిల్వా

శ్రీలంక టెస్టు జట్టు కొత్త కెప్టెన్‌గా ధనంజయ డిసిల్వాను నియమిస్తూ ఆ దేశ సెలక్షన్ కమిటీ నిర్ణయించింది. అలాగే వన్డేలకు కుశాల్ మెండిస్, టీ20లకు వనిందు హసరంగకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. వన్డే ప్రపంచ కప్‌లో ఘోర ప్రదర్శన తర్వాత జట్టులో సమూల మార్పులు చేసేందుకు సెలక్షన్ కమిటీ రంగం సిద్ధం చేసింది. తొలుత మూడు ఫార్మాట్లకు ఒకే కెప్టెన్‌ను నియమించాలని భావించినా.. ఒత్తిడి పెరిగే అవకాశం ఉండటంతో ముగ్గురు సారథుల నిర్ణయానికి మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

క్రికెట్‌లో కొత్త నిబంధనలు

- తీసుకొచ్చిన ఐసీసీ..
- కంకషన్ నిబంధనలో స్వల్ప మార్పు..
- నో బాల్ రూల్.. టైమ్ లిమిట్

ఎప్పటికప్పుడు క్రికెట్ ఆటను ఆకర్షణీయంగా మార్చేందుకు ఐసీసీ నిరంతరం రూల్స్‌ని సమీక్షిస్తుంది. బ్యాటింగ్, బౌలింగ్ జట్లకు సమాన అవకాశాలు ఉండేలా అవసరమైనప్పుడు రూల్స్‌ను మారుస్తుంది. ఇప్పుడు మరోసారి అలాంటి రూల్‌ను తీసుకొచ్చింది. ఇప్పటికే అమల్లోకి వచ్చినట్లు చెబుతున్న ఆ రూల్ ప్రకారం.. ఫీల్డింగ్ జట్టు స్టంపింగ్ కోసం అప్పీలు చేసినప్పుడు స్టంప్ ఔట్ కోసం మాత్రమే చెక్ చేస్తారు. గతంలో స్టంపౌట్ కోసం ఫీల్డ్ అంపైర్ థర్డ్ అంపైర్‌కు రిఫర్ చేసినప్పుడు స్టంపింగ్‌తోపాటు క్యాచ్‌నూ చెక్ చేసి ఫలితం ఇచ్చేవారు. ఇలా చేయడం వల్ల డీఆర్ఎస్‌ను తీసుకోకుండా ఫీల్డింగ్ జట్టు లబ్ధి పొందుతుందనే విమర్శలు వచ్చాయి. అందుకే ఐసీసీ ఇప్పుడు కొత్త నిబంధనను తీసుకొచ్చింది. ఒకవేళ క్యాచ్ మీద ఏదైనా అనుమానం ఉంటే డీఆర్ఎస్ తీసుకోవాల్సి ఉంటుంది. కంకషన్ నిబంధనలో చిన్న మార్పులను ఐసీసీ చేసింది. ఇప్పటి వరకు ఏ ఆటగాడి స్థానంలోనైనా కంకషన్ ప్లేయర్ వస్తే నేరుగా బౌలింగ్ లేదా బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. కానీ, ఇక నుంచి కంకషన్‌కు గురైన ఆటగాడు ఆ మ్యాచ్‌లో బౌలింగ్ నుంచి నిషేధానికి గురైతే సబ్‌స్టిట్యూట్‌గా వచ్చే వ్యక్తికి బౌలింగ్ చేసే అవకాశం ఉండదు.

ఇప్పుడు స్పందిచరే?

'సేన' మీడియాపై సునీల్ గావస్కర్ అసహనం..

కేప్ టౌన్‌లో తొలి రోజే 23 వికెట్లు పడటంపై 'సేన'(దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్) మీడియా తీరును దుయ్యబట్టిన భారత క్రికెట్ దిగ్గజం. ఆసీస్ తరఫున అత్యుత్తమ ఆటగాళ్ల జాబితాలో కమిన్స్‌ను చేర్చాడు ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్. దక్షిణాఫ్రికాతో రెండో టెస్టు మొదటి రోజు 23 వికెట్లు పడ్డాయి. కానీ, సేన మీడియా మాత్రం పెద్దగా హైలైట్ చేయలేదు. అదే భారత్‌లో టర్నింగ్ పిచ్‌ల వల్ల వికెట్లను కోల్పోతే మాత్రం అక్కసు వెళ్లగక్కేలా కథనాలు వండివారుస్తాయని సునీల్ గావస్కర్ వ్యాఖ్యానించాడు. "పేస్ పిచ్‌లపై ఆడితేనే ఉత్తమ బ్యాటర్‌గా అభివర్ణిస్తుంటారు. కానీ, స్పిన్‌కు అనుకూలంగా ఉండే టర్నింగ్ పిచ్‌పైనా మంచి ప్రదర్శన చేస్తేనే టెస్టు క్రికెట్‌లో రాణించినట్లవుతుంది. మన మీడియా కూడా ఇలాంటి వాటిపై స్పందించాలి. కానీ, కొన్ని దేశాల మీడియా మాత్రం వాటిని పట్టించుకోవడం లేదు" అని సన్నీ వ్యాఖ్యానించాడు.

ఆసీస్ అత్యుత్తమ ఆటగాళ్లలో కమిన్స్

పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడో టెస్టులో ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అంతకుముందు జరిగిన టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఈ ఫీట్‌ను సాధించడం గమనార్హం. ఈ క్రమంలో కమిన్స్‌పై ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ ప్రశంసలు కురిపించాడు. ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ తర్వాత ఆ జట్టు అత్యుత్తమ ఆటగాడు ప్యాట్ కమిన్స్ అని వాన్ తెలిపాడు. "డెన్నిస్ లిల్లీ గేమ్‌ను చూశా. ఇతర క్రికెటర్ల ఆటను కూడా చూశా. కానీ, వారందరితో పోలిస్తే ప్యాట్ కమిన్స్ బెటర్. కనీసం ఏడేళ్లు క్రికెట్ ఆడాలి. ఇలాగే కొనసాగితే సర్ బ్రాడ్‌మన్ తర్వాత కమిన్స్ అత్యుత్తమ ఆటగాడిగా నిలుస్తాడు. అతడి బౌలింగ్, నాయకత్వం ఉన్నత స్థాయిలో ఉన్నాయి" అని మైకెల్ వాన్ వ్యాఖ్యానించాడు.

రమణతో రాజీ..

గుంటూరు కారంలో మీనాక్షి లుక్ విడుదల

'గుంటూరు కారం'లో ఇద్దరు హీరోయిన్లు ఉన్నారు. అయితే... ఇప్పటి వరకు శ్రీలీల మాత్రమే హైలైట్ అవుతూ వచ్చారు. 'కుర్చీ మడతపెట్టి...' పాట గానీ, అంతకు ముందు వచ్చిన 'ఓ మై బేబీ'లో గానీ సూపర్ స్టార్ మహేష్ బాబుతో పాటు ఆమె స్టెప్పులు వేశారు. సినిమాలో శ్రీ లీలతో పాటు మరొక హీరోయిన్ కూడా ఉన్నారు. ఇవాళ ఆమె లుక్ విడుదల చేశారు. గుంటూరు కారం' సినిమాలో మహేష్ బాబు సరసన మరొక కథానాయికగా మీనాక్షి చౌదరి నటించారు. ఇవాళ ఆమె ఫస్ట్ లుక్ విడుదల చేశారు. రాజీ పాత్రలో ఆమె నటిస్తున్నట్లు తెలిపారు. రమణ పాత్రలో మహేష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. రమణతో రాజీ అంటూ లుక్ విడుదల చేశారు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, శ్రీలీలా ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం గుంటూరు కారం టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన 'కుర్చీ మడతపెట్టి..' పాట పర్‌ఫెక్ట్ మాస్ నంబర్‌గా ఆకట్టుకుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మీనాక్షి చౌదరి లంగావోణీలో ఉండగా.. మహేష్ భుజంపై చేతులు వేసి క్యూట్ లుక్‌లో కనిపిస్తుంది.

పవర్‌ఫుల్ లేడీగా ప్రగ్యాజైస్వాల్

యువ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రస్తుతం సాగర్ కె చంద్ర దర్శకత్వంలో ఓ యాక్షన్ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రాన్ని రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మాతలుగా, తమ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ మీద నిర్మిస్తున్నారు. నిన్న చిత్ర కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర నిర్వాహకులు ఈ సినిమా నుండి అతని లుక్ ను విడుదల చేశారు. అలాగే ఈ చిత్రానికి 'టైసన్ నాయుడు' ÷బానీనిఔజీతిటబీ అనే టైటిల్ కూడా పెట్టినట్టుగా అధికారికంగా చెప్పారు. ఇందులో బెల్లంకొండ శ్రీనివాస్‌ను పాత్ర బాక్సింగ్ ఎక్స్ పర్ట్, లెజెండ్ మైక్ టైసన్ అభిమానిగా పరిచయం చేసే గ్లింప్స్ ఆసక్తికరంగా వుంది. బెల్లంకొండ ఈ సినిమాలో ఒక పోలీసాఫీసరుగా నటిస్తున్నారు. అతనికి మైక్ టైసన్ అంటే ఇష్టం కాబట్టి, టైసన్ నాయుడు అని పేరు పెట్టుకున్నట్టుగా విడుదల చేసిన ప్రచార చిత్రం చూస్తే అర్థం అవుతోంది. అయితే ఈ సినిమాలో బెల్లంకొండ ఢీ కొట్టబోయేది ఒక పవర్ ఫుల్ లేడీని అని సమాచారం. దర్శకుడు సాగర్ చంద్ర ఈ సినిమాలో లేడీ విలన్ అయితే బాగుటుంది అని చాలామందిని అనుకొని, చివరికి ఆ నటిని పెట్టుకున్నట్టుగా ఒక సమాచారం. ఇంతకీ ఆమె ఎవరో అనుకుంటున్నారా, ఆమె మరెవరో కాదు ప్రగ్యా జైస్వాల్ అని తెలిసింది. ఇంతకు ముందు క్రిష్ జాగర్లమూడి సినిమా 'కంచె' సినిమాతో తెలుగు తెరకి పరిచయం అయ్యారు. ఆ తరువాత మరికొన్ని తెలుగు సినిమాలలో నటించారు, అందులో బెల్లంకొండ శ్రీనివాస్ నటించిన 'జయ జానకి నాయకా' సినిమాలో కూడా నటించారు. ఆమధ్య విడుదలైన బాలకృష్ణ సినిమా 'అఖండ' లో కథానాయకురాలిగా నటించారు ప్రగ్యా జైస్వాల్. ఆమె తనకి నచ్చిన పాత్రలనే చేస్తూ కొన్ని సినిమాలు మాత్రమే ఒప్పుకుంటున్నారు. ఇప్పుడు ఈ 'టైసన్ నాయుడు' లో ఆమె విలన్ పాత్ర చేస్తున్నట్టుగా తెలిసింది. ఈమె కన్నా ముందు చాలామందిని అనుకున్నా, కొత్తగా ఉండాలని చెప్పి ప్రగ్యా జైస్వాల్ ని ఇందులో తీసుకున్నట్టుగా తెలిసింది. ఈ సినిమా షూటింగ్ కూడా జరుగుతోంది.

ఈగిల్ వాయిదా ?

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం ఈగల్ సంక్రాంతి బరినుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ మూవీలో అనుపమపరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. కావ్య థాపర్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. సంక్రాతి కానుకగా ఈ సినిమాను జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ఈ సినిమాకు సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్‌ల కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈగల్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈగల్ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఇక ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఒక్క కట్ కూడా చెప్పకపోవడం విశేషం. అయితే ఈ సినిమా వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ విషయమే సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇప్పటికే సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద మహేష్ బాబు 'గుంటూరు కారం', వెంకటేష్ 'సైంధవ్' సినిమాలు థియేటర్‌లు బుక్ చేసుకోగా.. ఉన్న కొన్ని థియేటర్‌లను 'హనుమాన్' దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఈగల్ విడుదల అవ్వడం ఆ మూవీకి పెద్ద మైనస్ అవుతుందని.. దీనిని వాయిదా వేసుకోవడమే బెటర్ అని నిర్ణయించినట్లు చెపుతున్నారు.

జనంసాక్షి సినిమా

పవర్‌ఫుల్ పోలీసాఫీసర్

స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'సత్యభామ'. ఇందులో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్కా సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్‌ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుందీ సినిమా. ఈ సినిమాకు సంబంధించిన భారీ షెడ్యూల్‌ను కంప్లీట్ చేసినట్లుగా మేకర్స్ తెలిపారు. 35 రోజుల పాటు సాగిన ఈ షెడ్యూల్‌తో సినిమా చిత్రీకరణ 90శాతం పూర్తయ్యింది.

కూతురు పెళ్ళిలో మాజీ భార్యకు అమీర్ ముద్దులు

బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ కూతురు ఐరా ఖాన్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ప్రియుడు, ఫిట్‌నెస్ ట్రైనర్ నుపుర్ శిఖరేను ఐరా వివాహం చేసుకున్నారు. బంధువులు, స్నేహితుల సమక్షంలో ఐరా, నుపుర్ రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. ముంబైలోని ఓ హోటల్‌లో ఈ వేడుక ఘనంగా జరిగింది. వివాహం అనంతరం అదే హోటల్‌లో రిసెప్షన్ జరిగింది. ఇక ఈ వివాహ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వివాహానికి ఆమిర్ ఖాన్ మాజీ భార్య కిరణ్‌రావు హాజరయ్యారు. వధూవరులతో కలిసి ఫొటోలకు పోజిచ్చారు. అయితే వివాహం అనంతరం కిరణ్ రావును పలకరించిన అమీర్ ఖాన్.. కిరణ్‌ను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని చెంపపై ముద్దిచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
05 జనవరి 2024

కబ్జారాయుళ్లకు అడ్డుకట్ట!

- దర్యాప్తు జరిగితేనే సూత్రధారులకు శిక్ష!!
- కబ్జారాయుళ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ఖమ్మం ప్రజలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్పెషల్ కరస్పాండెంట్ (కూరాకుల గోపి) :

ఖమ్మం నగరంలో కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి. కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములకు రక్షణగా నిలవాల్సిన నాటి ప్రభుత్వ బాధ్యులే స్వయంగా కాలనాగు పడకతో కబ్జాకు గురి చేయడం ఉమ్మడి జిల్లా వాసులను విస్మయానికి గురిచేసింది. వారు ప్రభుత్వ భూములను కబ్జా చేసిన తీరు చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఖమ్మంలో ముఖ్య నేతగా ఉన్న నాటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు అత్యంత ఆప్తులుగా ఉన్న కార్పొరేటర్లు, పార్టీ పదవులు పొందిన వారి భర్తలు ఈ గలీజు పనుల్లో పాలుపంచుకోవడం ఆ పార్టీకి మాయని మచ్చలా మిగిలింది. మరోసారి వారికి అధికారం వచ్చినట్లయితే ఖమ్మంలో ప్రభుత్వ భూములు ఒకప్పుడు ఉండేవి అనే విధంగా కబ్జాలకు పాల్పడేవారని నగరవాసులు చర్చించుకుంటున్నారు.

దర్యాప్తు మాటేమిటి?

ఖమ్మం నగరంలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు గురైన విషయం ఇటీవల బయటకు వచ్చింది. ఎన్నికల ప్రచార సమయంలో ఈ కబ్జాలపై దర్యాప్తు చేస్తామని మాటిచ్చిన నేటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ వారసత్వ సంపదగా వస్తున్న భూములను ప్రజా అవసరాలకే వినియోగించాలి కానీ సొంత భూముల్లా రిజిస్ట్రేషన్ చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం క్షమించరాని నేరం. ఈ జాబితాలో ముందు వరుసలో బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఉన్నాడు. తన భార్య శ్రీవిద్య చౌదరి పేరిట లేని ఇంటి నెంబర్లను వేసి క్రమబద్ధీకరించుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కబ్జాల ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ అక్రమ భూకబ్జాలపై ప్రభుత్వం దృష్టి సారించి దర్యాప్తు చేయించాల్సిన అవసరం ఉంది.

అక్రమానికి అండ నాటి ఆ ముగ్గురు అధికారులే..

ఖమ్మంలో కోట రూపాయల విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణలకు నాడు పనిచేసిన ఆ ముగ్గురు అధికారులు అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అర్బన్ తహసిల్దార్ గా పనిచేసిన శైలజ, ఆర్డీవో గా పని చేసిన రవీంద్రనాథ్, అడిషనల్ కలెక్టర్ గా పని చేసిన మధుసూదన్ అక్రమార్కులకు బాసటగా నిలిచినట్లు ప్రచారం జరుగుతుంది. వీరి ఆధ్వర్యంలోని 58, 59 జీవోల్లో ఎలాంటి దర్యాప్తు లేకుండానే అధికార పార్టీ నాయకులకు క్రమబద్ధీకరించినట్లు తెలుస్తోంది. ఈ గలీజ్ వ్యవహారంలో వారు కూడా లక్షల్లో ముడుపులు తీసుకున్నట్లు వినికిడి. ముఖ్యంగా అర్బన్ తహసిల్దార్ గా పనిచేసిన శైలజ ఒక కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడానికి నగరవాసులను నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పించుకునేది. సామాన్యులకు ఎప్పుడూ అందుబాటులో ఉండే అధికారి కాదు. నిత్యం నాటి మంత్రి, ఆయన అనుచరుల సేవలో తరించేది. ఆమె సమీప బంధువైన ఎర్ర పార్టీ నాయకుడు చేసే భూ సెటిల్మెంట్లకు ఈమె ప్రోత్సాహం ఉందనేది కాదనలేని సత్యం. ఈ రకంగా లక్షల్లోనే సంపాదించినట్లు తెలుస్తోంది.

సిట్ ఏర్పాటు చేస్తేనే తిక్క కుదురుతుంది..

అక్రమ భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలంటే మొదటగా వారు ఎంత భూమి, ఈ విధంగా అక్రమంగా క్రమబద్ధీకరించుకున్నారు పూర్తిస్థాయిలో బయటికి రావాల్సి ఉంది. అందుకోసం ఏసీపీ స్థాయి అధికారితో రెవెన్యూ అధికారుల భాగస్వామ్యంతో ఒక సిట్ ఏర్పాటు చేయాలి. వీరుపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా దర్యాప్తు కొనసాగిస్తే ఇంకా మరిన్ని కబ్జాలు బయటపడే అవకాశం ఉంది. అలా కాకుండా కేవలం అధికారులను సస్పెండ్ చేస్తే, మరల ఆరు నెలల్లో తిరిగి ఉద్యోగ విధుల్లో చేరి మరల అక్రమార్కులతో కలిసి ఇదేవిధంగా ప్రభుత్వ భూములను కాజేసే అవకాశం ఉంది. ఇలాంటివారిపై తీసుకొని చర్యలు మరోసారి అక్రమార్కులకు అండగా ఉండకుండా ఉండే విధంగా ఉండాలి.



కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, జనవరి 4 (జనంసాక్షి) : కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకల కేసును సీబీఐకి అప్పగించకుండా సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. 2023 అక్టోబర్ 21న కాళేశ్వరంకు చెందిన మేడిగడ్డ ప్రాజెక్టు ఏడవ బ్లాక్‌లోని 19-21 పిల్లర్స్ కుంగిపోయాయని, అదే సమయంలో అన్నారం ప్రాజెక్టు ముందుభాగంలో కూడా బుంగపడి నీరు బయటకు వచ్చిందని తెలిపారు. ఈ రెండు ప్రమాద ఘటనలతో అత్యంత ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై రాష్ట్రంలో సర్వత్రా అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అవకతవకలపై న్యాయ విచారణకు ఆదేశించిందని, న్యాయ విచారణ కాకుండా సీబీఐ విచారణ చేపట్టాలని రాష్ట్ర బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. స్వతంత్ర సంస్థలైన ఈడీ, సీబీఐ, ఐటీ తదితర శాఖలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం పావులుగా వాడుకుంటున్న విషయం మనందరికీ తెలిసిందేనని, ఈ పరిస్థితుల్లో సీబీఐకి అప్పజెప్పడమంటే బ్లాక్‌మెయిలింగ్‌కు కేంద్ర ప్రభుత్వానికి అవకాశమివ్వడమేనని తలిపారు. నేటికీ ప్రాజెక్టు మొత్తం వ్యయ అంచనా 1.27లక్షల కోట్లు కాగా, ఇప్పటివరకు 93వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి వివిధ బ్యాంకుల ద్వారా అప్పు రు.87,449.16 కోట్లు మంజూరు కాగా, అందులో రు.71,565.69 కోట్లు విడుదలై ఖర్చు చేశారని, ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన ఖర్చు, నాణ్యత, నిధుల దుర్వినియోగం తదితరాలన్నింటిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని, రాజకీయ పార్టీలు, నీటిపారుదల నిపుణులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు.

ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలురు బాలికల ఎంపికలు

ములుగు ప్రతినిధి,జనవరి04(జనం సాక్షి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామం లో ప్రభుత్వ పాఠశాల (గ్రామీణ క్రీడా ప్రాంగణం) గ్రౌండ్ నందు సీనియర్ మహిళల విభాగం ఎంపికలు ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించబడును జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు తేదీ 04 జనవరి 2024 నుండి 06 జనవరి 2024 వరకు నిజామాబాద్ జిల్లా లో నిర్వహించే 70వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో ములుగు జిల్లా తరఫున పాల్గొంటారని అధ్యక్షులు భూక్య రవీందర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలేపాక జనార్దన్ తెలిపారు.ప్రతి క్రీడాకారిణి కి ఆధార్ కార్డ్ తప్పనిసరి, మరిన్ని వివరాలకు మద్దెల నవీన్ 9676604057 సంప్రదించగలరు.

సింగరేణి సీఎండీని కలిసిన ఎంప్లాయిస్ యూనియన్

లక్షెట్టిపేట్, జనవరి 4 (జనంసాక్షి) : సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ నాయకులు సింగరేణి సీఎండీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బలరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణిలో కారుణ్య నియామకాల వయోపరిమితి ని 35 నుండి 40 సంవత్సరాల వరకు పెంచాలని, సింగరేణిలో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. తదుపరి బలరాం నాయక్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యాట ఓదెలు, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి, ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కొత్తకొండ' జాతరకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, జనవరి 04 (జనంసాక్షి) : కొత్తకొండ జాతరలో భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి సౌకర్యాలు కల్పించాలని రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్త కొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఎల్ నాగరాజు, తో కలిసి భద్రకాళి సమ్మెత వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కొత్తకొండ జాతర ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. జాతరలో 605 మంది పోలీసు సిబ్బంది అవసరమని భావిస్తున్నామని సెంట్రల్ జోన్ డీసీపీ బారి పేర్కొన్నారు. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బాధ్యత తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లకు ఇరువైపులా సైడ్ బర్నింగ్ గుంతలను పూడ్చడం ప్రమాదకరమైన మూలమలుపులు వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఆదేశించారు. జాతరలో పారిశుధ్య నిర్వహణపై డీపీవో జగదీశ్వర్‌ను ప్రశ్నించారు. జాతరకు సిద్దిపేట, హనుమకొండ, హుజురాబాద్, హుస్నాబాద్ నుంచి నిరంతరాయంగా ఆర్టీసీ బస్సులు నడపాలని రవాణాశాఖ అధికారులకు వెల్లడించారు. జాతర విశిష్టత, సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిసారించాలని డీపీఆర్వో అధికారులను ఆదేశించారు. జాతరలో నకిలీ మద్యం, గుడుంబా లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఎక్సైజ్ అధికారులు చెప్పారు. అవసరమైన చోట బారికేడ్లు, అడుగడుగునా నిఘా నేత్రాలు, రూట్ మ్యాప్ జాతరలో తప్పనిసరిగా ఉండాల న్నారు. అనంతరం స్వామివారి బ్రహ్మో త్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్, ఆర్డీవో రమేశ్, దేవాదాయ శాఖ ఏసీ రామాల సునిత, సెంట్రల్ జోన్ డీసీపీ బారి, కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు, డిప్యూటీ తహశీల్దార్ గోపాల్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో భాస్కర్, ఈవో కిషన్‌రావు, సర్పంచ్ దూడల ప్రమీల, ఎంపీటీసీ యాట పాలు రాజమణి, ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూరు, వంగర, ఎల్కతుర్తి ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు, రాజుకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మ మహా జాతరపై ముందస్తు ఏర్పాట్లు

- డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారి డాక్టర్ రవీందర్ నాయక్

ములుగు ప్రతినిధి, జనవరి 04 (జనం సాక్షి): ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయము లో ఫిబ్రవరి 2024 లో జరుగు సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము డాక్టర్ రవీందర్ నాయక్ చే ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రోగ్రాం ఆఫీసర్స్,జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులందరికీ,ఆరోగ్యశాఖ నిర్వహించే సేవల గురించి సమావేశం నిర్వహించడం జరిగింది.డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ వైద్యాధికారులను ఉద్దేశించి సమ్మక్క సారలమ్మ మహా జాతరలో నిర్వహించే వైద్య ఆరోగ్య శిబిరాలలో,వైద్య సిబ్బంది అందరూ సేవా భావంతో,మనస్ఫూర్తిగా, నిస్వార్థమైన సేవలను భక్తులకు అందించాలని,నిబద్ధతతో సేవలందించాలని ఆదేశించారు.మహా జాతరలో నిర్వహించు వైద్య శిబిరాల యందు మరియు మెయిన్ మేదారం వైద్య శిబిరం యందు సరిపడా సిబ్బందిని ములుగు జిల్లా నుంచే కాకుండా వరంగల్, జనగాం,హన్మకొండ,భూపాలపల్లి, మహబూబాబాద్,ఖమ్మం,కొత్తగూడెం జిల్లాల నుండి కూడా అవసరమైన సిబ్బందిని,జాతరలో అవసరం ఉన్న వైద్య సేవలు కోసం తీసుకోవాలని కోరారు. మన రాష్ట్ర భక్తులే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు మహా జాతరకు విచ్చేస్తారని, వారందరికీ సేవలు అందించాలని కోరారు.మహా జాతర ముందు మరియు మహా జాతర తర్వాత కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, నిరంతరం భక్తులకు వైద్య సేవలు అందించాలని కోరారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అత్యవసర పరిస్థితులు ఎదుర్కొన్న సందర్భాలను గుర్తించి, తేలుకాటు,పాము కాటు,జాతరలో గర్భిణీ స్త్రీలు ప్రసవించడము,గుండెపోటు, అకస్మాత్తుగా ఫిట్స్ రావడం మరియు ఎక్కువగా ఆల్కహాల్ తీసుకొని అపస్మరక స్థితిలోకి వెళ్లడం లాంటివి,వీటి పట్ల వైద్యాధికారులు,అప్రమత్తంగా ఉండాలని, తగిన మందులు నిలువలను ఉంచుకోవాలని తెలిపారు.మహా జాతరకు డ్యూటీ కోసం వచ్చిన వైద్య సిబ్బంది, అందరూ నాణ్యమైన సేవలు అందించాలని కోరారు.జాతరలో అందించు సేవల కోసము ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చునని తెలిపారు.ఉమ్మడి జిల్లా వైద్యాధికారులు, ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మరియు వైద్య సిబ్బంది అందరూ కూడా సమన్వయంతో వైద్య సేవలు అందించి జాతరను విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారులందరి కి విజ్ఞప్తి చేశారు.ఈనాటి సమావేశంలో డాక్టర్ సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్,డాక్టర్ శిరీష జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భద్రాద్రి కొత్తగూడెం, డాక్టర్ ప్రశాంత్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జనగాం,డాక్టర్ మధుసూదన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జయశంకర్ భూపాలపల్లి,డాక్టర్ వెంకటరమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్, డాక్టర్ అంబరీష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ అప్పయ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ములుగు, ములుగు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ మరియు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులందరూ పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- మత్స్య సొసైటీల వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్

వరంగల్ ప్రతినిధి, జనవరి 4 (జనం సాక్షి) : మత్స్య కారులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో ఏర్పాటైన మత్స్యకార ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయాలని,మత్స్య కారులు లక్షాధికారులు కావాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి పాక్స్ సొసైటీ ఆవరణలో కేంద్ర ప్రభుత్వ (ఎస్ఎఫ్ఏసీ) సహకారంతో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మత్స్యకార సొసైటీలను బలోపేతం చేసేందుకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార ఉత్పత్తి దారుల సంఘాల పాలకవర్గ సభ్యులకు సంఘం పనితీరు వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సంఘాల ద్వారా దళారీ వ్యవస్థను నియంత్రించవచ్చన్నారు. ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ ఉత్పత్తులకై మార్కెటింగ్ సౌకర్యం,నాణ్యమైన విత్తనాలు ఎరువుల వంటి సదుపాయాలు కల్పించబడతాయని ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధి మూగ జయశ్రీ తెలిపారు. సంఘాల్లో ప్రతీ మత్స్య కారుడు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మత్స్య సహకార సంఘాల రాష్ట్ర సమైక్య మాజీ అధ్యక్షులు మొదటిసారిగా దుగ్గొండికి వచ్చిన సందర్భంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు సొప్పరి సోమయ్య దుగ్గొండి మండల మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, పల్లె రమేష్ ముత్యాల స్వామి కుమారస్వామి కొలువుల సాంబయ్య మంద బిక్షపతి ఈర్ల నరేష్ ఈర్ల రమేష్ మండల నరసయ్య గొర్రె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల సమాఖ్య అధ్యక్షులు చొప్పరి సోమన్న, పొన్నం మొగిలి,ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు నారదాసు ఈశ్వర్, వినోద్ కుమార్, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ విల్సన్,ముదిరాజ్ సంఘ నాయకులు అమర్ చంద్, అన్నబోయిన లింగన్న,ఆయా గ్రామాల మత్స్యకార సంఘ అధ్యక్షులు, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

హైర్ బస్సు యజమానుల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీ

- టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్, జనవరి 4 (జనంసాక్షి) : హైర్ బస్సు యజమానుల సమస్యల పరిష్కారానికి ఉన్నతస్థాయి కమిటీని వేయాలని యాజమాన్యం నిర్ణయించిందని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో గురువారం హైర్ బస్సు యాజమానులతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా ఐదు విషయాలను వారు సంస్థ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సంస్థ ఉన్నతాధికారులతో కలిసి చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు టీఎస్ఆర్టీసీ ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ కమిటీ సిఫారసులను పరిశీలించిన తర్వాత.. ఆ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుందని హైర్ బస్సు యాజమానులకు వివరించారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉదయం హైర్ బస్సు యజమానులు కలిశారు. తమ సమస్యలను పరిశీలించాలని ఆయనను కోరారు. దీనిపై సంస్థ ఎండీ వీసీ సజ్జనర్‌తో పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. సమస్యల పరిశీలనకు ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. "హైర్ బస్సు యాజమానులు కొన్ని అంశాలను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. మహాలక్ష్మి స్కీం అమలు తర్వాత ఇబ్బందులు గురవుతున్నామని చెప్పారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి ఈ రోజు సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఒక ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించడమైనది. ఆ కమిటీ అన్ని అంశాలను శాస్త్రీయ కోణంలో పరిశీలిస్తుంది. సంస్థ బస్సులు, హైర్ బస్సుల డేటాను క్రోడీకరించి.. ఒక నిర్ణయం తీసుకుంటుంది. దీనిపై హైర్ బస్సు యాజమానులు సానుకూలంగా స్పందించారు." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ సమావేశంలో టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ అడ్వజర్ విజయపుష్ప, సీఎంఈ రఘునాథరావు, సీటీఎం జీవన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో నాణ్యమైన విద్య అందిస్తాం

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ ప్రతినిధి, జనవరి 4(జనం సాక్షి) : వరంగల్ జిల్లా ప్రభుత్వ విద్యాసంస్థలలో గురుకులాలలో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించుటకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో ఉమ్మడి గురుకులాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తులు స్వీకరణ పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా గురుకులాల సమన్వయ అధికారి ఆర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాల ధీటుగా నిర్వహిస్తున్న గురుకులాల్లో సీటు సాధించడం తమ పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు బాటలు వేస్తామని ఆశిస్తున్నామని చెప్పారు ఉమ్మడి గురుకులాలలో 05 వ తరగతి ప్రవేశానికి ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో 2024-25 విద్య సంవత్సరానికి ఎస్సీ ఎస్టీ బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశం కొరకై దరఖాస్తులకి ఆహ్వానం పలుకుతున్నాయి. వరంగల్ జిల్లా సమన్వయ అధికారి ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాల్సిన తేదీలు తెలియజేస్తారని చెప్పారు.జనవరి ఆరవ తేదీ వరకు 100 రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కలదని అన్నారు. 2023- 24 లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని. ఈ ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష తేదీ ఫిబ్రవరి 11న ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడుతుంది. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ సద్వినియోగం చేసుకోగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి సూపర్డెంట్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105